

నేటి దినపత్రిక **సూర్య** ఉత్తరాంధ్ర

www.suryaa.com

మంగళవారం 26-11-2024 పేజీలు 4

విశాఖ - అనకాపల్లి - అల్లూరి - మన్యం విజయనగరం శ్రీకాకుళం


# ప్రధాని మోడీ విశాఖ పర్యటన వాయిదా

## 13కు టూర్ షెడ్యూల్ పోస్ట్‌పోన్

విశాఖపట్నం, నవంబర్ 25, మేజర్ న్యూస్ :

: ప్రధాని మోడీ విశాఖ పర్యటన రద్దయింది. వివిధ కార్యక్రమాల నిమిత్తం ఆయన ఈ నెల 29న రానున్నట్టు ఇప్పటికే అధికారులకు సమాచారం అందింది. ఈ మేరకు జిల్లా యంత్రాంగం కూడా ఏర్పాట్లను ముమ్మరం చేసింది. విశాఖ రైల్వే జోన్ ఏర్పాటుకు కూడా టెండర్ల ఆహ్వానంపై చర్చ జరుగుతోంది. అంతేకాకుండా అచ్యుతాపురంలో హైడ్రో ప్రాజెక్టు ఒకటి రానుంది. వీటి శంకుస్థాపన



విశాఖలోని ఏయూ క్యాంపస్‌లో నిర్వహించేందుకు అధికారులు రంగం సిద్ధం చేశారు. అయితే వాతావరణం అనుకూలించే పరిస్థితుల్లేవని పీఎంవో కార్యాలయం నుంచి సోమవారం సాయంత్రం నాటికి అధికారిక

2లో

# బంగాళాఖాతంలో వాయుగుండం

## ఏపీలో రెండు రోజులు వర్షాలు



విశాఖపట్నం, నవంబర్ 25, మేజర్ న్యూస్ :

దక్షిణ బంగాళాఖాతం పరిసర ప్రాంతాల్లో ఏర్పడిన వాయుగుండం.. 24 గంటల్లో మరింత బలపడి తీవ్ర వాయు గుండంగా మారే అవకాశం ఉందని విశాఖ వాతావరణ కేంద్రం తెలిపింది. ఈ ప్రభావంతో దక్షిణకోస్తా, ఉత్తరకోస్తాలో రానున్న రెండు రోజుల పాటు తేలికపాటి వర్షాలు కురిసే అవకాశం ఉందని పేర్కొంది. ఈ నెల 28, 29న నెల్లూరు, ప్రకాశం, తిరుపతి, విశాఖ, శ్రీకాకుళం జిల్లాల్లో వర్షాలు కురుస్తాయని హెచ్చరించింది. తీర ప్రాంతాల్లో 35 నుంచి 55 కి.మీ. వేగంతో ఈదురుగాలులు వీచే అవకాశం ఉందని తెలిపింది. దక్షిణ కోస్తాలో మత్స్యకారులు వేటకు వెళ్లొద్దని.. ఇప్పటికే కోస్తాంధ్రలో ఒకటో నంబర్ ప్రమాద హెచ్చరికలు జారీ చేసినట్లు వెల్లడించింది. ఉత్తర కోస్తా రైతులు అప్రమత్తంగా ఉండాలని అధికారులు హెచ్చరించారు.

# ప్రతిరోజూ అందుబాటులో ఉంటా

- కార్యాలయానికి నిత్యం వస్తా
- సైకిల్ పై వచ్చి బాధ్యతలు స్వీకరించిన వీఎంఆర్డీఏ చైర్మన్ ప్రణవ్ గోపాల్



విశాఖపట్నం, నవంబర్ 25, మేజర్‌న్యూస్ :

ప్రతీ రోజూ కార్యాలయానికి వచ్చి అందరికీ అందుబాటులో ఉంటానని వీఎంఆర్‌డీఏ చైర్మన్ ఎంవీ ప్రణవ గోపాల్ అన్నారు. సోమవారం వీఎంఆర్‌డీఏ ఛైర్మన్‌గా బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తనపై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా ప్రభుత్వ లక్ష్యాలను అందుకునేలా, ఆర్థిక రాజధాని విశాఖను ప్రపంచ పటంలో నిలిపేలా పనిచేస్తానన్నారు. ఇకపై ప్రతీరోజూ కార్యాలయంలో ఉంటూ వీఎంఆర్డీఏ ప్రగతిపై సమీక్షించటం జరుగు తుందని పేర్కొన్నారు. అంతకు ముందుగా ఎలాంటి ఆర్భాటం లేకుండా సైకిల్ తొక్కుకుంటూ వీఎంఆర్‌డీఏ కార్యాలయానికి చేరుకున్నారు. వీఎంఆర్డీఏ కార్యాలయం 3వ అంతస్థులోని ఆయన ఛాంబర్లో బాధ్యతలు స్వీకరించే ముందు సంపత్ వినాయగర్ ఆలయంలో ప్రత్యేక పూజలు జరిపారు. అలానే తనను కలిసే వారు ఎలాంటి బోకేలు, దండలు, శాలువాలు తీసుకురావద్దని, స్కూలు విద్యార్థులకు అవసరమైన పుస్తకాలు, పెన్నులు, ఇతర విద్యాసామాగ్రిని తీసుకు రావాలని పిలుపు ఇవ్వటంతో పలువురు ఆయన్ని కలిసి, పుస్తకాలు, పెన్నులు అందజేయటం విశేషం

2లో



# మహిళా ఇన్‌స్పెక్టర్‌ను దూషించిన ఏసీపీ

## 'గెటవుట్ ఫ్రమ్ మై రూం' ఆగ్రహం
## విశాఖ సీపీకి ఫిర్యాదిచ్చిన బాధితురాలు

విశాఖపట్నం, నవంబర్ 25, మేజర్ న్యూస్ :

మహిళలకు రక్షణ కల్పించాల్సిన చోటే మహిళా పోలీస్ సిబ్బందికి రక్షణ కరువైంది. విశాఖలోని మహిళా పోలీస్ స్టేషన్‌లో పని చేస్తున్న ఏసీపీ అక్కడి ఓ వుమెన్ సీఐ పట్ల సోమవారం దారుణంగా వ్యవహరించారు. దీంతో తనకు న్యాయం చేయాలంటూ సదరు బాధితురాలు నగర పోలీస్ కమిషనర్‌ను ఆశ్రయించారు. విశ్వసనీయ వర్గాల సమాచారం మేరకు వివరాలిలా ఉన్నాయి. సోమవారం ఓ ఫిర్యాదీ స్టేషన్‌కు వచ్చారు. ఇరు వర్గాల మధ్య రాజీ కుదిర్చేందుకు మహిళా ఇన్‌స్పెక్టర్ ప్రయత్నించినా బాధితురాలు ససేమిరా అన్నారు. దీంతో ఉమెన్ సీఐ సంబంధిత పత్రాల్ని తీసుకు వెళ్లి

..మిగతా 5లో

# రైతులకు ఇబ్బందులు లేకుండా ధాన్యం కొనుగోలు కేంద్రాలు

## లిజిల్లాలో ధాన్యం కొనుగోలుకు 183 కేంద్రాలు ఏర్పాటు
## శివరాంపురం కేంద్రం ప్రారంభంలో మంత్రి సంధ్యారాణి..

సాలూరు (పార్వతీపురం మన్యం), నవంబర్ 25 , మేజర్ న్యూస్:

సాలూరు మండలం శివరంపురంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని రాష్ట్ర మహిళా శిశు సంక్షేమ శాఖ మరియు గిరిజన సంక్షేమ శాఖ మంత్రి గుమ్మిడి సంధ్యా రాణి సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ జిల్లాలోని రైతులు పండించిన ధాన్యాన్ని కొనుగోలు చేసేందుకు 183 కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. జిల్లాలోని రైతులకు ఇబ్బంది కలగకుండా కనీస మద్దతు ధరకు తక్కువ కాకుండా ధాన్యం కొనుగోలు చేస్తామని పేర్కొన్నారు. కంప్యూటరీకరణ, ట్రాక్ షీట్లు, మిల్లులకు ధాన్యం తరలింపు, తేమ శాతం తెలుసుకోవడంపై సిబ్బందికి అవగాహన కల్పిస్తూ, శిక్షణ ఇస్తున్నామన్నారు. రైతులు వారికి నచ్చిన మిల్లులకు ధాన్యం ఇచ్చుకోవచ్చని వివరించారు. దళారులు, మధ్యవర్తులు, ప్రైవేట్ వ్యాపారులను నమ్మి మోసపోవద్దని రైతులను కోరారు.



ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో ఏమైనా సమస్యలు తలెత్తితే జిల్లా కలెక్టర్ కార్యాలయం, పౌర సరఫరాల సంస్థ జిల్లా మేనేజరుకు ఫిర్యాదు చేయాలని సూచించారు. జిల్లాలో రైతుల సౌకర్యార్థం కంట్రోల్ రూమును కూడా ఏర్పాటుచేసినట్లు చెప్పారు. కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ శ్యాంప్రసాద్

2లో

# రోగగ్రస్తులను గుర్తించి త్వరిత గతిన పరిష్కరించండి

- కిడ్నీ వ్యాధిగ్రస్తులకు అండగా నిలవండి
- జిల్లా న్యాయ సేవాధికార సంస్థ, చైర్మన్, జిల్లా ప్రధాన న్యాయమూర్తి, జూనైద్ అహ్మద్ మౌలానా

శ్రీకాకుళం, నవంబర్ 25, మేజర్ న్యూస్:

ఉద్దానం ప్రాంతంలో పెరుగుతున్న కిడ్నీ బాధితులను రోగగ్రస్తులను నిరంతరం పర్యవేక్షించి వారి యొక్క రోగాన్ని కుదుటపరిచేలా చేసే బాధ్యత మనందరికీ ఉంది అని తెలిపారు. ఉద్దానం కమిటీలో గల డాక్టర్లు, నెఫ్రాలజిస్టులు, సైకాలజిస్టులు, ఫ్యాక్టరీస్ డిపార్ట్మెంట్,తో ప్రత్యేకంగా వారిపై దృష్టి పెట్టాలని కోరారు. అచట గల సమస్యలను గూర్చి అడిగి తెలుసుకుని వాటికి గాను సూచనలు ఇస్తూ అవసరమగు పరికరాలు గూర్చి అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో 4వ అదనపు జిల్లా జడ్జి యస్ యం ఫణి కుమార్,

2లో



# జివిఎంసి "ప్రజా సమస్యల పరిష్కార వేదిక"లో 110 వినతులు

## - నగర మేయర్ గొలగాని హరి వెంకటకుమారి

విశాఖపట్నం, నవంబరు 25, మేజర్ న్యూస్ :

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" ( పిజీ ఆర్ ఎస్) కు 110 వినతులు వచ్చాయని నగర మేయర్ గొలగాని హరి వెంకటకుమారి పేర్కొన్నారు. సోమవారం జివిఎంసి ప్రధాన కార్యాలయం లోని పాత సమావేశ మందిరం లో జివిఎంసి కమీషనరు డా.పి.సంపత్ కుమార్ తో కలసి ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని ఆమె నిర్వహించారు. ఈ సందర్భంగా నగర మేయర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" కార్యక్రమానికి జివిఎంసికి సంబంధించి 110 అర్జీలు/ఫిర్యాదులు స్వీకరించడం జరిగిందని తెలిపారు. అందులో ముఖ్యంగా 2వ జోన్ కు 05, 2వ జోన్ కు 17, 3వ జోన్ కు 13, 4వ జోన్ కు 15, 5వ జోన్ కు 13, 6వ జోనుకు 08, 7వ జోనుకు 01, 8వ జోన్ కు



10, జివిఎంసి ప్రధాన కార్యాలయానికి 28 ఫిర్యాదులు అందాయని తెలిపారు. అలాగే జివిఎంసి అడ్మినిస్ట్రేషన్ %a% అకౌంట్సు విభాగమునకు 04, రెవెన్యూ విభాగమునకు 10, ప్రజారోగ్య విభాగమునకు 10, పట్టణ ప్రణాళిక విభాగమునకు 54, ఇంజినీరింగు విభాగమునకు 25, మొక్కల విభాగమునకు 01, యు.సి.డి విభాగానికి 06

2లో

# రాష్ట్రంలో తొలి కంటైనర్ ఆసుపత్రి ప్రారంభం

- మౌలిక వసతులు కల్పిస్తాం..డోలీ మోతలు తప్పిస్తాం...
- గిరిజన కుటుంబాలకు ఆరోగ్య భద్రత కల్పిస్తూ..
- రాష్ట్ర గిరిజన సంక్షేమ శాఖ మంత్రి గుమ్మిడి సంధ్యారాణి




పార్వతీపురం, నవంబర్ 25, మేజర్ న్యూస్ :

రాష్ట్రంలోని గిరిజన గ్రామాలకు మౌలిక వసతులు కల్పించడంతోపాటు ఆయా కుటుంబాల ఆరోగ్య భద్రత తమ బాధ్యతగా రాష్ట్ర ప్రభుత్వం తీసుకొని ముందుకు వెళుతుందని అందులో భాగంగానే తొలి కంటైనర్ ఆసుపత్రిని ప్రారంభించి గిరిజనుల డోలీ మోతలకు స్వస్తి పలికినట్లు రాష్ట్ర గిరిజన సంక్షేమ, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి గుమ్మిడి సంధ్యారాణి పేర్కొన్నారు. సాలూరు మండలం కరడవలసలో వైద్య ఆరోగ్య శాఖ ఏర్పాటుచేసిన గిరి ఆరోగ్య కేంద్రం (కంటైనర్ ఆసుపత్రి)ను సోమవారం ఉదయం మంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్రంలో తొలి కంటైనర్ ఆసుపత్రిని ప్రాంతీయ ఆరోగ్య సేవల కోసం ప్రారంభించుకోవడం జరిగిందని అన్నారు. ప్రాంతీయ గిరిజన గ్రామాలు, కొండ ప్రాంతాల్లో ఆరోగ్య సేవల్ని అందుబాటులోకి తీసుకురావడమే లక్ష్యంగా, దీనిని రూపొందించడం జరిగిందని తెలిపారు. సుమారు 2,000 మంది ప్రక్కన గల గ్రామాల నివాసితుల ఆరోగ్య అవసరాలను తీర్చడంలో ఇది ముందడుగుగా భావించాలని అన్నారు. బెల్లపాక, బొడ్డపాడు, నరింజ పాడు, కరడవలస, కరడకోటవలస (సాలూరు మండలం)తో పాటు చాకిరేవువలస, కంకనపల్లి, ఆజూరు, కుంబివలస (పాచిపెంట మండలం) గ్రామాలకు ఈ సేవలు అందుబాటులో ఉంటాయని మంత్రి

2లో

# ఈవీఎం గోదాములను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్

అనకాపల్లి ప్రతినిధి, నవంబర్ 25, మేజర్ న్యూస్ :

ఈవీఎం గోదాములను జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్ తనిఖీ చేశారు. నెలవారీ తనిఖీల్లో భాగంగా ఎస్.పి. కార్యాలయం ఆవరణలో గల ఈవీఎం గొడౌన్ ను సోమవారం ఉదయం జిల్లా కలెక్టరు విజయ కృష్ణన్ రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో తనిఖీ చేసి అక్కడ భద్రతా ఏర్పాట్లను పరిశీలించారు. సీసీ కెమెరాల పనితీరును, ప్రధాన ద్వారానికి ఉన్న సీళ్లను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవిన్యూ అదికారి బి.దయానిధి, రెవిన్యూ డివిజినల్ అధికారి షేక్ ఆయిషా, స్టేషన్ ఫైర్ ఆఫీసర్, అనకాపల్లి, ఎలక్షన్ సెక్షను సూపరింటెండెంటు ఎస్.ఎస్.వి.నాయుడు, ఆప్ పార్టీ ప్రతినిధి కె.హరినాధబాబు, తెలుగుదేశం పార్టీ ప్రతినిధి బిశ్రీనివాసరావు, సిపిఎం ప్రతినిధి ఆర్. శంకర్, బిజెపి ప్రతినిధి పి.నాగేశ్వరరావు,



ఐఎన్ సి ప్రతినిధి ఎం. కోటేశ్వరరావు తదితురులు పాల్గొన్నారు.

# అర్జీదారులతో అధికారులు స్వయంగా మాట్లాడాలి

- పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెసెల్ సిస్టమ్‌లో వచ్చిన అర్జీలు పునరావృతం కాకుండా అధికారులు చర్యలు తీసుకోవాలి
- ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ కార్యక్రమంలో 325 విజ్ఞప్తులు
- జిల్లా కలెక్టర్ ఎం.ఎన్.హరేంధిర ప్రసాద్



విశాఖపట్నం, నవంబర్ 25:

ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ "పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెసెల్ సిస్టమ్" లో వచ్చిన అర్జీలు పునరావృతం కాకుండా నాణ్యమైన పరిష్కారం చూపాలని జిల్లా కలెక్టర్ ఎం.ఎన్.హరేంధిర ప్రసాద్ జిల్లా అధికారులను ఆదేశించారు. ముఖ్యమంత్రి కార్యాలయం నుండి జిల్లాకు సంబంధించి వచ్చిన అర్జీల పరిష్కారంలో ఎటువంటి నిర్లక్ష్యం వహించరాదని, నిర్ణీత కాలవ్యవధిలో నాణ్యమైన పరిష్కారం చూపాలని సూచించారు. "ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ" కార్యక్రమం సోమవారం ఉదయం కలెక్టర్

2లో

# కాలుష్య నియంత్రణకు సహకరించండి

## నగర మేయర్ గొలగాని హరి వెంకటకుమారి

విశాఖపట్నం, నవంబర్ 25:

కాలుష్య నియంత్రణకు విశాఖ నగర ప్రజలు సహకరించాలని నగర మేయర్ గొలగాని హరి వెంకటకుమారి విజ్ఞప్తి చేశారు. సోమవారం ఆమె తమ క్యాంపు కార్యాలయం నుండి ప్రజా రవాణా వ్యవస్థ అయిన ఏపీఎస్ఆర్టీసీ బస్సులో జివిఎంసి ప్రధాన కార్యాలయానికి చేరుకొని అందరికీ ఆమె స్ఫూర్తినిచ్చారు.

ఈ సందర్భంగా నగర మేయర్ మాట్లాడుతూ నగరంలో కాలుష్యం విపరీతంగా పెరుగుతున్న దృష్ట్యా కాలుష్య నియంత్రణకు జివిఎంసి యంత్రాంగం వారంలో ఒకరోజు ప్రజా రవాణాలను ఉపయోగించాలనే నిర్ణయం మేరకు జివిఎంసి అధికారులు, ఉద్యోగులు ప్రజా రవాణాలను ఉపయోగిస్తున్నారన్నారు. ఎకో-వైజాగ్ అభివృద్ధి నేపద్యంలో ఎకో-జీరో పొల్యూషన్ కార్యక్రమాలలో భాగంగా విశాఖ నగర పర్యావరణ పరిరక్షణకు, కాలుష్య నియంత్రణకు జివిఎంసి అనేక అవగాహనా పరమైన కార్యక్రమాలు నిత్యం చేపట్టడం జరుగుతోందన్నారు. నగరంలో కాలుష్య నియంత్రణకు ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాలు, పరిశ్రమల యాజమాన్యాలు, స్వచ్ఛంద సంస్థలు,



నగర ప్రజలు సహకరించి వారంలో ఒక్కరోజు ప్రజా రవాణా వ్యవస్థను లేదా సైకిళ్లను ఉపయోగించడం వలన విశాఖ నగరంలో కాలుష్యాన్ని పూర్తిగా నియంత్రించవచ్చునని అందుకు అందరూ సహకరించాలని నగర మేయర్ విజ్ఞప్తి చేశారు.

**ప్రయాణాన్ని సులభతరం చేస్తాం** వివరాలు-3లో

# లింగ ఆధారిత వివక్షకు వ్యతిరేకంగా అవగాహనా కార్యక్రమాలు

విజయనగరం బ్యూరో, మేజర్ న్యూస్ ,నవంబర్ 25 :

కేంద్ర గ్రామీణాభివృద్ధి మంత్రిత్వ శాఖ ఆధ్వర్యం లో లింగ అసమానత్వ సమస్యలను ఎదుర్కోడానికి దేశమంతటా లింగ వివక్ష కు వ్యతిరేకంగా జాతీయ ప్రచార కార్యక్రమాలను రూపొందించినట్లు జిల్లా కలెక్టర్ డా.బి.ఆర్.అంబేద్కర్ తెలిపారు. సోమవారం కలెక్టరేట్ ఆడిటోరియం లో అందుకు సంబంధించిన పోస్టర్లను ఆవిష్కరించి, అధికారులతో ప్రతిజ్ఞ చేయించారు. అమ్మాయిలను, అబ్బాయిలను అన్ని రకాలుగా సమనగా చూస్తామని, బాలికలను ఉన్నత విద్య, ఉద్యోగాల కోసం ప్రోత్సహిస్తామని, బాల్య వివాహాలను అరికడతామని, మహిళలకు సమాన పనికి సమాన వేతనం అందేలా చూస్తామని, బాలికలకు, మహిళలకు హింస లేని జీవితాన్ని

2లో



# ప్రతీ రోజూ అందుబాటులో ఉంటా...!

(మొదటి పేజీ తరువాయి)

. వీటిని త్వరలో నిరుపేద విద్యార్థులకు అందజేయటం జరుగుతుందని ప్రణవ్ గోపాల్ తెలిపారు. ప్రత్యేకపూజలు జరిపిన అనంతరం పలువురు ఎమ్మెల్యేలు, ఇతర ప్రజాప్రతినిధుల సమక్షంలో వీఎంఆర్డీఏ ఛైర్మన్గా ఎం.వి.ప్రణవ్ గోపాల్ బాధ్యతలు స్వీకరించారు. టీడీపీ రాష్ట్ర అధ్యక్షులు, ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు, ఎమ్మెల్యేలు వెలగపూడి రామకృష్ణబాబు, గంటా శ్రీనివాసరావు, బండారు సత్యనారాయణమూర్తి, గణబాబు, విజయనగరం ఎమ్మెల్యే అదితి గజపతిరాజు, ఎమ్మెల్సీలు చిరంజీవిరావు, దువ్వారపు రామారావు, వివిధ కార్పొరేషన్ల ఛైర్మన్లు గండి బాబి, పీలా గోవింద్, సీతంరాజు సుధాకర్, బత్తుల తాతయ్యబాబు, మాజీఎమ్మెల్సీ పి.వి.ఎన్. మాదవ్, మాజీ ఎమ్మెల్యే గవిరెడ్డి రామానాయుడు, పార్లమెంటు ప్రధాన కార్యదర్శి పి.శ్రీనివాసరావు, జీవీఎంసీ ఫ్లోర్ లీడర్ పీలా శ్రీనివాసరావు, ఆంధ్రప్రదేశ్ ఫిలిమ్ ఎంప్లాయిస్స్ ఫెడరేషన్ ఛైర్మన్ డా. కంచర్ల అచ్యుతరావు, టీడీపీ రాష్ట్ర నాయకులు పట్టాభిరామ్, నజీర్, పుచ్చా విజయ్ కుమార్, ఎ.మహేష్, బండారు అప్పలనాయుడు, గంటా నూకరాజు, జనసేన నాయకులు బొలిశెట్టి సత్యనారాయణ, కోన తాతారావు, పసుపులేటి ఉషాకిరణ్, నాగలక్ష్మీ, రూప, తెదేపా అనుబంధ సంఘ నాయకులు సర్వసిద్ధి అనంతలక్ష్మీ, తాతాజీ, ఉరుకూటి దేవిడ్, ఈతలపాక సుజాత,బుడుమూరి గోవింద్, కోట నరేష్, మహ్లద్ గౌస్, దువ్వి కాళీ ప్రసాద్, పల్లా ఉమారాణి, చిన్ని, జి.సత్యవతి, రాష్ట్ర మైనారిటీ ప్రతినిదులు చిన్న రెహమాన్, అబ్దుల్ అనీఫ్, కార్పొరేటర్లు దల్లి గోవింద్, పోలరాజు, గందం శ్రీనివాసరావు, పల్లా శ్రీనివాసరావు, పి.వి.నరసింహం, పెద్ద ఎత్తున తెదేపా శ్రేణులు, జనసేన నాయకులు, భాజాపా నాయకులు పాల్గొని ప్రణవ్వాల్నుఅభినందించారు. టిఎన్ఎస్ఎఫ్ కు చెందిన పలు జిల్లాల నుంచి నాయకులు బాధ్యత స్వీకరణకు విచ్చేసి, ఆయనకు అభినందనలు తెలి పారు. ఈ సందర్భంగా మైనార్టీ మతపెద్దలు సర్వమత ప్రార్ధనలు జరిపారు. తనపై నమ్మకం ఉంచి, తనకు ఈ బాధ్యతలు అప్పగించినముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్, ఐ.టి., విద్యాశాఖ మంత్రి నారా లోకేష్, పట్టణ పురపాలక శాఖ మంత్రి నారాయణలకు ప్రణవ్ గోపాల్ కృతజ్ఞతలు తెలిపారు.

# 110 వినతులు

(మొదటి పేజీ తరువాయి)

కలిపి మొత్తంగా 110 ఫిర్యాదులు వచ్చాయని తెలిపారు. అనంతరం జీవీఎంసీ కమిషనరు మాట్లాడుతూ ఈ ఫిర్యాదులకు సంబంధించిన విభాగాధిపతులు ప్రజలు పెట్టుకున్న అర్జీలను/ ఫిర్యాదులను నిర్ణీత సమయం లో పరిష్కరించాలని, వచ్చిన అర్జీలపై అధికారులు వెంటనే స్పందించి కార్యాచరణ చేపట్టాలని, ప్రతివారం అదే ఫిర్యాదులు ప్రజలు సమర్పించకుండా ఆయా సమస్యలను నిర్ణీత సమాయం లో పరిష్కరించాలని జివిఎంసి అధికారులను కమిషనర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అదనపు కమిషనర్లు డి.వి.రమణమూర్తి, ఆర్.సోమన్నారాయణ, ప్రధాన ఇంజనీర్ పి.శివప్రసాద్ రాజు, సిసిపి ఏ.ప్రభాకర్ రావు, ఎగ్జామినర్ ఆఫ్ అకౌంట్స్ సి.వాసుదేవ రెడ్డి ,పిడి-యుసిడి పీ.ఎం.సత్యవేణి, డిడిహెచ్ ఎం.దామోదర్ రావు, పర్యవేక్షక ఇంజనీర్లు శాంసన్ రాజు, గోవిందరావు, రామ్మోహన్రావు, సంపత్ కుమార్, కెవిఎన్ రవి, డిసిఆర్ ఎస్.శ్రీనివాస్, సిటీ వెటర్నరీ ఆఫీసర్ డాక్టర్ ఎన్.కిషోర్, బయాలజిస్ట్ సాంబమూర్తి, స్పోర్ట్స్ డైరెక్టర్ అప్పలరాజు, ఏసిపి వెంకట్రావు తదితరులు పాల్గొన్నారు.

# స్వయంగా మాట్లాడాలి

(మొదటి పేజీ తరువాయి)

కార్యాలయ సమావేశ మందిరంలో కలెక్టర్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా కలెక్టర్ జిల్లాలో నలుమూలల నుండి విచ్చేసిన అర్జీదారుల సమస్యలను తెలుసుకుంటూ, అర్జీలను స్వీకరిస్తూ, సంబంధిత అధికారులకు ఎండార్స్ చేసి శాశ్వత పరిష్కారానికి తగిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ కార్యక్రమానికి విచ్చేసిన అర్జీదారుడు పూర్తి స్థాయిలో సంతృప్తి చెందేలా సత్వర, శాశ్వత పరిష్కారానికి చర్యలు చేపట్టాలని జిల్లా అధికారులను ఆదేశించారు. జిల్లాస్థాయి అధికారులు తప్పకుండా అర్జీదారులతో స్వయంగా / ఫోన్ ద్వారా గాని మాట్లాడి, సమస్య పూర్వాపరాలు తెలుసుకొని సరైన పరిష్కారం చూపాలని, అందువల్ల ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ కు అర్జీలు పునరావృతం కాకుండా ఉంటాయని జిల్లా కలెక్టర్ తెలిపారు. ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ కార్యక్రమానికి జిల్లా అధికారులు తప్పక హాజరు కావాలన్నారు. సీఎంఓ కార్యాలయం నుంచి వచ్చే అర్జీలను తక్షణమే అర్జీదారులతో మాట్లాడి జిల్లాస్థాయి అధికారులు శాశ్వత పరిష్కారానికి కృషి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఇంటింటి సర్వేను ఈనెల 30వ తేదీలోగా పూర్తి చేయాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. జిల్లాలో 100 రోజుల యాక్షన్ ప్లాన్ లో వివిధ శాఖల లక్ష్య సాధనలో పురోగతిపై సమీక్షిస్తామని జిల్లా కలెక్టర్ తెలిపారు. సోమవారం నిర్వహించిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికకు ప్రజల నుంచి వివిధ సమస్యలపై మొత్తం 325 వినతులు అందాయి. వాటిలో రెవెన్యూ శాఖకు చెందినవి 146 ఉండగా, పోలీసు శాఖకు సంబంధించి 14, జీవీఎంసీ సంబంధించి 41 ఉన్నాయి. అలాగే ఇతర విభాగాలకు సంబంధించి 124 వినతులు వచ్చాయి. ప్రజల నుంచి జిల్లా కలెక్టర్ తో పాటు.... జాయింట్ కలెక్టర్ మయూర్ అశోక్ జిల్లా రెవెన్యూ అధికారి భవానీ శంకర్, ఆర్డీవో శ్రీలేఖ వినతులు స్వీకరించారు. వివిధ విభాగాల జిల్లా స్థాయి అధికారులు ప్రజా సమస్యల పరిష్కార వేదికలో పాల్గొన్నారు.

## రోగగ్రస్తులను గుర్తించి త్వరిత గతిన పరిష్కరించండి

(మొదటి పేజీ తరువాయి)

జిల్లా కార్యదర్శి న్యాయ సేవాధికార సంస్థ ఆర్.సన్యాసి నాయుడు, మెడికల్ డిపార్ట్మెంట్, ఫ్యాక్టరీస్ డిపార్ట్మెంట్, రెవిన్యూ డిపార్ట్మెంట్ వారు పాల్గొన్నారు.

# ప్రధాని మోడీ విశాఖ పర్యటన వాయిదా

(మొదటి పేజీ తరువాయి)

సమాచారం అందింది. వచ్చే నెల 13న గానీ, 14న గానీ మళ్లీ ప్రధాని మోడీ విశాఖ పర్యటన ఉంటుందని అధికారులు చెబుతున్నారు.

**స్టీల్ప్లాంట్ సెగతోనేనా?..** విశాఖ స్టీల్ప్లాంట్ ప్రైవేటీకరణ ప్రకటనను ప్రధాని మోడీ వెనక్కు తీసుకోవాలంటూ కొన్నాళ్లగా అన్ని వర్గాలూ డిమాండ్ చేస్తున్నాయి. అంతేకాకుండా ప్రధాని మోడీ ఈ విషయాన్ని ప్రకటించేంత వరకు విశ్రమించేది లేదంటూ ఉత్తరాంధ్ర ప్రజా సంస్థ ఇప్పటికే అల్లిమేటం జారీ చేసింది. మరోవైపు ఈ పరిశ్రమ వర్గాలు కూడా ఆందోళన బాట పట్టాయి. విశాఖ నుంచి 10లక్షల పోస్టుకార్డుల్ని పీఎం మోడీకి పంపించి, తమ నిరసన వ్యక్తం చేయాలని కన్వీనర్ వీవీ రమణమూర్తి ఇప్పటికే పిలుపునిచ్చారు. దీంతో మోడీ విశాఖ పర్యటకు వచ్చే సమయంలో స్టీల్ప్లాంట్ విషయమై శాంతిభద్రతల చెలరేగే అవకాశం ఉందని, అందుకే ఆయన పర్యటన వాయిదా పడిందని చెబుతున్నారు.

# రాష్ట్రంలో తొలి కంటైనర్ ఆసుపత్రి ప్రారంభం

వివరించారు. ప్రాథమిక వైద్య సంరక్షణ కోసం గ్రామీణులు చాలా దూరం ప్రయాణించాల్సిన అవసరాన్ని ఇది తగ్గిస్తుందని గుర్తుచేశారు. ఇందులో వారానికి ఒకసారి వైద్యాధికారి ఓ.పి.సేవలు అందిస్తారని, నెలకి రెండు సార్లు రెండు, నాలుగు బుధవారాల్లో 104 మొబైల్ మెడికల్ యూనిట్ ఇక్కడికి వస్తుందని చెప్పారు. ఏఎన్ఎం, ఎం.ఎల్. హెచ్.పి వారానికి మూడు సార్లు ఇక్కడ ఓపి సేవలు నిర్వహిస్తారని తెలిపారు. ఆశా కార్యకర్త ప్రతిరోజు ఇక్కడ అందుబాటులో ఉంటారుని, 105 రకాల మందులు అందుబాటులో ఉంచామని ఆమె పేర్కొన్నారు.రక్తపోటు, మధుమేహానికి సంబంధించిన మందులు ఇక్కడ తీసుకోవచ్చని, అలాగే గర్భిణీ స్త్రీలకు కూడా సేవలు అందుబాటులో ఉన్నట్లు ఆమె వివరించారు. గర్భిణీలలో రక్తహీనత కలిగిన వారికి ఐరన్ టాబ్లెట్లు, ఐరన్ - ఇంజక్షన్లు ఇక్కడే ఎక్కించబడతాయని తెలిపారు. నెలకు ఒకసారి గర్భిణీలకు ఇక్కడ తనిఖీలు, రక్త పరీక్షలు చేయడం జరుగు తుందని అన్నారు. అంతేకాకుండా మలేరియా, డెంగ్యూ,షుగర్, రక్తసాత, హెపటైటీస్, హెచ్ఐవి, నీటి తనిఖీ,టీబీ-కెల్ల, హెచ్బివి, ఐఓడిన్, యూరిన్, హెచ్సిజీ - కిట్, కంటి చూపు మొదలైన 14 రకాల పరీక్షలు ఇక్కడ చేస్తారని అన్నారు. అలాగే చిన్నపిల్లలకు టీకాలు వేసి కార్యక్రమం ఉంటుందని,

ప్రతి నెల రెండో శనివారం సార్వత్రిక రోగనిరోధకత కార్యక్రమం( %ఖఞూ%)నిర్వహించడం జరుగుతుందని మంత్రి వివరించారు.

**డోలిమోతులకు స్వస్తి... కలెక్టర్.**

జిల్లా కలెక్టర్ ఎ.శ్యామ్ ప్రసాద్ మాట్లాడుతూ గిరిజన ప్రాంతాల్లో డోలి మోతలకు స్వస్తి పలికి, వారికీ అందుబాటులో వైద్య సదుపాయాలు కల్పించాలనే లక్ష్యంతో గిరి ఆరోగ్య కేంద్రాన్ని ప్రారంభించుకోవడం జరిగిందని పేర్కొన్నారు. ఇక్కడ అన్ని రకాల పరీక్షలు చేయడమే కాకుండా మందులు ఇస్తారని తెలిపారు.

గిరి ప్రాంతాల్లో ముఖ్యంగా రక్తహీనత లోపం ఉందని, ఇందుకోసం ఎనీమియా యాక్షన్ కమిటీని ఏర్పాటు చేసినట్లు చెప్పారు. ఈ కమిటీ 15 రోజులకు ఒకసారి ఇక్కడ సమీక్షించుకొని, గర్భిణీలకు, బాలింతలకు, ఐదేళ్ల లోపు పిల్లలకు ఆరోగ్యం, పోషణ గురించి అవగాహన కల్పించబడుతుందని అన్నారు. కౌమార దశలో ఉన్న బాల బాలికలకు ప్రత్యేక ఆరోగ్య సదస్సు ఇక్కడ నిర్వహించబడుతుందని, ట్యూబర్క్యులోసిస్ గురించి అవగాహన సదస్సు ఇక్కడ నిర్వహించబడుతుందని కలెక్టర్ వివరించారు. స్వయం సహాయక బృందం సభ్యులు సమీక్షలు,వయోజన విద్య అవగాహన సదస్సులు... కూడా ఇక్కడ నిర్వహించ నున్నట్లు చెప్పారు. వీటితో పాటు గర్భధారణ, ప్రసవ సమయంలో శ్రద్ధ తీసుకోవడం, నవజాత శిశువు, శిశు ఆరోగ్య సేవలు ఇక్కడ లభిస్తాయని అన్నారు.బాల్య, వయో పరితుల ఆరోగ్య సంరక్షణ సేవలు, కుటుంబ సంకల్పం, నిరోధక సేవలు మరియు ఇతర ప్రధాన ఆరోగ్య సేవలు, సంక్రామక వ్యాధుల నిర్వహణ, జాతీయ ఆరోగ్య కార్యక్రమాలు, సాధారణ ఆవుట్ పేషెంట్ సేవల్లో భాగంగా తేలికపాటి వ్యాధులు మరియు చిన్న చిన్న వ్యాధులకు చికిత్స అందించడం జరుగుతుందని అన్నారు. సంక్రామకేతర వ్యాధుల స్క్రీనింగ్, నివారణ, నియంత్రణ మరియు నిర్వహణ ఉంటుందని, సాధారణ కంటి మరియు చెవి, ముక్కు, గొంతు సమస్యలకు చికిత్స, ప్రాథమిక దంత ఆరోగ్య సంరక్షణ సేవలు, వృద్ధుల మరియు పాలియేటివ్ ఆరోగ్య సేవలు, అతి తీవ్ర గాయాలు, ఇతర అత్యవసర వైద్య సేవలు, మానసిక ఆరోగ్య సమస్యల స్క్రీనింగ్ మరియు ప్రాథమిక నిర్వహణ కూడా ఉంటుందని కలెక్టర్ వివరించారు. ఈ సేవలను గిరి ప్రాంత ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా. కె.విజయపార్వతీ, వైద్య ఆరోగ్య శాఖ నోడల్ అధికారి డా. ఎం.వినోద్, వైద్య ఆరోగ్య శాఖ ప్రోగ్రాం అధికారి డా. టి. జగన్మోహన్ రావు, ఇతర వైద్య సిబ్బంది, ఇతర జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

### విశ్రాంత వైద్యులు గుడివాడ ప్రభాకర్రావు ఆధ్వర్యంలో

# మెడికల్ క్యాంపు

**నవంబర్ 25, గుమ్మలక్ష్మీపురం (మేజర్ న్యూస్) :** గుమ్మలక్ష్మీపురం మండలంలో గత రెండు నెలల నుంచి పలు రకాల జ్వరాలు, వ్యాధులు



వ్యాపిస్తున్న నేపథ్యంలో గ్రామానికి చెందిన విశ్రాంత వైద్యులు, డిప్యూటీ డి ఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ గుడివాడ ప్రభాకర్ రావు స్థానిక మొబైల్ హాస్పిటల్ సమీపంలో సోమవారం ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ వైద్య శిబిరంలో పలువురు రోగులు వచ్చి పరీక్షలను చేయించుకున్నారు. అలాగా శిబిరానికి వచ్చిన రోగులకు రిటైర్డ్ ఎంప్లాయిస్ యూనియన్ సభ్యులు మందులను సరఫరా చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ బి.గౌరీ శంకర్రావు మరియు రిటైర్డ్ ఎంప్లాయిస్ యూనియన్ సభ్యులు పాల్గొన్నారు.

## శ్రీ కాశీ విశ్వేశ్వర ఆలయంలో సామూహిక పూజలు అన్నదానం





సీతానగరం నవంబర్ 25 మేజర్ న్యూస్ :మండలం చెల్లంనాయుడువలస గ్రామం శ్రీ కాశీ విశ్వేశ్వర ఆలయం లో కార్తీక మాసం ఆఖరు సోమవారం సందర్భంగా సామూహిక పూజలు జరిగి నవి ,అధికంగా భక్తులు పాల్గొన్నారు ,ధర్మ కర్తలు డిజీఎస్వి త్రినాధ నాగరత్నం దంపతుల ఆధ్వర్యంలో ఘనంగా అన్నదాత వితరణ కార్య క్రమం నిర్వహించారు.చుట్టు ప్రక్కల గ్రామాలు లక్ష్మీపురం ,ఎగోటిటవలస , గ్రామాల ప్రజలు ,భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో దాసరి కిషోర్ కుమార్ .దుర్గాదేవి దంపతులు తోపాటు పలువురు భక్తులు గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## డాక్టర్ మురళీ మోహన్‌కు ఐఎంఏ ప్రశంసా పురస్కారం

**విశాఖపట్నం, నవంబర్ 25:** విశాఖ నగరానికి చెందిన వైద్యుడు డాక్టర్ ఎంవీవీ మురళీమోహన్ జాతీయస్థాయి పురస్కారం, ప్రశం సలు అందుకున్నా రు. ఐఎంఏ 66వ రాష్ట్ర స్థాయి సదస్సు గుంటూ రులో




నిర్వహిం చారు. డాక్టర్ మురళీమోహన్ కు ఈ అవార్డును ప్రశంసాపత్రాన్ని ఐఎంఏ జాతీయ అధ్యక్షుడు డాక్టర్ ఆర్వీ.అశోకన్, హెడ్ క్వార్టర్స్ మరియు గౌరవ ప్రధాన కార్యదర్శి డాక్టర్ అనిల్ కుమార్, జే.నా యక్‌ల చేతులు మీదుగా అందజే శారు.గుంటూరులోని జీఎంసీ ఏఎన్ ఆడిటోరి యంలో ఆదివా రం నిర్వహించిన ఐఎంఏ 66వ రాష్ట్రస్థాయి వైద్యుల సదస్సు లో ఈ అరుదైన ఈ అవార్డును ఐఎంఏ అధ్యక్షు డు డాక్టర్ ఆర్వీ.అ శోకన్, హెడ్ క్వా ర్టర్స్ మరియు గౌరవ ప్రధాన కార్యదర్శి డాక్టర్ అనిల్ కుమార్, జే.నా యక్‌ల చేతులు మీదుగా ప్రధానం చేశారు.

రాజమండ్రికి చెందిన జీఎస్ఎల్ వైద్య కళాశాలలో నిర్వహించిన సెమినార్లో డాక్టర్ మురళీమోహన్ ప్రసంగించిన భావితరల వైద్యులు, ఎదుర్కోనున్న సమస్యలపై, ఎదుర్కోనున్న సవాళ్ళపై ఆయన ప్రసంగించిన తీరు ను ఐఎంఏ వైద్య ప్రములు పలువు రు ప్రశంసించారు. ఈ నేపథ్యంలో మురళీమోహన్ భవిత వైద్యులకు సూచనలు, సల హాలు అందించి నందుకు డాక్టర్ మురళీ మోహన్ ఈ ప్రశంసలు అందుకు న్నారు.

### శ్రీ స్వామి వివేకానంద సంస్థ వారు

# చిలకపేట శివాలయానికి విరాళం

**చిలకపేట, నవంబర్ 25 , మేజర్ న్యూస్ :-**

ప్రతి సంవత్సరం వివేకానంద సంస్థ వారు చిలకపేటలో గల శ్రీ ఉమా నీలకంఠేశ్వర స్వామి శివాలయానికి కార్తీక మాసంలో 5000 రూపాయలు, మరియు వివేకానంద జయంతోత్సవాలకు 5000 రూపాయలు విరాళాన్ని అందిస్తున్నారు. ఈ విరాళాన్ని దేవాలయం ధర్మకర్త తాతారావు గారికి అందించారు. ఈ సందర్భంగా సంస్థ అధ్యక్షులు అప్పారావు మాట్లా డుతూ, ఈ శివాలయంలో గల విగ్రహాన్ని కాశీ పుణ్యక్షేత్రం నుండి తీసుకువచ్చి ప్రతిష్టించారని, ఈ శివాలయం అభివృద్ధి కొరకు వివేకానంద సంస్థ విరాళాన్ని అందిస్తున్నట్లు, అలాగే పలువురు దాతలు ముందుకు వచ్చి ఈ ఆలయ అభివృద్ధికి సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సంస్థ సభ్యులు సూరాడ. దానియమ్మ, శాంతి, పార్వతి, రామ జనని, సుజాత, ఉమాదేవి, కనకమహాలక్ష్మి, శ్యామల, నూకరత్నం, రామలక్ష్మి, సావిత్రి మొదలైన వారు పాల్గొన్నారు.



# మహిళా సాధికారతకు నిదర్శనం

### ఆరోగ్య చిరుధాన్యాల చెల్లెల సంఘం. టి నాగార్జున

**కొత్తవలస నవంబర్ 25 మేజర్ న్యూస్** .మహిళా సాధికారతకు నిదర్శనంగా నిలిచిన ఆరోగ్య చిరుధాన్యాల చెల్లెల సంఘం నిలబడిందని నాబార్డ్ జిల్లా అభివృద్ధి అధికారి టి. నాగార్జున అన్నారు.ఈ మేరకు ఆయన సోమవారం. గొల్లలపాలెం గ్రామంలో జరిగిన ఆరోగ్య చిరుధాన్యాల సంఘం జనరల్ బాడీ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చిరుధాన్యాలు సంఘం దేశవ్యాప్తంగా మీటిగా నిలబడిందని ఎన్నో రైతుఎఫ్. పి. ఓ స్ఫూర్తినిచ్చిందని అన్నారు ఆరోగ్య ఎఫ్ .పి. ఓ ద్వారా తయారుచేసిన భారత చిరుధాన్యాలు సమైక్య సహకారంతో తయారుచేసిన ఇంటింటా చిరుధాన్యాలు ఊరంతా ఆరోగ్యం క్యాంపెయిన్ పోస్టర్ను ఆవిష్కరించారు.మరొక్క ముఖ్య అతిథిగా వ్యవసాయ పరిశోధన డైరెక్టర్ ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్, టి. ఎస్.ఎస్. పాత్ర మాట్లాడుతూ రైతు ఉత్పత్తిదారుల సంఘాల ద్వారా చిరుధాన్యాలు పండించే రైతులకు ఎంతో ప్రోత్సహిస్తున్న సభల సంస్థ ప్రతినిధులు అభినందించారు వ్యవసాయ పరిశోధన కేంద్రం వారి సహకారంతో ఆరోగ్య ఎఫ్. పి.ఓ సభ్యుల అమలు చేస్తున్న సమీకృత వ్యవసాయ విధానాలతో వివరించారు ఈ సందర్భంగా ఆరోగ్య చిరుధాన్యాల చెల్లెలు అందరూ పాత పంటలు పండగను ఘనంగా ఆటపాటలతో అలరించారు వారి పంటలను వారి విత్తనాలను ప్రదర్శించారు ఆంధ్రప్రదేశ్ జీవవైవిధ్య మండలే మాజీ మెంబర్ సెక్రెటరీ రిటైన్ ఐఎఫ్ఎస్సి భారత ప్రకృతి సమాధానం సంఘటన్ (%ద్బీఞూ%) అధ్యక్షులు డాక్టర్ నల్లి మోహన్ మాట్లాడుతూ గ్రామాలకు జీవవైవిధ్యం పట్టుకొమ్మలని జీవవైవిధ్యం కాపాడాలంటే గ్రామస్థాయి నుంచి దానికోసం కృషి చేయాలని జీవవైవిధ్యం వర్ధిల్లంతకాలం మానవ మనగడ కొనసాగుతుందని తెలిపారు ఈ సందర్భంగా జీవవైవిధ్య పరిరక్షణకు రెండు దశాబ్దాలుగా కృషి చేస్తున్న ఆరోగ్య చిరుధాన్యాలు చెల్లెలు సంఘం సభ్యులను అభినందించారు ఈ కార్యక్రమానికి కర్రి జోగు నాయుడు అధ్యక్షత వహించారు వ్యవసాయ పరిశోధన కేంద్ర శాస్త్రవేత్తలు డాక్టర్ తేజేశ్వరరావు, డాక్టర్ అనురాధ, డాక్టర్ త్రివేణి గారు, గొల్లలపాలెం గ్రామ సర్పంచి మంగమ్మ , ఆరోగ్య ఎఫ్. పి.ఓ. సీఈవో శ్రీమతి సరస్వతి గారు జి ఉషారాణి 200 మంది రైతు మహిళాలో పాల్గొన్నారు ఈ సందర్భంగా జీవవైవిధ్య వ్యవసాయానికి కృషి చేస్తున్న నాయకురాలుగా ఎదిగిన మహిళా రైతులు నంబరు భవాని, మేడపరెడ్డి రాములమ్మ ,గంతకూర ఉషారాణి నీ అతిథులు సత్కరించారు.

## రామాలయానికి విఘ్నేశ్వరుడు, కుమారస్వామి విగ్రహాలు బహుకరణ

### మాజీ జడ్పీటీసి అలజంగి భాస్కరరావు ఉదారత

నవంబర్ 25, గుమ్మలక్ష్మీపురం (మేజర్ న్యూస్): గుమ్మలక్ష్మీపురం లో వున్న శ్రీ రామాలయ అయ్యప్ప సన్నిధానానికి మాజీ జడ్పిటిసి సభ్యులు అలజంగి భాస్కరరావు గురు స్వామి, వారి సతీమణి బొత్తాడ శారద దంపతులు విగ్నేశ్వరుడు, మరియు కుమారస్వామి విగ్రహాలను సోమవారం బహుకరించారు. ఈ మేరకు వారి దంపతులకు గ్రామస్తులు, సర్పంచ్ బి.గౌరీ శంకర్రావు లు ఆ కుటుంబానికి అయ్యప్ప ఆశీస్సులు ఎల్లవేళలా ఉండాలని కోరారు.



### అధికారులు ఫుల్ ...అర్జీ దారులు నిల్

పార్వతీపురం రూరల్ నవంబర్ 25 ( మేజర్ న్యూస్): జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు మండల స్థాయిలో చేపట్టిన ప్రజా సమస్యల పరిష్కార వేదికకు అధికారులైతే పూర్తిస్థాయిలో దర్శనమిచ్చారు తప్ప అర్జీదారులు అంతంత మాత్రమే కనిపించారు. సోమవారం స్థానిక ఎంపీడీవో కార్యాల యంలో ఎంపీడీవో రూపేష్ అధ్యక్షతన ప్రజా సమస్యల పరిష్కార వేదిక జరిగింది. ఈ వేదికకు మండల పరిధిలో గల వివిధ శాఖల అధికారులు హాజరైనప్పటికీ, అర్జీ దారులు మాత్రం పూర్తిస్థాయిలో రాలేదు. దీంతో అధికారులు చేసేదేమీ లేక కబుర్లు చెప్పుకుంటూ కాలం గడిపారు. నామాత్రంగానే వివిధ పంచాయతీల నుండి అర్జీదారులు వచ్చి వారి యొక్క సమస్యను అధికారులకు విన్నవించుకున్నారు. వచ్చిన ఫిర్యాదులు కూడా అధిక శాతం టెన్షన్లు ఉపాధి హామీ జాబ్ కార్డులు వాటిపైనే అధిక సంఖ్యలో ప్రజలు అధికారులకు వినతి పత్రాలు ఇచ్చినట్లు ఎంపీడీవో తెలిపారు. తమ పరిధిలో ఉన్న సమస్యలను త్వరితగతన పరిష్కరించి అర్జీదారులకు న్యాయం చేస్తామని ఈ సందర్భంగా ఆయన అన్నారు.



# మహిళా సాధికారతకు నిదర్శనం

కొత్తవలస నవంబర్ 25 మేజర్ న్యూస్ : మహిళా సాధికారతకు నిదర్శనంగా నిలిచిన ఆరోగ్య చిరుధాన్యాల చెల్లెల సంఘం నిలబడిందని నాబార్డ్ జిల్లా అభివృద్ధి అధికారి టి. నాగార్జున అన్నారు.ఈ మేరకు ఆయన సోమవారం. గొల్లలపాలెం గ్రామంలో జరిగిన ఆరోగ్య చిరుధాన్యాల సంఘం జనరల్ బాడీ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చిరుధాన్యాలు సంఘం దేశవ్యాప్తంగా మీటిగా నిలబడిందని ఎన్నో రైతుఎఫ్. పి. ఓ స్ఫూర్తినిచ్చిందని అన్నారు ఆరోగ్య ఎఫ్ .పి. ఓ ద్వారా తయారుచేసిన భారత చిరుధాన్యాలు సమైక్య సహకారంతో తయారుచేసిన ఇంటింటా చిరుధాన్యాలు ఊరంతా ఆరోగ్యం క్యాంపెయిన్ పోస్టర్ను ఆవిష్కరించారు.మరొక్క ముఖ్య అతిథిగా వ్యవసాయ పరిశోధన డైరెక్టర్ ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్, టి. ఎస్.ఎస్. పాత్ర మాట్లాడుతూ రైతు ఉత్పత్తిదారుల సంఘాల ద్వారా చిరుధాన్యాలు పండించే రైతులకు ఎంతో ప్రోత్సహిస్తున్న సభల సంస్థ ప్రతినిధులు అభినందించారు వ్యవసాయ పరిశోధన కేంద్రం వారి సహకారంతో ఆరోగ్య ఎఫ్. పి.ఓ సభ్యుల అమలు చేస్తున్న సమీకృత వ్యవసాయ విధానాలతో వివరించారు ఈ సందర్భంగా ఆరోగ్య చిరుధాన్యాల చెల్లెలు అందరూ పాత పంటలు పండగను ఘనంగా ఆటపాటలతో అలరించారు వారి పంటలను వారి విత్తనాలను ప్రదర్శించారు ఆంధ్రప్రదేశ్ జీవవైవిధ్య మండలే మాజీ మెంబర్ సెక్రెటరీ రిటైన్ ఐఎఫ్ఎస్సి భారత ప్రకృతి సమాధానం సంఘటన్

ఆరోగ్య చిరుధాన్యాల చెల్లెల సంఘం. టి నాగార్జున

(%ద్బీఞూ%) అధ్యక్షులు డాక్టర్ నల్లి మోహన్ మాట్లాడుతూ గ్రామాలకు జీవవైవిధ్యం పట్టుకొమ్మలని జీవవైవిధ్యం కాపాడాలంటే గ్రామస్థాయి నుంచి దానికోసం కృషి చేయాలని జీవవైవిధ్యం వర్ధిల్లంతకాలం మానవ మనగడ కొనసాగుతుందని తెలిపారు ఈ సందర్భంగా జీవవైవిధ్య పరిరక్షణకు రెండు దశాబ్దాలుగా కృషి చేస్తున్న ఆరోగ్య చిరుధాన్యాలు చెల్లెలు సంఘం సభ్యులను అభినందించారు ఈ కార్యక్రమానికి కర్రి జోగు నాయుడు అధ్యక్షత వహించారు వ్యవసాయ పరిశోధన కేంద్ర శాస్త్రవేత్తలు డాక్టర్ తేజేశ్వరరావు, డాక్టర్ అనురాధ, డాక్టర్ త్రివేణి గారు, గొల్లలపాలెం గ్రామ సర్పంచి మంగమ్మ , ఆరోగ్య ఎఫ్. పి.ఓ. సీఈవో శ్రీమతి సరస్వతి గారు జి ఉషారాణి 200 మంది రైతు మహిళాలో పాల్గొన్నారు ఈ సందర్భంగా జీవవైవిధ్య వ్యవసాయానికి కృషి చేస్తున్న నాయకురాలుగా ఎదిగిన మహిళా రైతులు నంబరు భవాని, మేడపరెడ్డి రాములమ్మ ,గంతకూర ఉషారాణి నీ అతిథులు సత్కరించారు.



# ప్రజా సమస్యల పరిష్కార వేదికకు ఫిర్యాదులు నిల్

నవంబర్ 25, గుమ్మలక్ష్మీపురం.(మేజర్ న్యూస్): పార్వతీపురం మన్యం జిల్లా కలెక్టర్ ఆదేశాలతో ప్రతి మండల పరిషత్ కార్యాలయాల్లో సోమవారం ప్రజా సమస్యల పరిష్కార వేదికను ఏర్పాటు చేయాలనీ ఆదేశాలతో గుమ్మలక్ష్మీపురం మండల పరిషత్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికకు ఒక్క ఫిర్యాదు కూడా అందలేదనీ ఎంపీడీవో ఎస్. సాల్మన్ రాజు తెలిపారు. గుమ్మలక్ష్మీపురం మండలంలో 27 పంచాయతీలు ఉండగా సోమవారం నిర్వహించిన ప్రజా ఫిర్యాదుల వేదికకు ఒక్క ఫిర్యాదు కూడా రాకపోవడం చాలా విచారకరంగా ఉంది.

అంటే ప్రజా ఫిర్యాదుల వేదికకు ప్రచారం లోపమా లేక మండలంలో సమస్యలు లేవా ఇట్టే అర్థమవుతుందని పలువురు అంటున్నారు. అధికారులు ముందస్తుగా ప్రచారం చేస్తే మండలంలో పేరుకుపోయిన పలు సమస్యలపై ఫిర్యాదులు రావచ్చని పలువురు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. కానీ ఎటువంటి ముందస్తు ప్రచారం లేకపోవడంతో కనీసం మీడియాకు కూడా సమాచారం తెలియకపోవడంతో మరి ప్రజలకు సమాచారం ఎలా చేరుతుందని మండల ప్రజలు అనుకుంటున్నారు.

ఇక ముందైనా మండల అధికారులు ప్రజా ఫిర్యాదుల వేదికకు ముందస్తు సమాచారాన్ని సమాచార మాధ్యమాలలో తెలియపరిస్తే ప్రజా ఫిర్యాదులు చాలా వస్తాయనే ఆశాభావ వ్యక్తం చేస్తున్నారు.

# ప్రయాణాన్ని సులభతరం చేస్తాం

**ఆర్టీసీని బలోపేతం చేస్తాం.. రాష్ట్ర ఆర్టీసీ ఛైర్మన్ కొనకళ్ల నారాయణ**

**ఆర్టీసీ జోనల్ ఛైర్మన్ గా బాధ్యతలు చేపట్టిన సియ్యారి దొన్నుదొర**

**విజయనగరం నుంచి అరకు, పాడేరుకు త్వరలోనే బస్సు సర్వీసు**

**ఆర్టీసీ ద్వారా ప్రజలకు మంచి సేవలు అందిస్తాం : సియ్యారి దొన్నుదొర**

**విజయనగరం బ్యూరో, మేజర్ న్యూస్ , నవంబరు 25 :** రాష్ట్ర రవాణా సంస్థను మరింతగా బలోపేతం చేసి రాష్ట్రంలో ప్రజా రవాణాను, ప్రయాణాన్ని మరింత సులభతరం చేస్తామని రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ ఛైర్మన్ కొనకళ్ల నారాయణ చెప్పారు. ప్రయాణీకులకు మరింత రక్షణ కల్పించి ఎలాంటి ఇబ్బందులు లేకుండా ప్రయాణం చేసేందుకు వీలుగా ఏర్పాట్లు చేస్తామన్నారు. ఏ.పి.ఎస్.ఆర్.టి.సి. జోనల్ ఛైర్మన్‌గా అరకు ప్రాంతానికి చెందిన సియ్యారి దొన్నుదొర విజయనగరంలోని ఆర్టీసీ కాంప్లెక్సులోని ప్రాంతీయ కార్యాలయంలో సోమవారం బాధ్యతలు చేపట్టారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న అనంతరం ఆర్టీసీ ఛైర్మన్ మీడియాతో మాట్లాడుతూ ప్రయాణీకులతోపాటు సంస్థలోని ఉద్యోగులు కూడా ముఖ్యమని వారి సమస్యలు పరిష్కరించి ఉద్యోగులు, అధికారుల సహకారంతో మరింత మెరుగైన సేవలు అందించే ప్రయత్నం చేస్తామన్నారు.





**అరకు మీదుగా పాడేరుకు నేరుగా బస్సు సౌకర్యం :**

విజయనగరం నుంచి అరకు మీదుగా జిల్లా కేంద్రం పాడేరుకు బస్సు సౌకర్యం కల్పిస్తామని ఆర్టీసీ జోనల్ ఛైర్మన్ సియ్యారి దొన్నుదొర చెప్పారు. ఈ ప్రాంతం నుంచి పర్యాటకులు, ఉద్యోగులు అరకు, పాడేరు వెళ్లేందుకు ఇబ్బందులు పడుతున్నారని వారికి ఈ బస్సు వల్ల ప్రయాణం సులభతరమవుతుందన్నారు. ప్రజలతో ముడిపడి వున్న యీ సంస్థ ద్వారా ప్రజలకు మెరుగైన సేవలు అందించి ప్రభుత్వానికి మంచి పేరు తీసుకువచ్చే ప్రయత్నం చేస్తామన్నారు. ఆర్టీసీ నష్టాలను తగ్గించేందుకు సంస్థ ఉద్యోగుల సహకారం తీసుకుంటామన్నారు. వారికి కొన్ని సమస్యలు వున్నట్టు తన దృష్టికి వచ్చిందని వాటిని పరిష్కరించే ప్రయత్నం చేస్తామన్నారు. తనపై నమ్మకంతో అప్పగించిన బాధ్యతలకు న్యాయం చేకూర్చేందుకు శక్తివంచన లేకుండా పనిచేస్తానని జోనల్ ఛైర్మన్ చెప్పారు. తనకు యీ పదవి ఇచ్చిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సి.ఎం. పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్‌లకు కృతజ్ఞతలు తెలియజేస్తూ వారి అంచనాలకు తగ్గట్టుగా పనిచేస్తానని చెప్పారు.

అంతకుముందు ఆర్టీసీ కాంప్లెక్స్ ఆవరణలోని జోనల్ ఛైర్మన్ కార్యాలయంలో సియ్యారి దొన్నుదొరతో రాష్ట్ర ఛైర్మన్ కొనకళ్ల నారాయణ ప్రమాణం చేయించారు. సర్వమత ప్రార్ధనల అనంతరం ఆర్టీసీ జోనల్ ఛైర్మన్‌గా దొన్నుదొర బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆర్టీసీ అధికారులు, ఉద్యోగులు ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో జిసిసి ఛైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్, ఆర్టీసీ ఇ.డి. పి.విజయకుమార్, జిల్లా ప్రజా రవాణా అధికారి సిహెచ్.అప్పలనారాయణ, పార్వతీపురం డిపిటిఓ కె.శ్రీనివాసరావు, అనకాపల్లి డిపిటిఓ కె.పద్మావతి, డిప్యూటీ సిపిఓ పి.వి.నాగేశ్వరరావు, డిప్యూటీ సిపిఎం సుధాబిందు, ఆర్టీసీ అధికారులు వరలక్ష్మి, ఐ.లక్ష్మీకాంత్, బి.రాజశేఖర్, కె.అరుణ్ కుమార్, ఐ.దుర్గాప్రసాద్, మన్యం జిల్లా డిపో మేనేజర్‌లు, కార్మికులు, కార్మిక నాయకులు పాల్గొన్నారు.

**కొత్త బస్సులు ప్రారంభించిన ఆర్టీసీ ఛైర్మన్ :**

శ్రీకాకుళం – విశాఖ మధ్య నాన్-స్టాప్ లుగా నడిపేందుకు రెండు అల్ట్రా డీలక్స్ బస్సులను, శ్రీకాకుళం – విజయనగరం మధ్య నడిపేందుకు ఉద్దేశించిన ఎక్స్‌ప్రెస్ సర్వీసును ఆర్టీసీ రాష్ట్ర ఛైర్మన్ కొనకళ్ల నారాయణ, జోనల్ ఛైర్మన్ దొన్నుదొర ఆర్టీసీ డిపో వద్ద ప్రారంభించారు. అనంతరం డిపోలో వారు మొక్కలు నాటారు.

**జోనల్ ఛైర్మన్‌కు ఘనస్వాగతం :**

ఆర్టీసీ జోనల్ ఛైర్మన్‌గా బాధ్యతలు చేపట్టేందుకు నగరానికి చేరుకున్న సియ్యారి దొన్నుదొరకు సంస్థ అధికారులు, ఉద్యోగులు ఘనస్వాగతం పలికారు. ఓపెన్‌టాప్ వాహనంలో ఊరేగింపుగా తన అభిమానులతో కలసి కాంప్లెక్స్‌కు చేరుకున్న జోనల్ ఛైర్మన్ దొన్నుదొరకు క్రేన్ తో గజమాల వేసి తమ అభిమానాన్ని చాటుకొన్నారు.

# లింగవివక్ష వ్యతిరేక మాసోత్సవాలు సందర్భంగా ర్యాలీ

**తహసిల్దార్ పి బాల,ఎంపీడీవో పైడితల్లి...**

**నెలరోజులు కార్యక్రమాలు నిర్వహణ ఏ పి ఓ అప్పలనాయుడు**



**గరుగుబిల్లి, నవంబర్ 25, మేజర్ న్యూస్:** మండల వెలుగు ఆధ్వ ర్యంలో నెలరోజులు నిర్వహిం చనున్న లింగ వివక్ష వ్యతిరేక మాసోత్సవాలు సోమవారం నుంచి ప్రారంభం సందర్భంగా మండల కేంద్రంలో అధికారులు ,వెలుగు వివోఏలు భారీ ర్యాలీ నిర్వహిం చారు. ఈసందర్భంగా మండల తహసిల్దార్ కార్యాలయం నుండి ప్రారంభమైన ర్యాలీ బస్టాండ్ మీదుగా వెలుగు కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించారు. అనంతరం జరిగిన సమావేశంలో తహసిల్దార్ పి బాల మాట్లాడుతూ భయం, వివక్ష మరియు హింస లేకుండా గౌరవప్రదమైన జీవితానికి నిర్మాణాత్మక అడ్డంకులను పరిష్క రించడం ద్వారా మహిళలు, లింగ వైవిధ్య వ్యక్తుల హక్కులను, సంస్థల ను ముందుకు తీసుకువెళ్లడం" ఇతి వృత్తంగా కార్యక్రమాన్ని నిర్వహిస్తు న్నట్లు చెప్పారు. మండల పరిషత్ అభివృద్ధి అధికారి జి పైడితల్లి మాట్లాడుతూ లింగ వివక్ష వ్యతిరేక మాసోత్సవాలు సందర్భంగా పలు కార్యక్రమాలు నిర్వహించాలని పేర్కొన్నారు. మండల వైఎస్ఆర్ క్రాంతి పదం అసిస్టెంట్ ప్రాజెక్టు మేనేజర్ పెదిరెడ్ల అప్పలనాయుడు మాట్లాడుతూ లింగవివక్ష అనే ఆలోచన ఉండరాదని ఆడ, మగ అందరూ సమానమనే భావన తీసుకురావలసిన అవసరం ఉందని అన్నారు. ఈకార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్ రౌతు లక్ష్మి, సీసీలు చందాన తిరుపతిరావు, బొంగు రామినాయుడు, వి లక్ష్మణ రావు, వి వో ఏ లు వావిలపల్లి స్వాతి, ఇజ్జురోతు గౌరి , బొబ్బిలి జ్యోతి, ఉడమల శాంతి, తదితరులు పాల్గొన్నారు.

# రావివలసలో పంటకోత ప్రయోగాలు

**ఫార్మర్ సైంటిస్ట్ జయలక్ష్మి ఆధ్వర్యంలో పంటకోత ప్రయోగం**

**గరుగుబిల్లి, నవంబర్ 25, మేజర్ న్యూస్:** ప్రస్తుత ఖరీఫ్ సీజన్ కి సంబంధించి వరి పంట దిగుబడులు నిర్ధారించేందుకు మండల పరిధిలోని ఆయా గ్రామాల్లో వరి పంట కోత ప్రయోగాలు చేపడుతున్నారు. మండల పరిధిలోని రావివలస, గొట్టివలస, పెద్దూరు, గ్రామాల్లో చేపట్టిన వరి పంటకోత ప్రయోగాలు ప్రణాళిక శాఖ అధికారుల ఆధ్వ ర్యంలో జరుగుతున్నాయి. మండల పరిధిలోని ఆయా గ్రామాల్లో ప్రణాళిక ప్రకారం అధికారులు వరి పంట దిగుబడి నిర్ధారిం చేందుకు పంట కోత ప్రయోగాలు చేపడుతు న్నారు. రావివలస గ్రామంలో రైతు సాధికార సంస్థ తరపున ఫార్మర్ సైంటిస్ట్ గంట జయలక్ష్మి ఆధ్వర్యంలో పంట కోత ప్రయోగమును చేపట్టి దిగుబడులను నిర్ధారించారు. ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన పథకము కింద పంట కోత ప్రయోగాలను చేపట్టడం జరుగుతుందని మండల ఉప గణాంకఅధికారి కోటిపల్లి విజయరావు చెప్పారు. మండల పరిధిలో 96 పంట కోత ప్రయోగాలు చేపట్టనున్నామని పేర్కొ న్నారు. ప్రస్తుతం చేపట్టిన వరి పంటకోత ప్రయోగాలకు సంబంధించి వివరాలను ఆన్లైన్లో నమోదు చేయడం జరుగుతుందని ఏ ఎస్ ఓ విజయరావు తెలిపారు.



# ప్రతీ ధాన్యం గింజనుకొని రైతులకు ప్రభుత్వం మేలు చేస్తుంది

- **ఎమ్మెల్యే బోనెల విజయ్ చంద్ర**
- **రైతు సేవా కేంద్రాల ద్వారా ధాన్యం కొనుగోలు**
- **బిగ్రేడ్ ఏ రకం ధాన్యంధర: రూ.2320/-**
- **సాధారణరకం ధాన్యంధర: రూ.2300/-**

**సీతానగరం నవంబర్ 25 మేజర్ న్యూస్ :** రైతులు పండించిన ధాన్యాన్ని రైతు సేవా కేంద్రాల ద్వారా అమ్మకాలు చేపట్టి ప్రభుత్వం నిర్దేశించిన మద్దతుధరను పొందాలని ఎమ్మెల్యే విజయ్ చంద్ర తెలిపారు. సోమవారం నాడు పార్వతీపురం నియోజకవర్గంలోని సీతానగరం మండల కేంద్రంలో పెదభోగిల రైతుసేవాకేంద్రంలో ధాన్యం కొనుగోలును జ్యోతి ప్రజ్వలన చేసి కొబ్బరికాయను కొట్టి ఆయన ప్రారంభించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రైతులు దళారుల బారినపడి మోసపోవద్దు అన్నారు. రైతులకు ప్రభుత్వం ఉచితంగా గోని సంచుల సరాపర చేయడంతో పాటు లేబర్ చార్జీలు కూడా ప్రభుత్వమే భరిస్తుందని తెలిపారు. రవాణా ఖర్చులు కూడా ప్రభుత్వమే భరిస్తుందన్నారు. రైతు శ్రేయస్సు కోసం ఎన్డీఏ ప్రభుత్వం ఎల్లప్పుడూ కృషి చేస్తుందన్నారు. రైతు సేవా కేంద్రాల ద్వారా ధాన్యం కొనుగోలు ప్రభుత్వ నియమ నిబంధనల ప్రకారం జరగడమేకాక మద్దతు ధరను కూడా ఇవ్వడం జరుగుతుందన్నారు. దళారులు లేదా మధ్యవర్తులు మిల్లర్ల చేతిలో రైతులు నష్టపోకూడదని మోసాలకు గురికావద్దనిసూచించారు. ప్రభుత్వం నిర్దేశించిన నాణ్యత ప్రమాణాలను అనుసరించి రైతు సేవా కేంద్రాల వద్ద ధాన్యం కొనుగోలు చేపట్టడం జరుగుతుందన్నారు. జిల్లా అధికారుల పర్యవేక్షణ నిరంతరం ఉంటుందన్నారు. ధాన్యం ధరను పరిశీలిస్తే గ్రేడ్ ఏ రకం దాన్యమును క్వింటాలుకు 2320 రూపాయలు చెల్లించడం జరుగుతుందన్నారు. సాధారణ రకం ధాన్యము క్వింటాలుకు 2,300 రూపాయలు చెల్లించడం జరుగుతుందన్నారు. 40 కేజీల బస్తాకు 920 రూపాయలు 80 కేజీల బస్తాకు 1840 రూపాయలు చెల్లించడం జరుగుతుందని తెలిపారు. రైతులు గోని సంచులను హమాలీని రవాణా నేరుగా కల్పించుకుంటే వారికి నిర్దేశించిన డబ్బులు ప్రభుత్వం అందజేస్తుందని తెలిపారు. నియోజకవర్గంలోని మూడు మండలాల్లో రైతాంగం నుండి ధాన్యం త్వరితగతిన కొనుగోలు చేసేందుకు అధికారులు అన్ని ఏర్పాట్లు చేశారని తెలిపారు. రైతులకు ఇబ్బందులు రాకుండా తగు చర్యలు తీసుకోవాలని ఇప్పటికే ప్రభుత్వం ఆదేశించిందిన్నారు. రైతులు ధాన్యం కొనుగోలు కేంద్రాల ద్వారా అమ్మకాలు చేసిన ధాన్యానికి కూడా త్వరితగతిన డబ్బులు కూడా చెల్లించడం జరుగుతుందిన్నారు. ఈకార్యక్రమంలో సివిల్ సప్లైఎం కిరణ్ కుమార్, మండల వ్యవసాయ శాఖ అధికారి ఎస్ అవినాష్, పలువురు మండల స్థాయి అధికారులు.మండల టీడీపీ నేతలు సాల హరగోపాల్,దామినేని భాను ప్రసాద్,పెంట సత్యంనాయుడు, రౌతు వేణుగోపాల నాయుడు, కంకణాలపల్లి అరవింద్ కుమార్,సబ్బాన శ్రీనివాసరావు, బుడితి శ్రీనివాసరావు, ఇజ్జాడ రాంబాబు, సత్తెన్నా,తెంటు వెంకటఅప్పలనాయుడు తదితరులు పాల్గొన్నారు.



# ఐదుగురు ముద్దాయిలు అరెస్ట్ రిమాండ్‌కు తరలింపు

**మూడు బైకులు,ల్యాప్ టాప్ స్వాధీనం**



**పాయకరావుపేట నవంబర్ 25 మేజర్ న్యూస్ :**పాయకరావుపేట షుగర్ ఫ్యాక్టరీ వద్ద ఈ నెల 15 వ తేదీన అర్ధరాత్రి రెండు గంటల ప్రాంతంలో బీహార్ కు చెందిన నోకియా కంపెనీ టెలికాం ఫీల్డ్ ఇంజనీర్ మహమ్మద్ దిల్సాద్ ను కొందరు వ్యక్తులు కత్తితో బెదిరించి,గాయపరిచి అతని వద్ద నుండి ల్యాప్ టాప్,పర్స్,మొబైల్ ఫోన్,వాచీను దొంగలించిన సంఘటనలో ఐదుగురు ముద్దాయిలను పోలీసులు అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించారు.ఈ మేరకు సోమవారం పోలీస్ స్టేషన్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో డి.ఎస్.పి జి.ఆర్.ఆర్ మోహన్ కేసుకు సంబంధించిన వివరాలను వెల్లడించారు.బాధితుడు ఫిర్యాదు మేరకు సి.ఐ జి.అప్పన్న తమ సిబ్బందితో సీసీటీవీ ఫుటేజ్, సెల్ ఫోన్ ఆధారంగా ఈ నెల 25వ తేదీన షుగర్ ఫ్యాక్టరీ వద్ద మూడు ద్విచక్ర వాహనాల పై ఐదుగురు ముద్దాయిలు అక్కడ ఉండగా ప్రాపర్టీతో పట్టుకొని అరెస్టు చేసినట్టు తెలిపారు.ఈ కార్యక్రమంలో సి.ఐ జి. అప్పన్న,ఎస్.ఐ పురుషోత్తం,హెడ్ కానిస్టేబుల్ కిరణ్ ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

# లింగవివక్ష వ్యతిరేక మాసోత్సవాలు సందర్భంగా ర్యాలీ

**వెలుగు ఏపీఎం శ్రీరాములు. ఎంపీడీవో త్రివిక్రమ రావు**



సీత నగరం నవంబర్ 25 మేజర్ న్యూస్: మండల వెలుగు ఏపీఎం శ్రీరాముల ఆధ్వ ర్యంలో నెలరోజులు నిర్వహిం చనున్న లింగ వివక్ష వ్యతిరేక మాసోత్సవాలు సోమ వారం నుంచి ప్రారంభం సందర్భంగా మండల కేంద్రంలో అధికారులు ,వెలుగు వివోఏలు భారీ ర్యాలీ నిర్వహిం చారు. ఈసందర్భంగా వెలుగు కార్యాలయం వద్ద ర్యాలీ నిర్వహించారు. అనంతరం జరిగిన సమావేశంలో ఎంపీడీవో మాట్లాడుతూ భయం, వివక్ష మరియు హింస లేకుండా గౌరవప్రదమైన జీవితానికి నిర్మాణాత్మక అడ్డంకులను పరిష్క రించడం ద్వారా మహిళలు, లింగ వైవిధ్య వ్యక్తుల హక్కులను, సంస్థల ను ముందుకు తీసుకువెళ్లడం" ఇతి వృత్తంగా కార్యక్రమాన్ని నిర్వహిస్తు న్నట్లు చెప్పారు. మండల పరిషత్ అభివృద్ధి అధికారి జి పైడితల్లి మాట్లాడుతూ లింగ వివక్ష వ్యతిరేక మాసోత్సవాలు సందర్భంగా పలు కార్యక్రమాలు నిర్వహించాలని పేర్కొన్నారు. అనంతరం మండల వైఎస్ఆర్ క్రాంతి ఏపీఎం శ్రీరాములు మాట్లాడుతూ లింగవివక్ష అనే ఆలోచన ఉండరాదని ఆడ, మగ అందరూ సమానమనే భావన తీసుకురావలసిన అవసరం ఉందని అన్నారు. ఈకార్యక్రమం లో మండల విద్యాశాఖ అధికారి సూర్యదేవుడు. పలు గ్రామాల సీసీలు. వివో ఏలు గ్రామక సంఘ ప్రెసిడెంట్లు వక్ర సంఘం మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా అన్నసమారాధన

**పాయకరావుపేట నవంబర్ 25 మేజర్ న్యూస్ :** పాయకరావుపేట పాత హరిజన వాడ ఏటి ఒడ్డు వీధి శ్రీ గౌరీ శంకర్ లక్ష్మీ నరసింహ ఆలయం వద్ద కార్తీక మాసం సందర్భంగా ఘనంగా అన్నసమారాధన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్ర మంలో భక్తులు పాల్గొని అన్న ప్రసాదాలు స్వీకరించారు. ఆలయ ధర్మకర్త ముంజు లూరి నాగు,కానూరి అప్పారావు, ముంజు లూరి దుర్గాప్రసాద్,కోశెట్టి దుర్గాప్రసాద్, తోట వెంకీ,వేములపూడి దావీదు, పలివెల చంటి తదితరులు పాల్గొన్నారు.



# కిడారి, దన్నుదొరను కలిసిన గిరిజన నాయకుడు పైడిరాజు

**దేవరాపల్లి, నవంబర్ 25 మేజర్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ గిరిజన కో–ఆపరేటివ్ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్ ను టిడిపి మండల ఎస్.టి సెల్ అధ్యక్షులు ముసలి పైడిరాజు సోమవారం మర్యాదపూర్వకంగా కలిసి ఘనంగా సత్కరించారు. వారితోపాటు విజయనగరం ఆర్టీసీ రీజనల్ చైర్మన్ సివేరి దో న్ను దొరను కలసి సత్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మండలంలో ఉన్న గిరిజనుల సమస్యలు గురించి వారికి వివరించారు. గిరిజన గ్రామాల్లో భూ సమస్యలు అధికంగా ఉన్నాయని, యువతకు ఉపాధి లేక నా నా అవస్థలు పడుతున్నారని సంక్షేమ పథకాలు ప్రభుత్వం నుంచి పూర్తిస్థాయిలో అందేటట్టు చేయాలని ఈ సందర్భంగా పైడిరాజు వారిని కోరారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు ముసలి తమ్మయ్య, జెట్టెడి రాము, ఎస్ఎంసి చైర్మన్ వంతు నాయుడు, ఎం. శ్రీను కూటమి నాయకులు ఉన్నారు.





# వెలమ కార్పొరేషన్ డైరెక్టర్ "అక్కేన"కు ఘన సన్మానం

**శాలువ కప్పి సన్మానించిన రాష్ట్ర మంత్రివర్యులు అచ్చెంనాయుడు**

**నిమ్మాడ క్యాంపు కార్యాలయంలో మంత్రివర్యులను కలిసిన మధు**

**గరుగుబిల్లి, నవంబర్ 25, మేజర్ న్యూస్:** రాష్ట్ర కొప్పులవెలమ వెల్ఫేర్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ అక్కేన మధుసూదనరావును రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రివర్యులు కింజరాపు అచ్చంనాయుడు సోమ వారం ఘనంగా సన్మానించారు. రాష్ట్ర కొప్పుల వెలమ వెల్ఫేర్ మరియు డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ గా ప్రభుత్వం ఇటీవల నియమించిన నేపథ్యంలో నిమ్మాడ క్యాంపు కార్యాలయంలో రాష్ట్ర మంత్రివర్యులు కింజరాపు అచ్చం నాయుడును మధుసూదనరావు మర్యాద పూర్వకంగా కలిశారు. ఈమేరకు రాష్ట్ర కొప్పుల వెలమ వెల్ఫేర్ %డ% డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ గా మధుసూదనరావు బాధ్యత స్వీకరించిన నేపథ్యంలో మంత్రివర్యులు అచ్చునాయుడు శాలువ కప్పి ఘనంగా సన్మానిం చారు. ఈసందర్భంగా మధుసూద నరావు పలు సమస్యలను మంత్రి వర్యులు అచ్చం నాయుడు దృష్టికి తీసుకువెళ్లారు. ఈమేరకు సమస్య లు పరిష్కారానికి సంబంధించి మంత్రివర్యులు సానుకూలంగా స్పందించారని మధుసూదనరావు తెలిపారు.

# కైలాసనాథ స్వామి సన్నిధిలో ఘనంగా అన్నసమారాధన

**నవంబర్ 25, గుమ్మలక్ష్మీపురం. (మేజర్ న్యూస్).:** స్థానిక శ్రీ శ్రీ కైలాసనాథ స్వామి ఆలయం వద్ద కార్తీక మాసం సందర్భంగా సోమవారం ఘనంగా అన్నసమారాధన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమంలో సుమారు 1500 మంది భక్తులు పాల్గొని అన్న ప్రసాదాలు స్వీకరించారు. ప్రతీ ఏడాది కార్తీక మాసంలో ఆఖరి సోమవారం ఈ అన్న సమారాధన కార్యక్రమాన్ని నిర్వహిస్తుంటామని ఆలయ కమిటీ సభ్యులు, సర్పంచ్ బి. గౌరీ శంకర్రావు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.



# పురుగు పట్టిన పంటలకు నష్టపరిహారం చెల్లించాలి




**విజయనగరం టౌన్, మేజర్ న్యూస్ :** జిల్లాలో వరిపంట కోత దశలో కత్తిర, కొమ్ము పురుగు వరి కంకులను కత్తిరించి పెద్దఎత్తున రైతులునష్ట పోయిన రైతులను సంబంధిత అధికారులు ద్వారా గుర్తించి ప్రభుత్వం ద్వారా పరిహారం ఇప్పించాలని ఎపి రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు మాగ్రాపు సూర్యనారాయణ డిమాండ్ చేశారు. సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద రైతు సంఘం ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ధర్నాను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ విజయనగరం జిల్లాలో వరి పంట కోతదశలోకత్తిర పురుగు, కొమ్ము పురుగు వరి కంకులను కత్తిరించి పెద్దఎత్తున నష్టం జరుగుతుందన్నారు. కోసిన వరి వొవ్వు లను నష్టపరుస్తున్నది అంతేకాకున్నా అపరాలు మొక్కలును కూడా తిని నష్టపరుస్తున్నదన్నారు. ఈపురుగు ఆశించిన సాగుదారులు పంటగణనీయంగా సుమారు 90శాతం వరకు నష్టపరిచిందన్నారు. పురుగువృద్ధిటికి అనేక మంది రైతులు కోత కర్చు రాని పరిస్థితిలో వదిలేస్తున్నా రన్నారు. ఈ విధమైన పరిస్థితి గతంలో ఎన్నడు చూడలేదన్నారు. దీని నష్టాన్ని గుర్తించి వ్యవసాయ శాఖ అధికారులు చర్యలు చేపట్టాలాన్నారు. రైతులు, కౌలుదారులుపెట్టుబడులు మొత్తం పెట్టి పంట చేతికి వచ్చే సమయానికి ఈ విధమైన తీవ్ర నష్టానికి అనేక మంది గురైయరన్నారు. జిల్లా కలెక్టర్ కలుగజేసుకొని జిల్లా లో దీని ప్రభావం వల్ల నష్ట పోయిన రైతు, కౌలు దారులపంటలను సంబందిత సిబ్బంది ద్వారా నష్టాన్ని అంచనా వేసి సంబంధిత రైతులకు పరిహారం ఇప్పించాలని కోరారు. జిల్లాలో భీమసింగ్, ఎస్.సి.ఎస్ సుఘర్ ఫాక్టరీ పరిదిలో రైతులు పండించిన చెరుకు కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన కనీస మద్దతుధర 9.5 రికవరీ వద్ద 3100 రూ:సంకిలి లో ప్యారిఫాక్టరీ ద్వారా ఇప్పించాలి, ఫాక్టరీ యజమాన్యం ప్రైవేటుతూకం యంత్రాలు పెట్టి సేకరణరిస్తు రైతులను దోపిడిచేస్తున్నారు. వాటిపై చర్యలు తీసు కోవాలిని, ఇంత వరకచెరుకు రైతులు పొందుతున్న సదుపాయాలు అన్ని అందించి రైతులకు యదావిది గా ఆదుకుంటా మన్న ప్రభుత్వం ఇప్పుడు రవాణా భారంమరియు అదనపు తరుగు, ప్రోత్సాహకాలు, సిడిసి ద్వారా అందించే రాయితీలు కలుపు, పురుగుమందులు, ఎరువులు, పంపులు, వాటర్ పైపులు తదితర సదుపాయాలు అందక పెట్టుబడులు పెరిగి నష్టాలు గురవుతున్నామన్నారు.

కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన చెరుకు టన్నుకు కనీస మద్దతుధర 9.5 రికవరీ వద్ద 3100 రూ. సంకిలిలో ప్యారి ఫాక్టరీ ద్వారా ఇప్పించాలని కోరారు. జిల్లాలోగల భీమసింగ్, ఎస్.సి.ఎస్ పరిదిలో చెరుకు మొత్తం రవాణా ఛార్జీలు ఫాక్టరీలేదా ప్రభుత్వం పెట్టుకోవాలన్నారు. ఫాక్టరీ టన్నుకు తరుగు క్రింద తూకంలో 30 కేజీలు రైతుకి తగ్గించి నమోదు చెయ్యటం వల్లనష్టాన్ని నివారించాలన్నారు. చెరుకు రైతులకు గతంలో ఇచ్చిన ప్రోత్సాహకాలు, రాయితీలు కొనసాగించాలన్నారు. సిడిసి ద్వారా రాయితీపై అందించే కలుపు, పురుగుమందులు, ఎరువులు, పంపులు, వాటర్ పైపులుబోర్లు ఇవ్వాలనీ కోరారు. ఫాక్టరీ యజమాన్యం అనాజరైడ్ తూకం యంత్రాలు పెట్టి సేకరణరిస్తున్నవాటిపై చర్యలు తీసుకోవాలన్నారు. అనంతరం కలెక్టర్ కి వినతి పత్రం అందజేశారు.కార్యక్రమంలో ఎపి రైతు సంఘం జిల్లా కార్యదర్శి బి రాంబాబు, హెచ్.వెంకటరావు , ఎస్.గోపాలం. లోకవరపు ఆదినారాయణ మూర్తి, జిల్లా ఉపాధ్యక్షులు, ఎన్ వెంకటరమణ పాల్గొన్నారు.

# 27 నుంచి లక్ష దీపోత్సవం




**- హరే కృష్ణ మూమెంట్ ప్రతినిధి శ్యామ మాధవ దాస**

డాబా గార్డెన్స్ ( విశాఖ దక్షిణ): విశాఖపట్నం – లక్ష దీపోత్సవం ఆహ్వానం స్థలం : హరే కృష్ణ వైకుంఠం , గంభీరం ,ఐ ఐ ఎం రోడ్ ఈనెల 27 నుంచి డిసెంబర్ ఒకటో తేదీ వరకు సమయం : సాయంత్రం 6 గంటల నుంచి కార్యక్రమాలు ప్రారంభం అవుతాయని హరే కృష్ణ మూమెంట్ ప్రతినిధి శ్యామ మాధవ దాస అన్నారు. ఆయన సోమవారం డాబా గార్డెన్స్ లో గల ప్రెస్ క్లబ్ లో జరిగిన మీడియా సమావేశంలో మాట్లాడారు. హరే కృష్ణ మూమెంట్ విశాఖపట్నం వారు 2022 వ సంవత్సరం నుంచి అనగా వరుసగా 3 వ సంవత్సరం లక్ష దీపోత్సవం ను 27 వ తేదీ నవంబర్ 2024 నుంచి 1 వ తేదీ డిసెంబర్ 2024 వరకు 5 రోజుల పాటు సాయంత్రం 6 గంటలకు హరే కృష్ణ వైకుంఠం మందిర నిర్మాణ ప్రదేశం , ఆర్ టీ ఓ ఆఫీస్ రోడ్ , అక్షయ పాత్ర ఫౌండేషన్ వంటశాల కు ప్రక్కన , గంభీరం , ఆనందపురం నందు అంగరంగ వైభోగముగా నిర్వహించడం కొరకు ఏర్పాట్లు చేయుచున్నారు. ఈకార్యక్రమము డాక్టర్ నిష్కించిన భక్తదాస ప్రెసిడెంట్ హరే కృష్ణ మూవ్మెంట్ వారి ఆధ్వర్యంలో నిర్వహించడం జరుగుతుంది అన్నారు.

లక్ష దీపోత్సవం లో ప్రతి రోజు నిర్వహించు కార్యక్రమాలు వివరించారు.

1.ఆకాశదీపం, 2.తోలి దీపం, 3.సాంస్కృతిక కార్యక్రమాలు 4.దామోదర ఆరతి , 5.భక్తుల చే లక్ష దీపోత్సవం, 6. ప్రసాద వితరణ.కార్తీక మాసములో శ్రీకృష్ణభగవానుని ఆరాధన:

ఈ వ్రతము నియమాలు: ప్రతి రోజు శ్రీకృష్ణుని ఆలయాన్ని సందర్శించాలి అన్నారు. ప్రతి రోజు శ్రీకృష్ణునికి నెయ్యి దీపం అర్పించాలి.

శ్రీ కృష్ణద్వైపాయన వ్యాసమహర్షి రచించిన పద్మ పురాణము లోని దామోదర అష్టకాన్ని ప్రతి రోజు పాడాలి. దానము చేయుట. తులసి దేవికి పూజ చేయుట మొదలైనవి.

నెయ్యి దీపంతో శ్రీకృష్ణుని ఆరాధించుట కార్తీక మాసంలో అత్యంత ముఖ్యమైనది. శాస్త్రాలలో ఈ విధంగా చెప్పబడింది "అన్ని బహుమానాలలో, కృష్ణునికి నెయ్యి దీప బహుమానము కార్తీక మాసములో ఉత్తమమైనది. దీనికి సమానమైన బహుమానము మరొకటి లేదు." "ఎవరైతే శ్రీహరి ఆలయంలో కార్తీక మాసంలో కొద్దిసేపైన దీపారాధన చేస్తారో అతను అనేక కల్పముల (ఒక కల్పము అనగా 1000 యుగాలు) పాప ఫలితము నుంచి విముక్తి పొందుతాడు. " కార్తీక వ్రతాన్ని గురించి అన్ని పురాణాలలో విశిష్టంగా చెప్పబడింది. ఈ వైభవాన్ని గుర్తించి భక్తులందరూ భగవంతుని సంతృప్తి కొరకు, శాశ్వత శ్రేయస్సు ఆశిస్తూ కార్తీక వ్రతాన్ని ఘనంగా ఆచరిస్తారు. ఇదే నెలలో గోవర్ధన పూజ, రాసలీల, దీపావళి మొదలగు అనేక ప్రాశస్త్యమైన శ్రీ కృష్ణ లీలలు జరిగినవి.

ప్రతి రోజు సాయంత్రం నెయ్యి దీపారాధన, ఆత్మకు హత్తుకునే రీతిలో సంగీత వాయిద్యాలతో శ్రీ దామోదరష్టకము భజన కార్యక్రమము ఉంటుంది. ప్రతి ఒక్కరు ఈ అవకాశాన్ని సద్వినియోగ పరచుకొని భగవంతుని భక్తి పారవశ్యములో ఆనందించగలరని ఆశిస్తున్నాము. ఈ కార్యక్రమమును విశాఖపట్నం నగర వాసులు కొరకు నిర్వహించడం జరుగుతుంది అన్నారు .ఈ అవకాశమును భక్తులు ఉపయోగించుకొనగలరని శ్యామ మాధవ దాస కోరారు. విశాఖ నగర ప్రజలు 222, 999, 411 వీ, 211 సిటీ బస్సులు ద్వారా ఇక్కడకు చేరుకోవచ్చు అన్నారు. విశాఖలోపది ప్రాంతాల్లో వాడ వాడలా దీపోత్సవం నిర్వహించాం అని గుర్తు చేశారు. మీడియా సమావేశంలో సంస్థ ప్రతినిథులు శద్గో స్వామి, సర్వ జిత రామ పాల్గొన్నారు.

# గజపతినగరంలో మూడు రోజులుగా మరమ్మతుకు నోచుకోని చేతిబోరు

**- నీటి కోసం భక్తులు ,మాలదారులు ఇక్కట్లు - పట్టించుకోని అధికారులు, స్థానిక ప్రజా ప్రతినిధులు**



చోడవరం, నవంబర్ 25, మేజర్ న్యూస్– మండలంలోని గజపతినగరం జంక్షన్ లో శ్రీ ముత్యమాంబ అమ్మవారి ఆలయం వద్ద గల మంచినీటి చేతిబోరు మరమ్మతుకు నోచుకోక స్థానికులు, అమ్మవారి ఆలయానికి వచ్చే భక్తులు, ఆంజనేయస్వామి, అయ్యప్ప మాలధారులు తీవ్ర ఇక్కట్లు పడుతున్నారు. గ్రామ ప్రజల ఆరాధ్య దైవమైన ముత్య మాంబ అమ్మవారి ఆలయానికి, జంక్షన్ లో గల అభయ ఆంజనేయ స్వామి ఆలయానికి ప్రతిరోజు అధిక సంఖ్యలో భక్తులు తరలివస్తుంటారు. కార్తీక మాసం నెల రోజులు ఇక్కడ ఆలయాల్లో విశేష పూజలు నిర్వహిస్తారు. ఆంజనేయ స్వామి వారి ఆలయం వద్ద కార్తిక మాసం నెల రోజులు, ప్రతిరోజు భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తుండడంతో, ఇక్కడి చేతి బోరు నీటి అవసరాలకు భక్తులు వినియోగిస్తుంటారు. కాగా గత మూడు రోజుల నుండి చేతి బోరు పనిచేయకపోవడంతో భక్తులు, స్వామి మాలధారులు, స్థానికులు తాగు నీటి కోసం తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. స్థానిక ప్రజా ప్రతినిధులకు, అధికారులకు సమాచారం ఇచ్చినప్పటికీ కనీసం సమస్యను తెలుసుకోక పోవడంతో పాటు, మరమ్మత్తు పనులు చేపట్టకపోవడంతో స్థానికులు మండిపడుతున్నారు. చేతి బోరు మరమ్మతుకు గురి కావడంతో నిత్యం ఆలయానికి వచ్చే భక్తులు ఇబ్బందులు పడుతున్న సంబంధిత అధికారులు, పంచాయతీ సిబ్బంది పట్టించుకోకపోవడంపై ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా స్పందించి చేతి బోరు మరమ్మతు పనులు చేపట్టి నీటి సమస్యను పరిష్కరించాలని పలువురు కోరుతున్నారు.

## కార్తీక మాస ఆఖరి సోమవారం అన్ని శివాలయాల్లో పూజలు

**- భారీ అన్న సమర్పణలు**



కే కోటపాడు నవంబర్ 25( మేజర్ న్యూస్): కార్తీక మాసం ఆఖరి సోమవారం సందర్భంగా మండలంలోని పలు శివాలయాలు భక్తులతో కిటకిటలాడాయి. మండలంలోని కే కోటపాడు, చంద్రయ్యపేట, ఏ. కోడూరు, ఆర్లి, శివాలయాల్లో అన్న సమర్పణలు జరిగాయి. మండలంలోని గొండుపాలెం చౌడువాడ, మేడిచర్ల ఏ. కోడూరు ఆనందపురం లంకవానిపాలెం శివాలయాల్లో ప్రత్యేకంగా పూజలు అభిషేకాలు జరిగాయి. రాత్రికి పలు శివాలయాల్లో భజన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో గ్రామాల భక్తులు ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# వ్యక్తుల ప్రవర్తన నడవడిక ప్రధానం

**రూరల్ ఎస్సై సంతోషి**

పార్వతీపురం రూరల్ నవంబర్ 25 (మేజర్ న్యూస్): సమాజంలో చెడు వ్యక్తులను గమనించడం కష్టతరమని ,అయితే వారి యొక్క ప్రవర్తన నడవడిక గుర్తించి వారిని మహిళలు దూరంగా ఉంచాలని అప్పుడే స్త్రీల మీద జరుగుతున్న దాడులను నియంత్రించగలమని రూరల్ ఎస్సై సంతోషి అన్నారు. పట్టణ పరిధిలో గల ఎస్సీ వన్ వస్తు గృహంలో అంతర్జాతీయ స్త్రీ హింస నిరోధక దినోత్సవం సందర్భంగా సోమవారం ఎస్ఎఫ్ఐ , ఐద్వ ఆధ్వర్యంలో అవగాహన సదస్సు జరిగింది. విద్యార్థులను ఉద్దేశిస్తూ రూరల్ ఎస్సై మాట్లాడుతూ ఈ కాలంలో మహిళలు చాలా జాగ్రత్తగా ఉండాలని, గుడ్ టచ్ బ్యాడ్ టచ్ పైన అవగాహన ఉండాలని, అపరిచిత వ్యక్తులతో దగ్గరగా ఉండొద్దని, ఏదైనా సమస్య ఎదురైనప్పుడు కంగారు పడకుండా సమస్యను ఎలా ఎదుర్కోవాలి అని ఆలోచన చేయాలని విద్యార్థులలో మనోధైర్యాన్ని నింపారు. సమాజంలో మహిళలకు సమాజంలో రక్షణ లేకుండా పోయిందని, సొంత ఇంట్లోనేమహిళల పైన అఘాయిత్యాలు జరుగుతున్నాయని, సమాజంలో మహిళలపై చిన్నచూపు నేటికీ కొనసాగుతుందని, మహిళల రక్షణ కోసమై ప్రభుత్వాలు నిర్భయ, దిశా చట్టాలను పటిష్టంగా అమలు చేస్తున్న అన్నారు. మహిళలు అన్ని విషయాల్లోముందుకు వెళ్తున్నారు, పురుషులతో సమానంగా ఆడపిల్లలు కూడా ముందుకు వస్తున్నారని ,స్త్రీలు అన్ని రంగాల్లో ధైర్యంగా ముందుకు ఉండాలని పిలుపునిచ్చారు.




# ఘణంగా బసవేశ్వరస్వామి గణారాధన

జామి:మేజర్ న్యూస్,నవంబర్ 25: మండలకేంద్రమైన జామిలో సోమవారం ఘణంగా బసవేస్వర గణారాధన కార్యక్రమం బసవేశ్వసేవాసంఘం ఆద్వర్యంలో ఘణంగా నిర్వహించారు. ఈకార్యక్రమానికి ముఖ్య అతిధులుగా జెడ్పీచైర్మన్ మజ్జి శ్రీనివాసరావు, ఎమ్మెల్యే కోళ్ల లలితకుమారి హాజర య్యారు. ఈకార్యక్రమంలో వివిధ గ్రామాలకు చెందిన 1200 మంది నిరుపేదలకు వారి చేతులు మీదుగా దుప్పట్లు పంపిణీచేసారు. అనంతరం వారు మాట్లాడుతూ ఇటువంటి సేవా కార్యక్రమాలు చెయ్యడం నిజంగా గర్వించదగిన విషయం అని తెలిపారు. అనంతరం పలువురునేతలకు సేవాసంఘం



ఆధ్వర్యంలో ఘణంగా సన్మానించారు. ఈకార్యక్రమంలో జెడ్పీటీసీ గౌర్రె సరయు. మాజీ జెడ్పిటిసి బండారు. పెదబాబు, కొప్పులవెలను కార్పోరేసన్ డైరక్టర్ మాకిరెడ్డి శ్రీ లక్ష్మీకొప్పులదెలను కార్పోరేసన్ మాజీ చైర్మన్ నెక్కల నాయుడుబాబు, దానవేశ్వర సేవాసంఘం అధ్యక్ష్యుడు ఆంద్ర గోపాలకృష్ణ, వైఎస్సార్సీపీ మండల కన్వీనర్ గొర్లె రవికుమార్ పిఏసిఎస్ మాజీ డైరక్టర్ పి.సంజీవి,జామి సర్పంచ్ చిప్పాడ లక్ష్మీ,వైస్ సర్పంచ్ అల్లు పద్మ తదితరులు పాల్గోన్నారు.

# ఉమామహేశ్వర ఆలయాన్ని దర్శించుకున్న 23వ వార్డు కార్పొరేటర్ గుడ్ల విజయసాయి సత్య రెడ్డి



సీతమ్మధార నవంబర్ 25 ( మేజర్ న్యూస్ ): 23వ వార్డు మద్దిలపాలెంలో గల ఉమా మహేశ్వరాలయంలో కార్తీక మాసం 4వ వారం సందర్భంగా భక్తులు తో కిట కిట లాడాయి ఈ సందర్భంగా ఆలయాన్నీ దర్శించు కున్న 23 వ వార్డు కార్పొరేటర్ గుడ్ల విజయసాయి సత్య రెడ్డి ఉమా మహేశ్వరుని దర్శించి కుని భక్తి శ్రద్ద ల తో పూజ కార్యక్రమం లో పాల్గొన్నారు ఆలయ ఉత్సవ కమిటీ చైర్మన్ పిట్ట రామి రెడ్డి, వైస్ చైర్మన్ బోస వెంకట రమణ రెడ్డి, మరియు పూతి వరప్రసాద్ రెడ్డి, ఈ కార్యక్రమం లోపాల్గొన్నారు ప్రధాన అర్చకులు గాయత్రి శర్మ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు జరిపించి తీర్ద ప్రసాదాలు అందచేసినారు.

# డిగ్రీ కళాశాలలో అంతర్జాతీయ స్త్రీ హింస వ్యతిరేక దినోత్సవ కార్యక్రమం




నవంబర్ 25, గుమ్మలక్ష్మీపురం (మేజర్ న్యూస్): అంతర్జాతీయ స్త్రీ హింస వ్యతిరేక దినోత్సవ కార్యక్రమాన్ని స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ టి.శ్రీవరం మాట్లాడుతూ, నేడు ప్రపంచవ్యాప్తంగా మహిళలపై జరిగే అరాచకాలను, సమాజంలో స్త్రీలు ఎదుర్కొంటున్న సమస్యలను ఎలా ఎదుర్కోవాలో ప్రతి యువతి తెలుసుకోవాలని అన్నారు. సమాజంలో ఉన్నత వ్యక్తులుగా ఎదగాలని, మంచి విద్యాబుద్ధులు నేర్చుకోవాలని కోరారు. అనంతరం స్థానిక సామాజిక ఆరోగ్య కేంద్రంలో ఉమెన్ కౌన్సిలర్ గా విధులు నిర్వహిస్తున్న ప్రమీల మాట్లాడుతూ, స్త్రీలు సమాజానికి ఎంతగానో అవసరమని కానీ, సమాజంలో నేడు స్త్రీకి సమున్నత న్యాయం జరగడంలేదని అన్నారు. స్త్రీలు ప్రతి చోటా పురుషుని చేతిలో అణగారుతున్నారని అన్నారు. స్త్రీలు ధైర్యంగా ఉన్నప్పుడే సమాజంలో ముందుకు పోగలరని అన్నారు. కళాశాల ఉమెన్ ఎంపవర్మెంట్ సెల్ చరిత్ర అధ్యాపకురాలు కుమారి శ్రీవాణి విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ, విద్యార్థులంతా ఉన్నత విలువలను నేర్చుకోవాలని కోరారు. చదువుతోపాటు సంస్కరణలు కూడా నేర్చుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో అర్థశాస్త్ర అధ్యాపకురాలు కుమారి స్వరూప, తులసి, శాంత తదితరులు పాల్గొన్నారు.

# మాదక ద్రవ్యాల దుష్ప్రభావాలపై అవగాహన ర్యాలీ

శ్రీకాకుళం : అవగాహన ర్యాలీ లో యువతి,యువకులకు పలు చూచనలు అందించిన డీఎస్పీ సిహెచ్ వివేకానంద శ్రీకాకుళం పట్టణంలో శ్రీ కాకినాడ ఆదిత్య మహిళా డిగ్రీ కళాశాల ఆధ్వర్యంలో మాదక ద్రవ్యాలు వలన కలిగే



అనర్థాలు, దుష్ప్రభావాల పై నిర్వహించిన అవగాహన ర్యాలీని శ్రీకాకుళం పట్టణం డిఎస్పి సిహెచ్ వివేకానంద జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా డిఎస్పి మాట్లాడుతూ యువత, విద్యార్థులు మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలని, మాదక ద్రవ్యాలు వినియోగం వలన వ్యక్తిగత జీవితంపై త్రీవ ప్రభావం పడుతుందని తెలిపి మత్తు పదార్థాలు వలన కలిగే అనర్థాలపై అవగాహన కల్పించారు. అదేవిధంగా జిల్లాలో గ్రామాల్లో పోలీస్ అధికారులు సిబ్బంది సందర్శించి గ్రామస్థాయిలో ప్రజలకు మాదక ద్రవ్యాలు వలన కలిగే అనర్థాల పై సంకల్పం పేరట అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు.

# విద్యార్థులు అకడమిక్ స్టాండర్స్ పెంచుకోవాలి

నెల్లిమర్ల, నవంబరు 25, మేజర్ న్యూస్: ప్రతి విద్యార్థి అకడమిక్ స్టాండర్స్ పెంచుకోవాలని ఎంఇఓ 2 ఈపు విజయ్ కుమార్ వెల్లడించారు. నెల్లిమర్ల నగరపంచాయతీ పరిధి శ్రీ ఆదిత్య విద్యాలయాన్ని సోమవారం తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థుల రీడింగ్, రైటింగ్ స్కిల్స్ నైపుణ్యతలను పరీక్షించారు. అనంతరం పాఠశాల రికార్డులను, మరుగుదొడ్లను పరిశీలించారు. కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ వి సూరిబాబు, హెచ్ ఎం అమృత పాల్గొన్నారు.



# ప్రజా సమస్యల పరిష్కార వేదికకు నాలుగు ఫిర్యాదులు

మక్కువ, నవంబర్ 25 , మేజర్ న్యూస్ :- పార్వతీపురం జిల్లా కలెక్టర్ ఆదేశాలతో తొలిసారిగా మక్కువ మండల పరిషత్ కార్యాలయంలో సోమవారం నాడు ఏర్పాటుచేసిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక కు నాలుగు ఫిర్యాదులు అందాయని ఎంపీడీవో డిడి స్వరూపరాణి తెలిపారు. ఈ మేరకు తూరుమావుడి గ్రామానికి చెందిన మండల గిరిధరరావు , తూరుమావుడి గ్రామానికి చెందిన ఆర్ బి కే , విహెచ్సి నిర్మాణానికి మంజూరైన సిమెంట్ బస్తాలు వివరాలు , దీనికి సంబంధించి ఇంజనీరింగ్ అసిస్టెంట్ పై తీసుకున్న చర్యలపై తెలపాలని కోరుతూ తూరుమావుడి గ్రామానికి చెందిన మండల గిరిధరరావు గ్రీవెన్స్ లో ఫిర్యాదుల చేశారు. అలాగే మండల కేంద్రమైన మక్కువ హరిజన కాలనీకి చెందిన బోనేల నందిని ములక్కాయ వలస కేజీబీవీ లో అసిస్టెంట్ కుక్ గా తమకు ఇప్పించాలని ప్రజా సమస్యల పరిష్కార వేదికలో ఎంపీడీవోకు వినతి పత్రం అందజేశారు. అదే ఎస్సీ కాలనీకి చెందిన గునాన కాశమ్మ కూడా కేజీబీ పాఠశాలలో స్వీపరు ఉద్యోగం ఇప్పించాలని వినతిపత్రం సమర్పించారు.

కాశీపట్నం, శ్రీదేవి కాలనీలో బోర్ రిపేరు చేయాలని , పాపయ్య వలస గ్రామంలో స్కూల్ దగ్గరున్న బోరు పైపులు పాడైనవి బాగు చేయించాలని కోరుతూ టిడిపి నాయకుడు కోట శంకరనాయుడు సోమవారము నాడు మక్కువలో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదికలో ఎంపీడీవో డిడి స్వరూపరాణికి వినతి పత్రం ఇచ్చారు.

# ధాన్యం కొనుగోల్లులో అవకతవకలు జరిగితే చర్యలు తప్పవు

## - ఎమ్మెల్యే కోళ్ల లలిత కుమారి

జామి,మేజర్ న్యూస్ నవంబర్ 25 : ధాన్యం కొనుగోలులో ఎటువంటి అవకతవకలు జరిగిన చర్యలు తప్పవని ఎమ్మెల్యే కోళ్ల లలిత కుమారి అన్నారు.మంగళవారం మండకేంద్రమైన జామిలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆమె ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈ ప్రభుత్వం రైతు ప్రభుత్వం అని అన్నారు.గత ప్రభుత్వం హయాంలో రైతులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు అని తెలిపారు. గోనులు సరఫరా విషయంలో రైతులకు ఎటువంటి సమస్యలు రాకుండా అధికారులు బాధ్యత తీసుకోవాలని చెప్పారు.ధాన్యం కొనుగోలు జరిగిన 24 గంటల్లో రైతులకు నగదు చెల్లింపులు జరుగుతాయని చెప్పారు.రైతులకు ఎటువంటి సమస్యలు ఉత్పన్నమైన నేరుగా నా దృష్టికి తీసుకురావాలని కోరారు.రాజకీయాలుకు అతీతంగా కొనుగోళ్లు జరగాలన్నారు.



ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ ఎ. డి ఎల్ విజయ.ఏఓ కిరణ్ కుమార్,కోప్పలవేలమ కార్పొరేసన్ డైరక్టర్ మాకిరెడ్డి లక్ష్మీ, మాజీ జెడిపీటీసీ బండారు పెదబాబు,సీఎస్ డిటి మూర్తి,టిడిపి నేతలు పి.స్వామినాయుడు,ధనియాల పైడి రాజు తదితరులు పాల్గొన్నారు.

# ఆయుష్ వైద్యం ఆవశ్యకతపై ప్రజల్లో అవగాహన పెంపొందించాలి: డా. హేమాక్షి

**సీతానగరం,నవంబర్25 మేజర్ న్యూస్:** ఆయుష్ ద్వారా ఆరోగ్య సంరక్షణ మరియు సాధారణ వ్యాదులు,మధుమేహం నియంత్రణ పై ఆశ కార్యకర్తలకు శిక్షణ ఇవ్వడం జరుగుతుందని బూర్జ,ప్రభుత్వ ఆయుర్వేద వైద్యాధికారి డాక్టర్ టి. హేమాక్షి అన్నారు. ఆయుష్ శాఖ కమీషనర్ ఉత్తర్వులు మేరకు షెడ్యూల్ ప్రకారం శిక్షణ ఇస్తున్నామని అన్నారు. ఈ మేరకు సీతానగరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యాధికారి డాక్టర్ పి. పావని ఆధ్వర్యంలో ఆశ కార్యకర్తలకు సోమవారం ఆయుష్ శిక్షణ నిర్వహించారు.ఈ శిక్షణలో డా. హేమాక్షి మాట్లాడుతూ ప్రాచీన ఆయుర్వేద వైద్య విధానం ద్వారా అనేక దీర్ఘకాలిక రుగ్మతలను తగ్గించవచ్చుని, ఇందుకు అనేక ఆయుర్వేద ఔషదాలు ఉన్నాయని వివరిస్తూ ఆహారపు అలవాట్లు, జీవన విధానాలను కూడా ఇందుకు అనుగుణంగా మార్చుకోవడం ద్వారా అనేక రుగ్మతలను దూరంగా ఉంచవచ్చుని, రోగనిరోధక శక్తి బలపడుతుందని . ప్రస్తుత మానవ జీవన విధానంలో మధుమేహం ప్రధాన సమస్యగా ఉందని ఇటువంటి దీర్ఘకాలిక రోగాలకు ఆయుర్వేద వైద్యం ఎంతో ఉపశమనం కలిగిస్తుందని . ఆయుర్వేద ఔషద గుణాలున్న మొక్కలపై అవగాహన కల్పిస్తూ,ప్రాణాయా మం,యోగా పద్ధతులను వివరించారు. శిక్షణకు సంబంధించి ఆయుష్ శాఖ పంపిణీ చేసిన పుస్తకాలు,బ్రోచర్లను వైద్యాధికారి ద్వారా ఆశ లకు అందజేశారు. ఆశ కార్యకర్తల ద్వారా క్షేత్ర స్థాయిలో ఆయుష్ వైద్య విధానంపై,ఆయుర్వేదం యొక్క ఆవశ్యకతపై ప్రజల్లో అవగాహన పెంపొందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్స్ సత్యవతి,భవాని,శర్మ,వైద్య సిబ్బంది తదితరులు ఉన్నారు.







# ప్రజా సమస్యల పరిష్కార వేదికకు మూడు ఫిర్యాదులు

**సీతానగరం, నవంబర్ 25 , మేజర్ న్యూస్ :-**పార్వతీపురం జిల్లా కలెక్టర్ ఆదేశాలతో మండల పరిషత్ కార్యాలయంలో సోమవారం నాడు ఏర్పాటుచేసిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక కు మూడు ఫిర్యాదులు అందాయని ఎంపీడీవో పి త్రివిక్రమ రావు తెలిపారు. ఈ మేరకు రామవరం గ్రామానికి చెందిన రెడ్ తవిటి నాయుడు గతంలో ఉపాధి హామీ పథకంలో చేసిన పనులకు బకాయి అమౌంటు ఇంకా చెల్లించలేదని అన్ని తక్షణమే చెల్లించాలని కోరుతూ ఒకే ఆయన రెండు అంశాలకు కూడిన దరఖాస్తులు చేసుకున్నారు. బక్కు పేట నుంచి గ్రీన్ అంబాసిడర్ లో తమకు రావాల్సిన బకాయలు ఇప్పటివరకు చెల్లించలేదని తక్షణం చెల్లించాలని మరో దరఖాస్తు ప్రజా సమస్యల పరిష్కార వేదికలో ఎంపీడీవోకు వినతి పత్రం అందజేశారు. వచ్చిన దరఖాస్తులను ఆన్లైన్లో నమోదు చేసి సంబంధిత అధికారులకు పంపించమని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారులు. మండల స్థాయి అధికారులు పలు గ్రామాల కార్యదర్శులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.




# సీతమ్మ చెరువు ఆక్రమణపై సమగ్ర దర్యాప్తు చేయాలి

**నెల్లిమర్ల, నవంబరు 25, మేజర్ న్యూస్:** మండలంలోని కొండవెలగాడ సీతమ్మ చెరువు ఆక్రమణపై సమగ్ర దర్యాప్తు చేయాలని జైబీమ్ రావు భారత్ పార్టీ జిల్లా అధ్యక్షులు టొంపల నరసయ్య కోరారు. ఈ మేరకు నెల్లిమర్ల తహశీల్దార్ సుదర్శన రావు సోమవారం వినతిపత్రం అందించారు. సీతమ్మ చెరువు గర్భం ఆనుకుని కొన్ని రియల్ ఎస్టేట్ సంస్థలు కొంతమేర భూమి ఆక్రమించి వెంచర్ వేశారని ఫిర్యాదులో పేర్కొన్నారు. ఇందులో మిత్ర రియల్ ఎస్టేట్ సంస్థ సీతమ్మ చెరువు, రోళ్లవాకకు వెళ్లే రహదారిని ఆక్రమించిందని చెప్పారు. ఆ రియల్ ఎస్టేట్ సంస్థ 29.40 ఎకరాలు భూమిని కొనుగోలు చేసినట్లు రికార్డుల్లో చూపిస్తుందన్నారు. కాని సర్వే నెంబరు 261-4లో 62 సెంట్లు, 262-5లో 2.88 ఎకరాల మెట్ట భూమి, సర్వేనెంబరు 2-62-1లో 30 సెంట్లు పట్టదారు రికార్డుల్లో నమోదైందని ఈ మూడు సర్వే నెంబర్లలో మెట్ట భూమి రియల్ ఎస్టేట్ సంస్థకు ఎలా వచ్చిందని చెప్పారు. కొనుగోలు చేస్తే పట్టదారుగా ఎలా నమోదు అవుతుందని తెలిపారు.59 ఎకరాలు ఉన్న సీతమ్మ చెరువులో 9 ఎకరాలు కబ్జా చేసినట్లు తెలుస్తోందన్నారు. దీనిపై సమగ్ర దర్యాప్తు చేపట్టి ఆక్రమణ దారులపై చర్యలు తీసుకోవాలని కోరారు. ఫిర్యాదు ఇచ్చిన వారిలో జైబీమ్ రావు భారత్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి ఎం వెంకట నాయుడు, నాయకులు పి.జ్యోతి, కనిగిరి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.



# మహిళా ఇన్‌స్పెక్టర్‌ను దూషించిన ఏసీపీ

ఏసీపీకి చూపించారు. దీంతో ఆయన అంతెత్తున లేచి 'ఇందులో నీ ఇంట్రెస్ట్' ఏమిటంటూ ప్రశ్నించారు. ప్రతిదీ నా వద్దకు తెచ్చేయడమేనా..మీరు చూడక్కర్లేదా అంటూ ఫిర్యాదీల ముందే గదమాయించారు. 'గెటవుట్, గెటవుట్ ఫ్రమ్ మై రూం' అంటూ హెచ్చరించారు. దీంతో అంతా బయటకు వచ్చేయాల్సి వచ్చింది. బయట ఆవరణలో ఫిర్యాదీలు సైతం అమ్మా..మీ పరిస్థితే అలా ఉంటే..మాబోటి వాళ్లం ఏమైపోవాలనుకుంటూ అక్కడి నుంచి వచ్చేశారు.

**ఎంత వరకు సబబు?..** తాను ఫిర్యాదీలతో మాట్లాడాక ఎఫ్ఐఆర్ కావాలంటేనే మీ వద్దకు వచ్చానని, నన్ను గెటువట్ అనడం ఎంత వరకు సబబంటూ ఉమెన్ సీఐ..అక్కడి ఏసీపీని ప్రశ్నించారు. రిసెప్షన్ స్టాఫ్ పత్రాల్ని తీసుకువస్తే..కేసు ఎవరు మాట్లాడారో వాళ్లనే రమ్మంటారు కదా అందుకే నేనొచ్చానని సీఐ ఎంత చెబుతున్నా ఏసీపీ వినలేదు. దీంతో ఆమె నేరుగా తనకు జరిగిన అవమానాన్ని నగర పోలీస్ కమిషనర్ దృష్టికి తీసుకు వెళ్లేందుకు బయటకు వచ్చేశారు. ఈ క్రమంలో మరో ఉమెన్ ఇన్‌స్పెక్టర్ ఫోన్ నుంచి బాధిత సీఐకి ఏసీపీ ఫోన్ చేసి తప్పయిపోయింది, ఏమీ అనుకోవద్దంటూ ఏసీపీ బతిమాలినా బాధిత సీఐ వినలేదు. నగర పోలీస్ కమిషనర్ డాక్టర్ శంకబ్రత బగ్చీ వద్ద తనకు జరిగిన అన్యాయం చెప్పుకోగా..గతంలోనూ చాలా మంది ఇలాగే అవమాన పడ్డారని, అందరూ కలిసి ఫిర్యాదిస్తే దానిని నేరుగా డీజీపీ కార్యాలయానికి పంపిస్తానని సీపీ అభయమివ్వడంతో వారంతా లిఖిత పూర్వకంగా ఫిర్యాదిచ్చినట్టు తెలిసింది. ఆ తర్వాత సాక్ష్యాత్తూ సీపీయే సదరు ఏసీపీకి ఫోన్ చేసి గతంలోనూ నీపై పలు ఫిర్యాదులొచ్చాయని, పరిస్థితి బాలేదని, ఎందుకు యాక్షన్ తీసుకోకూడదో చెప్పాలంటూ ఆదేశించగా, సిబ్బంది అంతా 30శాతం అదనంగా జీతం తీసుకుంటున్నా ఎవరూ సరిగా వర్క్ చేయడం లేదని, పని చేయమంటే కోపాలని, అందుకే తనపై అలా ఫిర్యాదులిస్తున్నారంటూ ఏసీపీ చెప్పుకొన్నట్టు తెలిసింది.

**అప్పుడూ అంతే..** సదరు ఏసీపీ బాధల్ని సిబ్బంది భరించలేకపోతున్నారు. కోర్టు హాలులోనే ఓ కానిస్టేబుల్‌పై సదరు ఏసీపీ రుబాబు చేయగా కొన్నాళ్ల పాటు ఇంటి నుంచి ఆ పీసీ వెళ్లిపోయాడు. మరో మహిళా ఏఎస్ఐ..స్టేషన్ అంతర్గత వాట్సాప్‌ల్లో ఏసీపీ తీరును దుయ్యబడుతూ మెసేజీలు పెట్టారు. డబ్బుల కోసం కూడా వేధిస్తున్నారంటూ మరికొంత సిబ్బంది ఆరోపిస్తున్నారు. మహిళలని కూడా చూడకుండా బాధితుల ముందే అరుస్తుండడంతో ఇటీవల ఓ మహిళా పీసీ కూడా సీపీకి ఫిర్యాదు చేశారు. తాజాగా సాక్ష్యాత్తూ ఓ మహిళా ఇన్‌స్పెక్టర్ తనకు జరిగిన అన్యాయంపై సీపీకి ఫిర్యాదు చేయడం నగర పోలీస్ శాఖలో చర్చనీయాంశంగా మారింది.

## లింగ ఆధారిత వివక్షకు వ్యతిరేకంగా

# అవగాహనా కార్యక్రమాలు

(మొదటి పేజీ తరువాయి)

అందించడానికి కృషి చేస్తామని , పౌష్టికాహారం అందించి, రక్త హీనతకు గురి కాకుండా చూస్తామని, స్త్రీలకు సాంకేతిక విద్య, నైపుణ్యాలను నేర్చుకునేందుకు మద్దతు నిస్తామని, సామాజికంగా, ఆర్థికంగా, రాజకీయంగా సాధికారతను పొందడానికి కృషి చేస్తామని ప్రతిజ్ఞ చేయించారు. జిల్లాలో ఈ నెల 25 నుండి డిసెంబర్ 23 వరకు పలు ప్రచార కార్యక్రమాలు నిర్వహించనున్నామని, ఈ అవగాహనా కార్యక్రమాల్లో మొదటి వారం ఆడపిల్ల విద్య పై, రెండవ వారం బాలికల రక్షణ పై, 3 వ వారం బాల్య వివాహాల పై , 4 వ వారం గృహ హింస పై ప్రత్యేక అవగాహనా కార్యక్రమాలను నిర్వహించడం, చట్టాల పై అవగాహన కలిగించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమాలలో లైన్ డిపార్టుమెంటు అధికారులంతా భాగస్వామ్యులై జయప్రదం గావించాలని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమం లో జే.సి. సేతు మాధవన్, డి.ఆర్.ఓ శ్రీనివాస మూర్తి , డి.ఆర్ .డి.ఏ పి.డి కళ్యాణ చక్రవర్తి, మహిళా అధికారులు, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# రైతులకు ఇబ్బందులు లేకుండా ధాన్యం కొనుగోలు కేంద్రాలు

ఇతర అధికారులు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. జిల్లా కలెక్టర్ ఏ శ్యామ్ ప్రసాద్ మాట్లాడుతూ జిల్లాలో 2.20 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేయుటకు అన్ని ఏర్పాట్లు చేశామన్నారు. ఈ కార్యక్రమంలో పౌర సరఫరాల సంస్థ జిల్లా మేనేజర్ శ్రీనివాస రావు, జిల్లా వ్యవసాయ అధికారి కె రాబర్ట్ పాల్, మాజీ శాసనసభ్యులు బంజ్ దేవ్ తదితరులు పాల్గొన్నారు.

# కురుపాం టిడిపిలో ప్రోటోకాల్ కిరికిరి

### - సీనియర్ నేతల్లో అసంతృప్తికి ఆజ్యం- తగిన ప్రాధాన్యత ఇవ్వడం లేదంటూ నాయకుల పెదవి విరుపు

**పార్వతీపురం, నవంబర్ 25, మేజర్‌న్యూస్**

అయినా ఓ మాజీ ఉమ్మడి విజయనగరం జిల్లా పరిషత్ చైర్మన్. కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉండగా విజయనగర రాజకీయ రంగంలో తనదైన ముద్ర వేసుకున్న బలమైన సామాజిక వర్గానికి చెందిన సీనియర్ నేత. అన్నింటికంటే ముఖ్యంగా రాజకీయ కురువృద్ధులు, తెలపండిన నేత శత్రుచర్ల విజయరామరాజుకు అత్యంత నమ్మదగిన నాయకుడు. అలా అని ప్రస్తుతం తెలుగుదేశం పార్టీలో కూడా రాష్ట్రస్థాయి పదవి కలిగిన నేత. ఆయన్ని ఉద్దేశపూర్వకంగా ఇటీవల చేపడుతున్న కృప నియోజకవర్గ పార్టీ సమావేశాల్లో చిన్నచూపు చూస్తూ తగిన గుర్తింపు ఇవ్వకపోగా ఆయన పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుండడం ఆయన్ని బాధించింది. విషయం పార్టీ పెద్దలు దృష్టిలో ఉన్నప్పటికీ ఉపశమన పలుకులు రాకపోవడంతో ఆ పెద్దలే వెనుక ఉండి అంతా జరిపిస్తున్నారో నన్న అనుమానాలు ఇటు ఆయనతోపాటు పార్టీ క్యాడర్లో మొదలయ్యాయి. అందుకు వేదికగా ఇటీవల ఎమ్మెల్యే తోయక జగదీశ్వరి నకు విప్ పదవిని ఇచ్చి గౌరవించిన విషయం తెలిసిందే. పదవి పొందిన తర్వాత మొదటిసారి నియోజకవర్గానికి వచ్చిన ఆమెను కురుపం కోర్టులో పార్టీ కార్డు సన్మాన కార్యక్రమం చేపట్టింది. ఈ సందర్భంగా వేదిక పైకి సభ పెద్దలను ఆహ్వానించే క్రమంలో మాజీ ఏఎంసీ చైర్మన్ కోలా రంజిత్ కుమార్ సాధారణ నాయకులను పిలిచిన తర్వాత మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ గొల్లపల్లి సుదర్శన్రావును చివరివలసలో పిలవడంతో అవాక్కయ్యారు. విషయం గ్రహించిన పెద్దలు ఎమ్మెల్యే జగదీశ్వరి, రాష్ట్ర పార్టీ నాయకులు వీరేష్ దేవ్ తదితరులు సముదాయించకపోవడంతో కార్యకర్తల్లో చర్చకి దారితీసింది. కావాలని ఒక వర్గానికి నియోజకవర్గ పార్టీలో అనగదొక్కే ప్రయత్నం జరుగుతుందని అందులో భాగంగానే వారి పట్ల నిర్లక్ష్యం వహిస్తూ వస్తున్నారని ఎన్నికల వరకు కర్త కర్మ క్రియ అంటూ నెత్తిన పెట్టుకొని మోసిన నాయకగను తరువాత ఏరు దాటాక తెప్ప తగలేసే మాదిరి పక్కన పెడుతున్నారని కార్యకర్తలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా పార్టీ పరువు పోకుండా ఉండాలంటే నాయకులు అందరి పట్ల సమాన గౌరవం అందిస్తూ ప్రాధాన్యత ఇవ్వాలని లేని పక్షంలో చిలికి చిలికి గాలి వాన అయ్యే పరిస్థితి తప్పదని అంటున్నారు. మరి నాయకత్వం ఏ విధంగా ముందుకు పోయి కాయకల్ప చికిత్స చేస్తుందో లేక నిర్లక్ష్య ధోరణిని కొనసాగిస్తూ ఉంటుందో వేచి చూడాల్సిందే.

# రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాల్సిన బాధ్యత అధికారులపై ఉంది

### - ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభించిన ఎమ్మెల్యే శ్రీ బేబీనాయన



**బొబ్బిలిరూరల్, నవంబర్ 25, మేజర్‌న్యూస్**

రైతులు తమ ధాన్యాన్ని అమ్ముకునేందుకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాల్సిన బాధ్యత అధికారులపై ఉందని ఎమ్మెల్యే ఆర్ వి ఎస్ కె కె రంగారావు (బేబినాయన) తెలిపారు. ఈ మేరకు సోమవారం బొబ్బిలి మండలం గోపాలరాయుడుపేట గ్రామంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఎమ్మెల్యే శ్రీ ఆర్.వీ.ఎస్.కే.కే.రంగారావు (బేబీ నాయన) ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రైతులు ఇబ్బంది పడకుండా ఉండేందుకు ఈ కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నామని అలాగే రైతుల ఖాతాల్లో డబ్బులు త్వరితగతిన జమ చేస్తామని తెలిపారు. పల్లెల అభివృద్ధికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని రైతులకు తాము ఎప్పుడు అండగా ఉంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర కార్యనిర్వహణ కార్యదర్శి అల్లాడ భాస్కరరావు, బొబ్బిలి మండల టీడీపీ అధ్యక్షులు వాసిరెడ్డి సత్యనారాయణ, గోపాలరాయుడుపేట సర్పంచ్ ప్రతినిధి రెడ్డి మోహన్, వెలగవలస సర్పంచ్ తమ్మిరెడ్డి సత్యంనాయుడు, దిబ్బగుడి వలస ఎంపిటీసీ వెన్నెల నాగరాజు, బొడ్డవలస ఎంపిటీసీ ప్రతినిధి కునుకు శివ, సీతయ్యపేట మాజీ సర్పంచ్ భాస్కరరావు, మాజీ ప్రెసిడెంట్ చుక్క రమణ, టీడీపీ నాయకులు నాగిరెడ్డి రాము, అల్లు కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

# సెక్రటరీ పై గ్రీవెన్స్‌లో కలెక్టర్‌కు ఫిర్యాదు

**రణస్థలం, నవంబర్ 25, మేజర్‌న్యూస్**

సోమవారం శ్రీకాకుళం జిల్లా పరిషత్ కార్యాలయంలో జరిగిన గ్రీవెన్స్ సెల్( ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక) నందు లావేరు మండలం, లావేరు గ్రామ సెక్రటరీపై అదే గ్రామానికి చెందిన నడుపూరు గురుమూర్తి మరియు అన్నదమ్ములు ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. ఆస్తి పంపకాలు జరగకుండానే తమ ఉమ్మడి ఇంటికి అన్నదమ్ములలో ఆఖరివాడికి గత అక్టోబర్ నెలలో ఆ గ్రామ సెక్రెటరీ ఇంటి పన్ను రసీదు ఇచ్చి కరెంటు మీటర్ పెట్టుకోవడానికినో అబ్జెక్షన్ సర్టిఫికెట్ ను ఇచ్చారని దాని వల్ల అన్నదమ్ముల మధ్య తగాదాలు జరిగి పోలీస్ స్టేషన్ చుట్టూ తిరగడానికి కారణమయ్యారని, సెక్రటరీ పై తగు చర్యలు తీసుకోవాలని గ్రీవెన్స్ సెల్‌లో ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నారు. నడుపూరు గురుమూర్తి,అన్నదమ్ములు ముం దుగానే సెక్రటరీని కలిసి తమ అన్నదమ్ముల్లో ఏ ఒక్కరికీ వారి అంగీకారం లేనిదే ఇంటి పన్ను రసీదులు ఇవ్వవద్దని సెక్రట రికి చెప్పినప్పటికీ తమ ఫిర్యాదును పట్టించుకోకుండా, కరెంటు మీటర్ కి ఎన్ ఓ సి ఇచ్చారని, ఫోన్ చేస్తే సమాధానం ఇవ్వట్లే దని ఫిర్యాదులో పేర్కొన్నట్లు తెలిపారు. తమ చిన్న తమ్ముడికి ఇచ్చిన ఇంటి పన్ను రద్దు చేసి కరెంటు మీటర్ను కూడా రద్దు చేయవలసిందిగా గ్రీవెన్స్ సెల్‌లో కలెక్టర్కు ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. దీనిపై కలెక్టర్ స్పందించినట్లు, సెక్రటరీ పై విచారణ నిమిత్తం సంబంధిత అధికారులకు ఆదేశించినట్లు రసీదు ఇచ్చారని నడుపూరు గురుమూర్తి, కుటుంబ సభ్యులు తెలిపారు.

# ఐటీడీఏ గ్రీవెన్స్‌కు 58 వినతులు

### - ఏ పీఓ చిన్న బాబు



**సీతంపేట, నవంబర్ 25, మేజర్‌న్యూస్**

సీతంపేట ఐటిడిఏ అసిస్టెంట్ ప్రాజెక్ట్ అధికారి జి చిన్నబాబు ఆధ్వర్యంలో సీతంపేట ఐటిడిఏలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఐటిడిఏ పరిధిలోని గిరిజన ప్రజలు తమ సమస్యలపైవినతిపత్రాలనుసమర్పించారు.భామిని మండలం దిమ్మిడిజోల గ్రామానికి చెందిన కాగితాపల్లి రామ్మూర్తి తమ పొలానికి విద్యుత్ సౌకర్యం కల్పించాలని వినతిపత్రం సమర్పించారు. సీతంపేట మండలం చిన్నబగ్గ కాలనీకి చెందిన ఎన్.శంకర్రావు కిరాణా షాప్ లోను మంజూరు చేయాలనివినతిపత్రంసమర్పించారు.బూర్జమానుగూడ గ్రామస్తులు అడ్డంగి రెవెన్యూ పరిధిలో గల కొండపోడు భూములకు డీకేటి పట్టాలు ఇప్పించాలని వినతిపత్రం సమర్పించారు. పాతపట్నం మండలం మెట్టుపేట గ్రామానికి చెందిన తోట షణ్ముఖరావు తాను అనారోగ్యం బారిన పడినందున తనకు ఆర్థిక సహాయం చేయాలని వినతిపత్రం సమర్పించారు.భామిని మండలం బిల్లమడ గ్రామానికి చెందిన పసుపురెడ్డి కవిత ఆశావర్కర్ ఉద్యోగం ఇప్పించాలని వినతిపత్రం సమర్పించారు.పాలిష్ కోట గ్రామానికి చెందిన బిడ్డిక స్వప్న పవర్ టిల్లర్ మంజూరు చేయాలని వినతిపత్రం సమర్పించారు.పత్తిగూడ గ్రామానికి చెందిన సన్యాసి మేకల లోన్ మంజూరు చేయాలని వినతిపత్రం సమర్పించారు.రేగులగూడ గ్రామానికి చెందిన సవర వెంకటేష్ ట్రాక్టర్ లోన్ మంజూరు చేయాలని వినతిపత్రం సమర్పించారు. బూర్జ మండలం బొడ్లపాడు గ్రామానికి చెందిన నిమ్మక వెంకటరావు తమ గ్రామానికి కమ్యూనిటీ హాల్ మంజూరు చేయాలని వినతి పత్రం సమర్పించారు. సీతంపేట మండలం రోలుగుడ్డి గ్రామానికి చెందిన కుండంగి త్రినాధరావు తమ గ్రామానికి అంగన్వాడి కేంద్రం మంజూరు చేయాలనివినతిపత్రంసమర్పించారు.జలుబుగూడ గ్రామానికి చెందిన సుమలత కుట్టు మిషన్ ఇప్పించాలని వినతిపత్రం సమర్పించారు. కారిగూడ గ్రామానికి చెందిన ఆరిక సన్యాసి సిసి రోడ్డుకు రక్షణగోడ నిర్మించాలని వినతి పత్రం సమర్పించారు.జల్లార గ్రామానికి చెందిన మండంగి దిబ్బయ్య తమ గ్రామంలో వీధి రోడ్లు మంజూరు చేయాలని వినతి పత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో ఈఈ రమాదేవి, డిడి అన్నదొర పిహెచ్ఓ గణేష్, వెలుగు ఏపీడి సన్యాసిరావు, డిప్యూటీ డిఈఓ నారాయుడు, ఇతర అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# డిబేట్, వ్యాసరచన పోటీలలో జిల్లా స్థాయిలో ప్రథమ స్థానంలో శ్రీ నారాయణ స్కూల్ విద్యార్థులు




**రణస్థలం, నవంబర్ 25, మేజర్‌న్యూస్**

జాతీయ రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా నిర్వహించిన పోటీలలో శ్రీ నారాయణ విద్యార్థులు రాష్ట్ర స్థాయికి ఎంపికయ్యారు ఈనెల 23వ తేదీన శ్రీకాకుళం జిల్లా విద్యాశాఖ వారి ఆధ్వర్యంలో జాతీయ రాజ్యాంగ దినోత్సవ సందర్భంగా గవర్నమెంట్ గర్ల్స్ హై స్కూల్ శ్రీకాకుళం నందు జిల్లా స్థాయిలో నిర్వహించిన డిబేటింగ్ , వ్యాసరచనపోటీలు నిర్వహించారు. ఈ పోటీలలో కోష్ట శ్రీ నారాయణస్కూల్ విద్యార్థులు డిబేటింగ్ కాంపిటీషన్లో పైడి తనుజ,( 7వ తరగతి ) జిల్లా స్థాయిలో ప్రథమ స్థానం కైవసం చేసుకున్నారు. వ్యాసరచన పోటీలో బొంగు జ్యోతిక, (8వ తరగతి) -జిల్లా స్థాయిలో ప్రథమ స్థానం కైవసం చేసుకున్నారు. జిల్లాస్థాయిలో అద్భుత ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయికి ఎంపికైన విద్యార్థులను మండల విద్యాశాఖ అధికార్లు ఎ.త్రినాధ రావు మరియు లావణ్య అభినందనలు తెలియజేశారు. జిల్లాస్థాయిలో ప్రథమ స్థానంలో నిలిచి శ్రీ నారాయణ స్కూల్ కీర్తిని దశదిశల విస్తరింపజేసిన మా విద్యార్థి ఆణిముత్యాలకు నారాయణ స్కూల్ మేనేజింగ్ డైరెక్టర్ కెల్ల మంజు భార్గవి , కరస్పాండెంట్ కె. గోవింద , ప్రిన్సిపల్ గౌరి నాయుడు, ఉపాధ్యాయ సిబ్బంది అభినందనలు తెలిపారు.

# నగర పంచాయితీ కార్యాలయంలో ప్రజా సమస్యల పరిస్కార వేదిక

**పాలకొండ, నవంబర్ 25, మేజర్‌న్యూస్**




పార్వతీపురం మన్యం జిల్లా కలెక్టర్ శ్యాంప్రసాద్ ఆదేశాల మేరకు సోమవారం పాలకొండ నగర పంచాయతీ కార్యాలయ ప్రాంగణంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ సామంచి సర్వేశ్వరరావు గారు మరియు మేనేజర్ తుమ్మి జయరాం ప్రజల వద్ద నుండి గ్రీవెన్స్ స్వీకరించారు. కార్యక్రమంలో కమిషనర్ వారు మాట్లాడుతూ పట్టణ ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాల్సిందిగా విజ్ఞప్తి చేసారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాలకొండ నగర పంచాయితీ పాలకవర్గ సభ్యుల ఆదేశాల మేరకు పట్టణంలో అవసరమైన పలు చోట్ల క్రొత్త వీధి దీపాలు ఏర్పాటు చేయడమైనది. అదేవిధంగా వారి ఆదేశాలమేరకు పట్టణం లో క్రొత్త బోర్ వెల్స్ వేయడం మరియు బోర్ల మరమ్మత్తులు చేయడం జరిగిందని అదేవిధంగా పట్టణంలో సమస్యలను పాలకమండలి సూచనలు మేరకు ఎప్పటికప్పుడు పరిష్కరించడము జరుగుతున్నదని కమీషనర్ సామంచి సర్వేశ్వరరావు తెలియజేశారు.

# పబ్లిక్ గ్రీవెన్స్‌కు ఒక వినతి



**బాడంగి, నవంబర్ 25, మేజర్‌న్యూస్**

బాడంగి మండల ప్రజా పరిషత్తు కార్యాలయంలో సోమవారం ఎంపీడీవో ఎస్ రామకృష్ణ ఆధ్వర్యంలో ప్రజల వినతలు స్వీకరణ మరియు పరిష్కార కార్యక్రమమును నిర్వహించారు మండల స్థాయిలో నిర్వహించే ప్రజా వినతులు పరిష్కార వేదికలో ఎంపీడీవో ఎస్ రామకృష్ణ, తహసిల్దార్ కే సుధాకర్, తదితరులతో కూడిన మండల స్థాయి సమన్వయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు బాడంగి గ్రామ పంచాయతీలో సుబ్బరాజు తోట నుండి రైల్వే గేట్ వరకు రెండు సంవత్సరాల క్రితం ఎంజిఎన్ఆర్ఇజిఎస్ పథకం ద్వారా మట్టి రోడ్డు నిర్మాణానికి అధికారులు ఆమోదం తెలిపారని అమలు చేశారు కానీ ఆ పనిఇంతవరకు నిర్మాణ పనులు చేపట్టలేదని నిర్మాణ పనులు చేపట్టాలని బాడంగి గ్రామానికి చెందిన అంబటి గణపతి గ్రీవెన్స్‌లో ఒక వినతి వినతి పత్రం అందించారు దానిని పరిశీలించగా ఏదైతే రహదారి నిర్మించాలని అనుకున్నారో రోడ్డు బౌండరీస్ తెలియకపోవడం వలన ఆ గ్రీవెన్స్ వినతి పత్రాన్ని తాసిల్దారు కు బదిలీ చేశారు దీనిని పరిశీలించి సర్వేర్ ద్వారా సర్వే జరిపించి బౌండరీస్ తెలియపరచినట్లయితే ఖచ్చితంగా పని ప్రారంభించడానికి అవకాశం ఉంటుందని ఫిర్యాదుదారునికి తెలియపరిచారు

# మలుపులు ప్రమాదానికి పిలుపులు

**సరుబుజ్జిలి, నవంబర్ 25, మేజర్‌న్యూస్**

సరుబుజ్జిలి మండలం మూలసవలాపురం నుంచి ఎరగం రహదారిలో సుబ్బపేట సమీపంలో ఉన్న మలుపు ప్రమాదకరంగా మారుతుంది. ఈ మలుపుల వలన ఎదురుగా వచ్చే వాహనాలు కనిపించకపోవడంతో తరచూ పలు ప్రమాదాలు జరుగుతున్నాయని వాహనదారులు వాపోతున్నారు. మలుపుల వద్ద ఎలాంటి ప్రమాద హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయకపోవడంతో రాత్రివేళ ప్రమాదా లకు నిలయంగా మారుతున్నాయని పలు గ్రామాల ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మలుపుల వద్ద ఉన్న జంగిల్ క్లియరెన్స్ చేస్తే ప్రమాదాలను కొంత వరకు నివారించవచ్చునని చెబుతున్నారు.ఆర్ అండ్ బి శాఖ అధికారులు స్పందించి మలుపుల వద్ద హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయాలనివాహనదారులు కోరుతున్నారు.

# మందలమ్మ తల్లి ఆలయంలో హుండీ చోరీ

**సరుబుజ్జిలి, నవంబర్ 25, మేజర్‌న్యూస్**



సరుబుజ్జిలి మండలం పురుషోత్తపురం గ్రామంలో గల మందలమ్మ తల్లి ఆలయంలో ఆదివారం అర్ధరాత్రి గుర్తు తెలియని దొంగలు హుండీని చోరీ చేశారు. ఆలయంలో ఉన్న కరెంటును నిలుపుదల చేసి, సీసీ కెమెరాలను ధ్వంసం చేసి హుండీను పగల కొట్టి అందులోని నగదును దోచుకున్నారు. ధ్వంసం చేసిన సీసీ కెమెరాలను సమీప పొదల్లోకి విసిరి వేసి, ట్యూబ్ లైట్లను ఆలయంలో చిందరవందరగా పడేశారు.బీరువాను కూడా పగల కొట్టి ధ్వంసం చేశారు. మందలమ్మ తల్లి ఆలయం పక్కనే ఉన్న మరో సంతోషిమాత ఆలయం ద్వారం తలుపులకు ఉన్న తాళం విరగొట్టి అందులో ఉన్న హుండీని కూడా పగల గొట్టి దోచుకుపోయారు.దొంగలు చేసిన విధ్వంసానికి భక్తులు మండిపడుతున్నారు. దొంగలు ఇలానే బీభత్సం సృష్టిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

# ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యం

### – శ్రీకాకుళం ఎమ్మెల్యే గొండు శంకర్- విశాఖ ఏ కాలనీ ఎమ్మెల్యే కార్యాలయంలో ప్రజల నుంచి వినతులు స్వీకరణ



**శ్రీకాకుళం, నవంబర్ 25, మేజర్‌న్యూస్**

ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యమని శ్రీకాకుళం ఎమ్మెల్యే గొండు శంకర్ అన్నారు. నగరంలోని విశాఖ ఏ కాలనీలో ఉన్న ఎమ్మెల్యే కార్యాలయంలో సోమవారం హాజరై ప్రజల నుంచి వినతులను స్వీకరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శంకర్ మాట్లాడుతూ ప్రజల నుంచి పింఛన్లు, గృహాల కోసం, డ్రైన్లు, రోడ్ల నిర్మాణం కోసం వినతులు పెద్ద ఎత్తున అందుతున్నా యన్నారు. గత ప్రభుత్వంలో కనీస మౌలిక సదుపాయాలు కూడా కల్పించకపోవడంతో డివిజన్ లలో ఎక్కడి సమస్యలు అక్కడే పేరుకు పోయాయన్నారు. ప్రజలకు సకాలంలో తాగునీరు అందే పరిస్థితి కూడా గతంలో ఉండేది కాదని చెప్పారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ప్రజల నుంచి సమస్యలపై వినతుల స్వీకరించడం జరుగుతుందని త్వరలోనే వీటి పరిష్కారానికి పూర్తిస్థాయిలో చర్యలు చేపడతామని వివరించారు. మహిళల నుంచి అధిక సంఖ్యలో వినతులు అందుతున్నాయన్నారు. టిడిపి నాయకులు, కార్యకర్తలు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# పార్వతీ సహిత కైలాశీశ్వరస్వామికి ఎమ్మెల్యే గొండు శంకర్ దంపతులు ప్రత్యేక పూజలు

### - ఆలయానికి పోటెత్తిన భక్తులు



**శ్రీకాకుళం, నవంబర్ 25, మేజర్‌న్యూస్**

కిష్టప్పపేట గ్రామంలో వెలసిన పార్వతి కైలేశ్వర ఆలయంలో కార్తీక మాసం చివరి సోమవారం కావడ ంతో ఎమ్మెల్యే గొండు శంకర్, స్వాతి దంపతులు స్వామి వారికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు, యాగం సోమవారం నిర్వహించారు.ఎమ్మెల్యే శంకర్ మాట్లాడుతూ శివ పార్వతులే ఆది దంపతులని, కార్తీకమాసంలో వారిని భక్తి శ్రద్ధలతో కొలిచిన వారికి సకల శుభాలు కలుతాయని చెప్పారు. నియోజకవర్గ ప్రజలకు మంచి జరగాలని ఆకాంక్షిస్తూ పూజా కార్యక్రమాలు నిర్వహించినట్టు ఎమ్మెల్యే పేర్కొన్నారు. త్రిమూర్తులలో గాని, మిగిలిన దేవతామూర్తులలో ఆ సదాశివుడు అత్యంత సాధారణ భోళాశంకరుడుగా ప్రసిద్ధి గాంచాడని ఎమ్మెల్యే వివరించారు. పార్వతీ సహిత కైలాశీశ్వరస్వామి ఎంతో మహిమ కలిగిన వారిని ఆయనను నిష్టగా, నిష్కళమైన మనసుతో పూజించిన వారి కోర్కెలు తప్పకుండా తీరుస్తాయని చెప్పారు. ఈ ఆలయానికి రూరల్ మండలంతో పాటు, శ్రీకాకుళం నగరం నుంచి వేలాదిగా భక్తులు చేరుకొని శ్రీ పార్వతీ కైలాశీశ్వర స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నారని ఆలయ అర్చకులు వివరించారు.

# జండర్ ఆధారిత హింస క్షమించరాని నేరం

### -మహిళలుపై హింసకు పాల్పడితే చర్యలు: నరసన్నపేట శాసనసభ్యులు బగ్గు రమణమూర్తి

**పోలాకి, నవంబర్ 25, మేజర్‌న్యూస్**




మహిళలుపై హింసకు పాల్పడితే చర్యలు తీసుకుంటామని నరసన్నపేట శాసనసభ్యులు బగ్గు రమణమూర్తి అన్నారు.అంతర్జాతీయ స్త్రీ హింస నిరోధక దినోత్సవం" సందర్భంగా పోలాకి ప్రభుత్వం జూనియర్ కళాశాల నుండి తాశీహల్దార్ కార్యాలయం వరకు నిర్వహించిన ర్యాలీని ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంతర్జాతీయ స్త్రీ హింస నిరోధక కార్యక్రమాలు నెల రోజుల పాటు నిర్వహిస్తామన్నారు. ఈ కార్యక్రమంపై మహిళల్లో అవగాహన కల్పిస్తామని పేర్కొన్నారు. వైద్య ఆరోగ్య శాఖ, మహిళా స్త్రీ శిశు సంక్షేమ శాఖ, డిఆర్డిఎ శాఖల సమన్వయంతో ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు చెప్పారు. మహిళలకు సంబంధించి న్యాయ కేంద్రాలు ఉన్నాయని, మహిళా స్త్రీ శిశు సంక్షేమ శాఖ నుండి జిజిహెచ్ లో ఒన్ స్టాప్ సెంటర్ ఉందని మహిళలకు సంబంధించి కుటుంబ సమస్యలు ఉంటే న్యాయ సహాయం కోసం ఒన్ స్టాప్ సెంటర్ ను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఒన్ స్టాప్ సెంటర్లు మహిళలు కోసం ప్రతీ చోటా ఉన్నట్లు చెప్పారు. ఇవే కాకుండా కౌన్సిలర్లను కూడా ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. కౌన్సిలింగ్ తర్వాత కోర్టులకు వెళ్లి లీగల్ ప్రొసీజర్ ఫాలవ్వడం ఉంటాయన్నారు. మండలాల వారీగా, సిడిపిఓ వారీగ మహిళలకు న్యాయ సహాయం అందించనున్నట్లు పేర్కొన్నారు. ప్రతీ పిహెచ్సీ, సిహెచ్సీలో కౌన్సిలర్లు ఉంటారన్నారు. ఈ ర్యాలీ ద్వారా వైద్య ఆరోగ్య, మహిళా స్త్రీ శిశు సంక్షేమం, డిఆర్డిఎ లతో పాటు సచివాలయ సిబ్బంది మహిళల్లో అవగాహన కల్పిస్తామన్నారు. ఎక్కడైనా మహిళలపై గృహ హింస లేదా పని చేసే స్థలాల్లో హింస జరిగితే స్థానిక, ఇంటర్ డిపార్ట్మెంట్, కలెక్టరేట్ లలో కమిటీలు ఉంటాయని, ఎక్కడైనా మహిళలు పై వేధింపులు జరిగినట్లు ఫిర్యాదు చేస్తే విచారణ చేసి చర్యలు తీసుకుంటామని చెప్పారు.ర్యాలీలో బాల్య వివాహ రహిత భారత దేశం, జెండర్ ఆధారిత హింసకు వ్యతిరేకంగా జాతీయ ప్రచారం, తదితర స్లోగన్లతో ర్యాలీ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఎంపిడీవో మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మిరియాపల్లి వెంకటప్పలనాయుడు మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ భైరి భాస్కరరావు మాజీ సర్పంచ్ లుకలాపు రాంబాబు , అధికారులు, విద్యార్థిని విద్యార్థులు వైద్య ఆరోగ్య శాఖ, మహిళా స్త్రీ శిశు సంక్షేమ శాఖ, డిఆర్డిఎ, సిబ్బంది పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# రోడ్లు భద్రత పెంచాలి... అద్దెవాహనాలు అందుబాటులో ఉండాలి

### – అప్పుడే టూరిస్తుల రాకకు మనోధైర్యం





**సీతంపేట, నవంబర్ 25, మేజర్‌న్యూస్**

చేతులు కాలేక ఆకులు పట్టుకొనే చందంగా ఐటీడి ఏ ఉంది. మన్యం అందాలు తిలికించి కుటుంబ సభ్యులు తో సరదాగా గడిపి సాయంకాలం తిరుగు ప్రయాణం లో ఇంటికి చేరుతామా అన్న ప్రశ్న ప్రస్తుతం టూరిస్ట్ లను వేది స్తున్న సమస్య. గతంలో సున్నపు గెడ్డ జలపాతం సందర్శకులతో కళ కళ లాడేది. సీతంపేట ఆసుపత్రి లో జూనియర్ అసిస్టెంట్ గా పనిస్తున్న ఉద్యోగి జలపాతం క్రిందకు దిగి బురదలో కూరికి పోయి ప్రాణాలు వదిలాడు తదనంతరం ఏనుగులు ఆ ప్రాంతంలో సంచరించడం తో సున్నపు గెడ్డకు టూరిస్థులు రాక తగ్గింది. ఇకపోతే జగత్ పల్లి వ్యూ పాయింట్ కు నాటిపిఓ శివశంకర్ అంకురార్పణ చేశారు. ఐటిడి ఏ పాలక వర్గ సమావేశనికి విచ్చేసిన, పాలక వర్గం సభ్యులు లకు జగత్ పల్లి వ్యూ పాయింట్ వద్ద మధ్యాహ్నం భోజనాలు ఏర్పాట్లు చేశారు. అక్కడా విధి వెక్కిరించినట్టు ముందుగా బందోబస్త్ కు వెళ్లిన ఇరువురు కానిస్టేబుల్సు భోజనాలు ముందు గా సీతంపేట వస్తుండగా టూ వీలర్ అదుపుతప్పి లోయలో పడి ఓ కానిస్టేబుల్ మృతి చెందారు. గత ప్రభుత్వం నిధులు విడుదల చేయక పోవడం తో జగత్ పల్లి జలపాతం పనులు యధా విధి గానేనిలిచి పోయాయి. దాంతోపాటు సీతంపేట రవికల బందను ఎన్ టి ఆర్ అడ్వాంచర్ పార్కు గాతీర్చి దిద్దారు నాటి పీఓ శివశంకర్, మెట్టుగుడ జలపాతం ఆయన హయామ్ లోనే రూపుఁ దిద్దుకుంది.గాల్లో ఎగిరి మన్యం అందాలు తిలకించేందుకు పేరా గ్లైడ్డింగ్ ను, హేంగింగ్ బ్రిడ్జి ఏ ర్పాటు చేశారు. ఓ పర్యాటకుడుఅదుపుతప్పిపార్కుకు(అప్పట్లో )ఎదురుగా నున్న చెట్టుపై ఆగిపోవడంతో అంతా ఊపిరి పీల్చుకున్నారు.పిల్లలకు పెద్దలకు ఆహ్లాదాన్ని కలిగించే ఎన్నో సాహసకృత్యాలుతో పాటు, గుర్రపు స్వారీ, బోటు షీకారు,ఇలా బోలెడు టూరిస్తలకు ఆకర్ష నీయమైన కృత్యాలును పరిచయం చేశారు, తదనంతరం ఆడలి వ్యూ పాయింట్ పురుడు పోసుకుంది.ఎత్తయిన కొండ ప్రాంతం, హిరమండల సీతంపేట మండలాల్లో నెలకొన్న ప్రకృతి అందాలు చూపర్లని కట్టి పడేస్తాయి, విశ్రాంతి తీసునేందుకు తాత్కాలిక టెంట్ హౌస్ ఏర్పాట్లు అధికారులు ఏర్పటు చేశారు.జిల్లా కలెక్టర్, ఐటీడీఏ పీఓ లు సైతం రాత్రి బస చేయడంతో ఆడలి వ్యూ పాయింట్ పై టూరిస్టులకు మరింత ఆసక్తి పెరిగింది. అసలే కార్తీక మాసం చివరరోజులు కావడంతో ఆడలి వ్యూ పాయింట్ చూడాలన్న తాపత్రయం పెరగడంలో అతిశయోక్తి కాదు. ఘాటీ రోడ్, అందు మలుపులు అన్ని జాగర్త గా దాటి వెళ్ళాలి. ఫోర్ వేల్స్ కొంత మేర శ్రేయస్కరం. కాని అందరికి ఫోర్ వీల్ వాహనాలు ఉండవు కదా. ఆటో లు పైనా, టూ వీలర్స్ పైనా టూ రిస్తులు వస్తుంటారు. గతంలో ఆడలి రోడ్ లోనే ఆటో ప్రమాదానికి గురికావాల్సి ఉండగా అదృష్ట వసాత్ బయట పడ్డారు. ఆడలి వలసగూడ రోడ్ మధ్య లో ఓ కారు బోల్తా పడగా ప్రాణాలుతో బయట పడ్డారు. ఐతే ఆదివారం నాడు పాలకొండ ఇందిరా నగర్ కాలనీ కి చెందిన శంకరరావు, భారతి దంపతులు తమ ఇద్దరు పిల్లలుతో ఆడలి వ్యూ పాయింట్ ను సందర్శించి సరదాగా గడిపి తిరుగు ప్రయాణంలో బిడింది గూడ రోడ్డుమలుపులో టూ వీలర్ అదుపుతప్పి లోయలో పడ్డం తో శంకర్ రావు భార్య భారతి అక్కడికక్కడే ప్రాణాలు వదిలిన సంఘటన పాటకులకు విధితమే. ఐయితే టూ వీలర్, ఆటో లుతో ఆడలి వ్యూ పాయింట్ కు వెళ్లి రావాలంటే ప్రాణాలు అరచేతిలో పెట్టుకొని వెళ్ళాల్సిందే. ఐతే పోలీస్ లు హెల్మెట్ పెట్టుకొని ఆడలి వ్యూ పాయింట్ కు వెళ్లాలని లేదంటే అనుమతి లేదని సీతంపేట పోలీస్ లు సోమవారం ప్రకటించారు. హెల్మెట్ పెట్టిన అందరికి సురక్షితం కాదని కొందరుచెవులుకొరుక్కుంటున్నారు.ఇప్పటి కయినా ఐటిడిఏ అధికారులు స్పందించి గతంలో రెండు జీపులను టూరిస్టుకు అద్దె రూపేణా ఆడలి, జగత్ పల్లి వ్యూ పాయింట్ లకు ట్రిప్పులు వేసినా కొంత మేర ప్రమాదాలు నివారించ వచ్చు నని పలువురు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. తదుపరి ఏం నిర్ణయం తీసుకుంటారో ఇటు ఐటీడిఏ అధికారులు కు, అటు టూరిస్టుకుఎరుకు, ఆ పై పోలీసులు.

# భారీ వాహనాలను బైపాస్ రోడ్డు వైపే మళ్ళించాలి

**రామభద్రపురం, నవంబర్ 25, మేజర్‌న్యూస్**




రామభద్రపురం గ్రామం ఊర్లో ఉన్న రహదారి గుండా భారీ వాహనాలు రావడంతో ట్రాఫిక్ ఇబ్బంది కరంగా ఉందనితెలుగు దేశం పార్టీ కార్య నిర్వాహక కార్యదర్శి చింతల రామకృష్ణ తెలిపారు. ఈ మేరకు సోమవారం స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఎస్ఐ వెలమల ప్రసాద్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా రామకృష్ణ మాట్లాడుతూ ఆ వాహనాలను బైపాస్ వైపే మళ్ళించాలని, స్పీడ్ బ్రేకర్ లుఏర్పాటు చేయాలని, ట్రాఫిక్ నియంత్రణకు సంబంధించి వాహన డ్రైవర్లకు ప్రజలకు అవగాహన కల్పించాలని కోరారు . ఈ సందర్భంగా ఎస్ఐ వెలమల ప్రసాద్ మాట్లాడుతూ ట్రాఫిక్ సందర్భంగా ఎప్పటికప్పుడు సమావేశాలు ఏర్పాటు చేస్తున్నామని, వాహనాలు తనిఖీ లు చేపడుతున్నామని, బైపాస్ వైపు వాహనాలు మళ్లించేందుకు చర్యలు తీసుకుంటామని చెప్పారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ రవ్వ ఈశ్వరరావు, వార్డ్ మెంబర్ తూముల గోపాలకృష్ణ, మజ్జి రమేష్, కేతిరెడ్డి తవిటి నాయుడు, తదితరులు పాల్గొన్నారు.

# విద్యా, ఉపాధ్యాయ రంగ సమస్యల పరిష్కారమే లక్ష్యం

### – ఉపాధ్యాయ ఎమ్ ఎల్ సి రఘువర్మ



**బొబ్బిలి, నవంబర్ 25, మేజర్‌న్యూస్**

విద్యా, ఉపాధ్యాయ రంగ సమస్యల పరిష్కారమే లక్ష్యంగా పనిచేస్తున్నామని ఇక ముందుకూడా మరింత ఉన్నత లక్ష్యంతో సమస్యల పరిష్కారం కోసం ఎపిటీఎఫ్ మరియు అధ్యాపక సంఘాల సహకారంతో కృషి చేస్తామని ఉత్తరాంధ్ర ఉపాధ్యాయ శాసన మండలి సభ్యులు పాకలపాటి రఘువర్మ అన్నారు. సోమవారం స్థానిక ఎపిటీఎఫ్ కార్యాలయం లో రాష్ట్ర అకడమిక్ కన్వీనర్ జె సి రాజు ఫెడరేషన్ ముఖ్య కార్యకర్తలు, నాయకులతో అత్యవసర సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అధితిగా హాజరైన ఎమ్ ఎల్ సి రఘువర్మ మాట్లాడుతూ గత ప్రభుత్వం అమలుచేసిన అసమంజసమైన, అస్తవ్యస్తమైన విద్యాసంస్కరణలతో విద్యా వ్యవస్థ లోపభూయిష్టంగా ఉన్నదని దాన్ని సరిచేసేందుకు శాసన సభవేదికగా కృషి చేస్తున్నామన్నారు. వివిధ యాజమాన్యాల లో పనిచేసే ఉపాధ్యాయులందరికి ఒకే విధమైన సర్వీస్ రూల్స్ రూపొందించటం, జూనియర్ డిగ్రీ కాలేజీలు, గురుకుల పాఠశాలలో కాంట్రాక్ట్ విధానం రద్దు చేయటం డిగ్రీ కాలేజీల్లో రీడర్స్, ప్రొఫెసర్ పోస్టులు భర్తీచేయటం,మోడల్ స్కూల్,కె జి బి వి లలో కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ విధానాన్ని రద్దు చేసి శాశ్విత ప్రాతిపదికన నియామకాలు చేపట్టడం జరుగుతుందని చెప్పారు.అలాగే కె జి బి వి సిబ్బందికి మినిమం టైం స్కేల్ అమలు చేయాలన్నారు. అలాగే ఉపాధ్యాయులకు పదోన్నతులునిర్వహించాలని,ఉపాధ్యాయులకు పనిభారాన్ని తగ్గించేలా కృషి చేస్తున్నట్లు ఆయన తెలిపారు. 117వ జి ఓ రద్దు, ఓ పి ఎస్ అమలుకు ప్రభుత్వం పై ఒత్తిడి తీసుకొస్తామన్నారు. ఉపాధ్యాయులకు ప్రభుత్వం చెల్లించాల్సిన బకాయిల విడుదలకు కృషి చేస్తున్నామని త్వరలో పి ఎఫ్ బకాయిలు విడుదల చేస్తారని అన్నారు. శాసన మండలి ఉపాధ్యాయ నియోజకవర్గం ఓటర్లకు సంభందించి 15వేలు పైగా ఓటర్లు నమోదయ్యారని వచ్చేనెల 9 వ తేదీవరకు ఓటరుగా నమోదు చేసుకొనే అవకాశం ఉన్నదని తెలిపారు. అర్హత గల ఓటర్లు నమోదు చేసుకోవచ్చని తెలియచేసారు. రాష్ట్ర అకడమిక్ కన్వీనర్ జె సి రాజు మాట్లాడుతూ విద్యారంగ ప్రగతి, ఉపాధ్యాయ సంక్షేమం, సమాజ శ్రేయస్సు కొరకు రఘువర్మను మరల శాసన మండలి కి పంపించాల్సిన అవసరం వున్నదని తెలిపారు. మొదటి ప్రాధాన్యత ఓటువేసిరఘువర్మను గెలిపించాల్సినదిగా అందుకు ఫెడరేషన్ శ్రేణులు, కార్యకర్తలు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా రేపు నిర్వహించబోయే రాజ్యాంగ దినోత్సవ నేపథ్యంలో ఎపిటీఎఫ్ రాష్ట్ర నేత జె సి రాజు పట్టు కండువాతో సత్కరించి రాజ్యాంగ ప్రతిని ఆయనకు అందించారు. ఈ సమావేశంలో ఫెడరేషన్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బి పద్మావతి, నాయకులు సింహాచలం, ప్రవీణ్ కుమార్,ఎల్లయ్య, కె శ్రీను, రామకృష్ణ, రమేష్,లక్ష్మణరావు తదితరులు పాల్గొన్నారు.

## వ్యక్తుల ప్రవర్తన నడవడిక ప్రధానం:రూరల్ ఎస్సై సంతోషి



పార్వతీపురం రూరల్, నవంబర్ 25, మేజర్‌న్యూస్

సమాజంలో చెడు వ్యక్తులను గమనించడం కష్టతరమని ,అయితే వారి యొక్క ప్రవర్తన నడవడిక గుర్తించి వారిని మహిళలు దూరంగా ఉంచాలని అప్పుడే స్త్రీల మీద జరుగుతున్న దాడులను నియంత్రించగలమని రూరల్ ఎస్సై సంతోషి అన్నారు. పట్టణ పరిధిలో గల ఎస్సీ వన్ వస్తు గృహంలో అంతర్జాతీయ స్త్రీ హింస నిరోధక దినోత్సవం సందర్భంగా సోమవారం ఎస్ఎఫ్ఐ , ఐద్వ ఆధ్వర్యంలో అవగాహన సదస్సు జరిగింది. విద్యార్థులను ఉద్దేశిస్తూ రూరల్ ఎస్సై మాట్లాడుతూ ఈ కాలంలో మహిళలు చాలా జాగ్రత్తగా ఉండాలని, గుడ్ టచ్ బ్యాడ్ టచ్ పైన అవగాహన ఉండాలని, అపరిచిత వ్యక్తులతో దగ్గరగా ఉండొద్దని, ఏదైనా సమస్య ఎదురైనప్పుడు కంగారు పడకుండా సమస్యను ఎలా ఎదుర్కోవాలి అని ఆలోచన చేయాలని విద్యార్థులలో మనోధైర్యాన్ని నింపారు. సమాజంలో మహిళలకు సమాజంలో రక్షణ లేకుండా పోయిందని, సొంత ఇంట్లోనేమహిళల పైన అఘాయిత్యాలు జరుగుతున్నాయని, సమాజంలో మహిళలపై చిన్నచూపు నేటికీ కొనసాగుతుందని, మహిళల రక్షణ కోసమై ప్రభుత్వాలు నిర్భయ, దిశా చట్టాలను పటిష్టంగా అమలు చేస్తున్న అన్నారు. మహిళలు అన్ని విషయాల్లోముందుకు వెళ్తున్నారు, పురుషులతో సమానంగా ఆడపిల్లలు కూడా ముందుకు వస్తున్నారని ,స్త్రీలు అన్ని రంగాల్లో ధైర్యంగా ముందుకు ఉండాలని పిలుపునిచ్చారు.

## అప్పన్న ప్రహ్లాద కళ్యాణ మండపాన్ని సింహాచలము దేవస్థానానికి అప్పగించాలి

### – సీఎం, ఉప ముఖ్యమంత్రిలకు ఇప్పటికే వినతులు

### – కలెక్టర్‌ను కోరిన అప్పన్న ధర్మకర్తల మండలి మాజీ సభ్యులు గంట్లశ్రీనుబాబు

విశాఖపట్నం, నవంబర్ 25, మేజర్‌న్యూస్



విశాఖ నగరంలో ఉన్న సింహాచలం దేవస్థానం కు చెందిన ప్రహ్లాద కళ్యాణమండపమును తక్షణమే సింహాచలం దేవస్థానానికి అప్పగించాలని సింహాచలం దేవస్థానం ధర్మకర్తల మండలి మాజీ సభ్యులు, జాతీయ జర్నలిస్ట్ ల సంఘం కార్యదర్శి, విశాఖపట్నం అంతర్జాతీయ విమానాశ్రయం సలహా మండలి సభ్యులు గంట్ల శ్రీనుబాబు కోరారు. సోమవారం కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజా పరిష్కార వేదిక కార్యక్రమంలో కలెక్టర్‌కు ఈ అంశంపై గంట్ల శ్రీను బాబు వినతిపత్రం అందించారు. ఇప్పటికే ఈ నెల 12న సిఎం చంద్రబాబు,డిప్యూటీ సిఎం పవన్ కళ్యాణ్‌లను అమరావతిలో కలసి ఈ సమస్యను తెలియజేసిన విషయం కలెక్టర్ కు తెలియచేసారు..ఇదే సమస్యపై కలెక్టర్‌ను కలసి వినతి పత్రం అందించగా, కలెక్టర్ సానుకూలంగా స్పందించారు. అయితే 2013 నుంచి ఈ కళ్యాణ మండపము సిఆర్‌పిఎఫ్ వారికి కేవలం 6 నెలలు అద్దెకు కేటాయించడంతో వారు అద్దె కూడా చెల్లించడం లేదని, దీంతో దేవస్థానానికి ఆర్థిక భారం తప్పడం లేదున్నారు. తక్షణమే సిఆర్‌ఫిఎఫ్ సిబ్బంది కి ప్రత్యామ్నాయ స్థలం చూపించి. ఆయా కళ్యాణ మండపము సింహాచలం దేవస్థానానికి అప్పగించేలా చర్యలు చేపట్టాలని కోరారు. ఈ అంశంపై సంబంధిత అధికారులతో మాట్లాడి తగు చర్యలు తీసుకుంటామని కలెక్టర్ హరేంద్రప్రసాద్ హామీ ఇచ్చారు. ఇదే విషయంపై గ్రేటర్ కమిషనర్ పి,సంపత్‌కుమార్‌కు సైతం జీవీఎంసీ గ్రీవెన్స్‌లో గంట్ల శ్రీనుబాబు వినతిపత్రం అందించారు... ఈ కార్యక్రమం లో డాక్ యార్డ్ కేటీబీ అసోసియేషన్ అధ్యక్షులు బత్తుల చిరంజీవి, కృష్ణ మూర్తి తదితరులు పాల్గొన్నారు. జర్నలిస్టుల పిల్లలు ఫీజు రాయితీపై వినతి విశాఖ నగరంలో అర్హులైన జర్నలిస్టుల పిల్లలకు స్కూల్ ఫీజు రాయితీ విషయంపై ఉత్తర్వులు అందించాలని జాతీయ జర్నలిస్టుల సంఘం కార్యదర్శి గంట్ల శ్రీనుబాబు కలెక్టర్ హరేంద్ర ప్రసాద్‌ను కోరారు. సోమవారం కలెక్టర్‌ను కలసి వినతిపత్రం అందించారు. ఇప్పటికే రాష్ట్రంలో పలు జిల్లాల్లో జర్నలిస్టులకు ఆయా కలెక్టర్లు అందించిన ఉత్తర్వుల కాపీలను సైతం అందించారు. దీనిపై కలెక్టర్ హరేంద్ర ప్రసాద్ స్పందిస్తూ తక్షణమే తగు అన్ని అంశాలు పరిశీలించి తగు చర్యలు తీసుకుంటామని తెలిపారు.

## పారమ్మ కొండను పర్యాటక కేంద్రంగా అభివృద్ధి పరుస్తా

### -అభివృద్ధికి నిధులు మంజూరు చేస్తా -స్త్రీ శిశు సంక్షేమ శాఖ గిరిజన సంక్షేమ శాఖ మాత్యులు గుమ్మడి సంధ్యారాణి



పాచిపెంట, నవంబర్ 25, మేజర్‌న్యూస్

పారమ్మ కొండను అభివృద్ధి పరిచి పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దుతానని రాష్ట్ర స్త్రీ శిశు సంక్షేమ శాఖ గిరిజన సంక్షేమ శాఖ మాత్యులు గుమ్మడి సంధ్యారాణి తెలిపారు. మండలంలో గల పనుకువలస పంచాయతీ పరిధిలో పెద చీపురు వలస వద్ద వెలిసిన పార్వతి పరమేశ్వరుల కొలువుదీరిన పారమ్మ కొండ వద్ద సోమవారం పార్వతి పరమేశ్వరుల కళ్యాణ మహోత్సవాన్ని దేవాలయ అభివృద్ధి కమిటీ నిర్వహించారు. పార్వతీ పరమేశ్వరుల కళ్యాణ మహోత్సవానికి ముఖ్యఅతిథిగా గిరిజన మంత్రి గుమ్మడి సంధ్యారాణి హాజరయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్ర గిరిజన సంక్షేమ శాఖ మంత్రివర్యులు గుమ్మడి సంధ్యారాణి మాట్లాడుతూ పారమ్మ కొండకు వెళ్లే రహదారి పూర్తిగా పాడవడంతో రహదారి అభివృద్ధి పనులతో పాటు కొండపైకి భక్తులు వెళ్లే మార్గంలో మెట్లు నిర్మాణానికి ప్రభుత్వం నుండి నిధులు మంజూరు చేస్తామని తెలిపారు. ఉత్తరాంధ్ర మూడు జిల్లాలకు ఇలవేలుపు అయినటువంటి పారమ్మ తల్లి భక్తులు కోరిన కోర్కెలను తీర్చే దైవంగా భక్తులకు నమ్మకం ఉందని అన్నారు. పారమ్మ కొండ వద్ద భక్తుల సౌకర్యార్థం అవసరమైనటువంటి అభివృద్ధి పనులకు తమ వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. అనంతరం సుబ్రహ్మణ్యేశ్వర స్వామి, శ్రీ చక్రం, శివలింగానికి పాలాభిషేకం చేసి ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మవారి తీర్థప్రసాదాలను స్వీకరించారు. పార్వతి పరిమితుల కల్యాణ మహోత్సవం సందర్భంగా అన్న సమారాధనా కార్యక్రమాన్ని దేవాలయ అభివృద్ధి కమిటీ పారమ్మ తల్లి భక్త బృందం నిర్వహించారు.

## టీడీఆర్‌లపై సమీక్షించిన జీవీఎంసీ కమిషనర్

విశాఖపట్నం, నవంబర్ 25, మేజర్‌న్యూస్



నగరంలో పలు అభివృద్ధి పనులలో ఆస్తులకు సంబంధించి వివిధ దశలోనున్న టిడిఆర్ ల పై టౌన్ ప్లానింగ్ అధికారులతో కలిసి తన క్యాంప్ కార్యాలయంలో సోమవారం జీవీఎంసీ కమి షనర్ డాక్టర్ పి సంపత్ కుమార్ సమీక్ష సమావేశం నిర్వహి ంచారు. ఈ సమీక్షలో కమిషనర్ మాట్లాడుతూ అన్ని జోన్లలో విడుదల చేయవలసిన టిడిఆర్లకు సంబంధించి పూర్తి వివరా లను జోన్ల వారీగా అడిగి తెలుసుకున్నారు. టిడిఆర్ ల విడుద లపై సమాచారాన్ని సంక్షిప్తంగా నివేదిక రూపంలో అందించాలని, అందుకు సంబంధించి టార్గెట్లను నిర్దేశిస్తూ త్వరితగతిన టిడిఆర్ ల విడుదలకు సంబంధించిన చర్యలు చేపట్టాలన్నారు. నగరంలో అనధికార ,అక్రమ నిర్మాణాలపై ప్రత్యేక దృష్టి సారించి, ప్రతి జోనుకు వాహనాలతో కూడిన ఎన్ఫోర్స్మెంట్ బృందాలను వెంటనే ఏర్పాటు చేసి అనధికార, అక్రమ నిర్మాణాల నియంత్రణకు చర్యలు చేపట్టాలని ముఖ్య పట్టణ ప్రణాళికాధికారి ఎ. ప్రభాకర్ రావును కమిషనర్ ఆదేశించారు. అనంతరం కమిషనర్ మాట్లాడుతూ పెండింగ్ లో ఉన్న సంబంధిత టి డి ఆర్ లకు సంబంధించి సందేహాలను నివృత్తి చేసుకోవాలనుకునేవారు సంబంధిత జోన్లలో టౌన్ ప్లానింగ్ విభాగం అధికారులను సంప్రదించాలని కమిషనర్ తెలిపారు.

## నచ్చినట్టు పోస్టులు పెడితే చట్టపరమైన చర్యలు: జనసేన

చీపురుపల్లి, నవంబర్ 25, మేజర్‌న్యూస్



సామాజిక మాధ్యమాల్లో నచ్చినట్టు వ్యాఖ్యలు చేసిన, విచ్చల విడిగా పోస్టులు పెట్టే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని జనసేన పార్టీ నాయకులు కోరారు. స్థానిక పార్టీ కార్యాలయంలో సోమవారం విలేకరుల సమావేశంలో పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ విసినిగిరి శ్రీనివాసరావు మాట్లాడారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టిన తర్వాత నూతన చట్టాలను అమలు చేస్తూ చట్ట వ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడిన వారిని పై కఠినమైన చర్యలు చేపడుతున్నారని తెలిపారు. సోషల్ మీడియా ద్వారా అనుచితమైన వ్యాఖ్యలు చేసిన వారి పై చర్యలు చేపట్టేందుకు ప్రత్యేక చట్టాన్ని రూపొందించడం హర్షణీయమన్నారు. ముఖ్యంగా ఈ చట్టం ప్రతిపక్ష నాయకులు జగన్మోహన్ రెడ్డి కుటుంబానికి బాగా ఉపయోగపడుతుందని ఆయన వ్యాఖ్యానించారు. జగన్మోహన్ రెడ్డి చెల్లి తల్లి పై సామాజిక మాధ్యమాల్లో జరుగుతున్న ప్రచారాన్ని ఈ చట్టం ద్వారా పోస్టులు పెట్టే వారి పైన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, జనసేన అధినేత పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్ లపై సామాజిక మాధ్యమాలలో అనుచిత వ్యాఖ్యలు చేసి పోస్టుల పెట్టిన వారిపైన ప్రభుత్వం ఇప్పటికే చర్యలు తీసుకోవడంలో ముందడుగు వేసిందన్నారు. ఈ దశలో కొంతమంది తాము చేసిన తప్పును తెలుసుకొని అదే సోషల్ మీడియా ద్వారా ప్రజానీకానికి, వారు విమర్శించే నాయకులకు బహిరంగ క్షమాపణలు కోరుతూ మొసలి కన్నీళ్లు కారుస్తున్నారని ఎద్దేవా చేశారు. సోషల్ మీడియా వేదికగా చెల రేగిపోతున్న అటువంటి వారిని చట్టరీత్యా శిక్షించాలన్నారు. తమ నాయకుడైన పవన్ కళ్యాణ్ పై నోరు పారేసుకున్న కొంతమంది నాయకులకు, సినీ పరిశ్రమ వారిని సైతం చట్టాలు అమలు చేయడం హర్షనీయమని పేర్కొన్నారు. గడిచిన ఐదేళ్ల పాలనలో మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఇసుక మద్యం తో పాటు పంచ భూతాలని అమ్ముకొని అవినీతి పాలన జరిపిన జగన్మోహన్ రెడ్డి కూటమి నాయకులను విమర్శించే అర్హత లేదన్నారు. కూటమి ప్రభుత్వం వచ్చిన ఆరు నెలలకే అక్రమంగా తీసుకువచ్చిన భూ చట్టాలను రద్దుచేసి నూతన సంస్కరణలు చేపట్టడంతో పాటు ఇచ్చిన హామీలను అమలు చేస్తుందన్నారు. ఈ సమావేశంలో జనసేన పార్టీ నాయకులు ఎచ్చెర్ల లక్ష్మీ నాయుడు, బీజీ పాలెం నాయకులు లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

## టిడిపి సభ్యత్వ నమోదు కార్యక్రమం



పాయకరావుపేట, నవంబర్ 25, మేజర్‌న్యూస్

పాయకరావుపేట ఎంపీటీసీ సెగ్మెంట్ 1,అలాగే 60,61 బూత్ లో,నూకల తల్లి గుడి,కంటోన్మెంట్ ఏరియాలో మండల అధ్యక్షుడు పెదిరెడ్డి చిట్టిబాబు,పట్టణ అధ్యక్షుడు పెదిరెడ్డి శ్రీను ఆధ్వర్యంలో టిడిపి సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ గుల్లా దివ్య నాగరాజు, వేములపూడి అప్పారావు,బూత్ ఇంచార్జ్ జాజుల మరిడయ్య, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## దివీస్ సహకారంతో రక్షిత నీటి కేంద్రాలు

డుంబ్రిగుడ, నవంబర్ 25, మేజర్‌న్యూస్



అటవీశాఖ పర్యాటకులకు ఆహ్లాదం కలిగే ప్రాంతాల్లో దివీస్ సంస్థ సహకారంతో రక్షిత మంచినీటి కేంద్రాలను ఏర్పాటు చేయడం అభినంద నీయమని జిల్లా అటవీశాఖ అధికారి సందీప్ రెడ్డి కొని యడారు. మండలంలోని అం జోడ సిల్క్ ఫాం పీనరిలో దివీస్ సంస్థ సహకారంతో ప్రకృతి జల ప్రసాదం యూనిట్ ఆ సంస్థ జనరల్ మేనేజర్ కోటేశ్వరరావుతో కలిసి ఆయన ప్రారంభించారు. అటవీశాఖ ద్వారా పర్యాటక కేంద్రాలు అభివృద్ధి చేయడం అభినందదాయకమన్నారు. సంస్థ తోడ్పాటుతో పర్యాటకులకు, స్థానిక గిరిజనులకు రక్షిత మంచినీటి కేంద్రాలు ఉపయోగకరంగా ఉంటుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. దివీస్ సంస్థ ద్వారా ఆటవీశాఖ పర్యాటక కేంద్రాల్లో రూ.29.50లక్షలతో అంజోడ సిల్క్ ఫాం పీనరి, అరకు ఆటవిశాఖ కార్యాలయం, మాడగడ వ్యూ పాయింట్, చిలకలగెడ్డ ఎకోపార్కో రక్షిత మంచినీటి కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని ఆయన అన్నారు. మంచినీటి సౌకర్యాలతోపాటు గిరిజనన ప్రాంతాల్లోని పర్యాటక కేంద్రాల్లో ప్లాస్టిక్ వాడకాన్ని అరికట్టేందుకు సంస్థ ముందడగు వేసేందుకు సిద్ధంగా ఉందని ఆయన అన్నారు. ఎకో టూరిజంలో భాగంగా ఆటవీశాఖ పర్యాటక కేంద్రాలను ప్రకృతి జల ప్రసాదం అందుబాటులో తీసుకురావడం హర్షనీయమని అటవీశాఖ అధికారులు పేర్కొన్నారు. దివీస్ సంస్థ ఎండి మురళీ, దివి, అటవీశాఖ అదనపు అధికారిణి ఉమామహేశ్వరి, రేంజ్ అధికారి శ్రీనివాసరావు, సిబ్బంది దుర్గప్రసాద్, పీనరి మేనేజర్ శేఖర్, దివీస్ సంస్థ మేనేజర్ సురేష్ కుమార్, పైడినాయుడు, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

## చేసిన పనులకు బిల్లులు చెల్లించాలని ఫిర్యాదు



దేవరాపల్లి, నవంబర్ 25, మేజర్‌న్యూస్

మండల కేంద్రంలో ప్రజా సమస్యల పరిష్కార వేదికకు మూడు దరాఖాస్తులు వచ్చాయని ఎంపీడీఓ ఎం. వి సువర్ణరాజు సోమవారం విలేకరుకు తెలిపారు. ఉపాధి హామీ పథకం నిధులతో స్మశాన వాటికలో భవనం 2013లో నిర్మించినప్పటికీ రూ. 3 లక్షలు ఖర్చు చేసిన నేటికీ బిల్లులు ఇవ్వలేదంటూ దేవరాపల్లికి చెందిన కణితి రమణమ్మ ఎంపీడీఓకు ఫిర్యాదు చేసింది. ఏపీఓ చంద్రకళను ఈ సమస్య పరిష్కరించాని ఆదేశించారు. రేషన్ కార్డు మంజూరు చేయాలని ఒక దరఖాస్తు, వాలాబు పంచాయతీ విప్పగరువులో రోడ్డు ఆక్రమించారని, దీన్ని తొలగించాలని సీపీఎం మండల కార్యదర్శి వర్గసభ్యులు బి.టి.దొర ఆధ్వర్యంలో గిరిజనులు ఫిర్యాదు చేశారు. మండల ఇంజనీర్ ఉమామహేశ్వరరావుకు ఈ సమస్య పరిష్కరించమని ఆదేశించారు. ఏఓ లక్ష్మీనారాయణ మండల అధికారులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## మేకలు,గొర్రెల పెంపకానికి స్థలం కేటాయించండి

### – గ్రీవెన్స్‌లో కలెక్టర్‌కు విజ్ఞప్తి



విశాఖపట్నం, నవంబర్ 25, మేజర్‌న్యూస్

శ్రీ దున్న బాలాజీ మేకల, గొర్రెల సంఘానికి బంజరు స్థలాన్ని కేటాయించాలని కోరు తూ జిల్లా కలెక్టర్ హరేంద్ర ప్రసాద్, జాయింట్ కలెక్టర్ మయూరి అశోక్‌లకు వినతి పత్రం అందించారు. సోమవా రం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జరిగిన గ్రీవెన్స్ లో ఇచ్చిన విన్నపానికి సానుకూలంగా స్పందించారని ఫిర్యాదిదారుడు దున్న జోగేశ్వరరావు చెప్పారు. 18 మంది సభ్యులు కలిగిన తమ సంఘానికి మేకలు, గొర్రెలు పెంపకానికి, స్థలం కేటాయించాలని కోరుతూ దరఖాస్తు చేశామని తెలిపారు. ప్రభుత్వం తమకు స్థలాన్ని కేటాయిస్తే, 18 కుటుంబాలు స్వయం ఉపాధి పొందుతాయని చెప్పారు. ఇదే విషయం కలెక్టర్ కు విన్నవించుకున్నామని ఆయన, సానుకూలత వ్యక్తం చేశారని పేర్కొన్నారు. 2015 సంవత్సరం నుంచి, ఈ విషయంపై జిల్లా కలెక్టర్లకు విన్నవించుకోగా ఆ తర్వాత దీనిపై అధికారులు స్పందించకపోవడంతో మళ్లీ దరఖాస్తు చేసుకున్నట్లు వివరించారు.

## తుఫాను భయంతో రైతన్నల ఆందోళన

### - ఆదరాబాదరాగా కల్లాలకు చేర్చుతున్న వరి కంకులు

కే కోటపాడు, నవంబర్ 25, మేజర్‌నూస్



రేపటి నుంచి మూడు రోజులపాటు తుఫాను హెచ్చరికలతో రైతులు తమ వరిచేలను ఆత్రుతగా కల్లాలకు చేర్చుకుంటున్నారు. ఈ ఏడాది వరి చేలు దిగుబడి బాగా ఉంది. పలు గ్రామాల్లో వర్షాలకు ఒక రకమైన తెగులు వచ్చి వరి కంకులు నేలకు రాలిపోతున్నాయని రైతులు ఆవేదన చెందుతున్నారు. వరి ధాన్యం రాలిపోవడంతో తీవ్రంగా నష్టపోయామని వాపోతు న్నారు. ఒకేసారి కూలీలకు డిమాండ్ పెరగడంతో వాళ్ల రేట్లు కూడా పెరిగాయని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కొన్ని గ్రామాల్లో మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి పథకం పనులు జరుగుతుండడంతో కూలీలకు కొరత ఏర్పడింది. ప్రస్తుతం మగ కూలికి రూ.700 ఆడకూలికి రూ.600, వరి కోతలకు మహిళకు ?400 రైతులు కూలీగా చెల్లిస్తున్నారు. తుఫాను ప్రభావంతో అందరూ ఒకేసారి తమ వరి చేలను కళ్ళాలకు చేర్చుకునే పనిలో పడ్డారు. ఉపాధి హామీ పథకాన్ని వ్యవసాయానికి అనుసంధానం చేస్తేనే తమ జీవితాలు బాగుపడతాయని రైతులు కోరుకుంటున్నారు.

## అంగరంగ వైభవంగా పార్వతీ పరమేశ్వరుల కళ్యాణం మహోత్సవం

పాచిపెంట, నవంబర్ 25, మేజర్‌న్యూస్



మండలంలో గల పెద్ద చీపురు వలస సమీపంలో కార్తీక మాసం నాలుగవ సోమవారం కావడంతో పార్వతి పరిమితుల కళ్యాణ మహోత్సవాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ కళ్యాణ మహోత్సవంలో సాలూరు పట్టణానికి చెందిన కూనిశెట్టి భీమారావు, బోను సత్యనారాయణ, యడ్ల సూరిబాబు దంపతులు పాల్గొన్నారు. ఈ కళ్యాణ మహోత్సవానికి భక్తులు భారీ స్థాయిలో తరలివచ్చారు. కళ్యాణ మహోత్సవాన్ని తిలకించేందుకు వచ్చిన భక్తులకు అన్న సమారాధన కార్యక్రమం నిర్వహించి తీర్థ ప్రసాదాలను అందజేశారు. సాలూరు మండలం, సాలూరు పట్టణం, పాచిపెంట మండలాలు నుండే కాకుండా ఇతర ఇతర మండలాలు నుండే కాకుండా భక్తులు కళ్యాణం మహోత్సవంలో పాల్గొని విజయవంతంగా జరిపించారు.

## వేధింపులకు గురైన మహిళం కోసం జెండర్ రిసోర్స్ సెంటర్ ప్రారంభం




రావికమతం, నవంబర్ 25, మేజర్‌న్యూస్

వివిధ రకాల వేధింపులకు గురవుతున్న మహిళలను ఆదుకొనుటకు మండల కేంద్రంలో సోమవారం జెండర్ రిసోర్స్ సెంటర్ మండల మహిళ సమాఖ్య అధ్యక్షురాలు విశాలాక్షి ప్రారంభించారు. ఆమె మాట్లా డుతూ మండల పరిధిలో డ్వాక్రా గ్రూప్ సభ్యులతోపాటు వివిధ వర్గాల కు చెందిన మహిళలు ఎదుర్కొంటున్న వరకట్న వేధింపులు గృహ హింస, ఈవ్ టీజింగ్, పరిశ్రమలు, బస్టాండ్ లలో మహిళల పట్ల అసభ్య ప్రవర్తన అవమానక రీతిలో మాట్లాడడం, తదితర వేధింపుల కు గురైన మహిళలు, విద్యార్థినిలు కౌమార స్త్రీలు, ప్రతి గురువారం ఇక్కడ ప్రారం భించిన రిసోర్స్ సెంటర్లో ఫిర్యాదులు చేయాలని పిలుపునిచ్చారు. మండల తాసిల్దార్, ఎంపీడీవో, సబ్ ఇన్స్పెక్టర్, మహిళా సమాఖ్య అధ్యక్షురాలు సభ్యులుగా గల కమిటీ ఈ ఫిర్యాదులపై విచారణ జరిపి చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఆమె హామీ ఇచ్చారు.. మండల స్థాయిలో పరిష్కారం కానీ వేధింపులకు జిల్లా స్థాయి కమిటీకి సిఫార్సు చేస్తామని వివరించారు. కౌన్సిలింగ్ తో పరిష్కారం కానీ వేధింపులకు న్యాయస్థానం దృష్టికి తీసుకెళ్తామన్నారు . న్యాయస్థానంలో ఉచితంగా న్యాయ సాయం కూడా అందుతుందని ఆమె చెప్పారు. అంతకుముందు గ్రామంలో లింగ విపక్షత మానుకో వాలని, సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని , బాల్య వివాహాలు మానుకోవాలని నినాదాలతో భారీ ర్యాలీ నిర్వహిం చారు. ఎస్సై ఎం. రఘువర్మ,ఏఎస్ఐ అప్పారావు, వెలుగు ఏపీఎం ఈశ్వరరావు, సీసీ కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## గురుకుల రెసిడెన్సియల్ టీచింగ్ సిబ్బందిని రెగ్యూలర్ చేయండి

### - మాజీ ఎమ్మెల్సీ శ్రీనివాసులనాయుడు



డుంబ్రిగుడ, నవంబర్ 25, మేజర్‌న్యూస్

గిరిజన గురుకుల విద్యాలయాల్లో ఔట్ సోర్సింగ్లో టీచింగ్ విభాగంలో పని చేస్తున్న సిబ్బందిని క్రమబద్ధీకరించాలని మాజీ ఎమ్మెల్సీ శ్రీనివాసులనాయుడు డిమాండ్ చేశారు. జిల్లా కేంద్రం పాడేరులో గురుకుల ఆధాప్యక విభాగం సిబ్బంది చేస్తున్న దీక్షలో ను పాల్గొన్న ఆయన సంఘీభావాన్ని ప్రకటించారు. అనంతరం డుంబ్రిగుడలో చేరుకున్న ఆయన ఆ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి అప్పలరాజు, నాయకులతో కలిసి విలేకరులతో మాట్లాడ్డారు. గత ప్రభుత్వ హయంలో గిరిజన సంక్షేమశాఖ ఆశ్రమ పాఠశాలల్లో 14 ఏళ్లు పూర్తి చేసుకున్న సీఆర్టీలను క్రమబద్ధీకరించారని, ఇదే విభాగంలో గిరిజన గురుకులాలు, కేజీబీవీల్లో 14 ఏళ్లు పైడి చేస్తున్న ఔట్సోర్సింగ్, కాంట్రాక్ట్ సిబ్బందిని క్రమబద్ధీకరించాలని ఆయన అన్నారు. గురుకుల విద్యాలయాల్లో ఔట్సోర్సింగ్ విధాగంలో పని చేస్తున్న టీచింగ్ సిబ్బందిని కాంట్రాక్ట్ బేసిక్ లో పరిగణించి సీనియరిటీ ఆధారంగా క్రమబద్ధీకరించాలని ఆయన ప్రభుత్వానికి కోరారు. ఆ సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు ఎం. శ్రీనివాస్, అరకులోయ, డుంబ్రిగుడ మండల అధ్యక్షులు పోతురాజు, లక్ష్మయ్య, తదితరులు పాల్గొన్నారు.

## యూటీఎఫ్ జిల్లా గౌరవాధ్యక్షులుగా మీసాల అప్పలనాయుడు



చీపురుపల్లి, నవంబర్ 25, మేజర్‌న్యూస్

యూటీఎఫ్ జిల్లా గౌరవ అధ్యక్షుడిగా మీసాల అప్పలనాయుడు రెండవసారి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఏపీ యూటీఎఫ్ స్వర్ణోత్సవ మహాసభ విజయనగరంలో శేషగిరి విజ్ఞాన కేంద్రంలో జరిగింది. ఈ సందర్భంగా జరిగిన కమిటీ ఎన్నికల్లో ఆయన్ని ఎన్నుకున్నారు. ఈయన గతంలో ఆరు దఫాలు యూటీఎఫ్ చీపురుపల్లి మండల శాఖ అధ్యక్షుడి గాను, జిల్లా కౌన్సిలర్ గా, రాష్ట్ర కౌన్సిలర్ గా ఆరు సార్లు సంఘం బాధ్యతలు నిర్వహించారు. నాలుగు మండలాల ఉపాధ్యాయులు ఎన్నిక పట్ల అభినందనలు తెలిపారు.ఉపాధ్యాయ, ఉద్యోగ, పెన్షనర్లు తోపాటు కాంట్రాక్టు, ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల సమస్యలు పరిష్కారానికి మరింత కృషి చేస్తామని చెప్పారు.

## 111 ఏళ్ల చారిత్రక విశేషాలను తెలుపుతూ కలెక్టరేట్లో ఫొటో గ్యాలరీ

### - హెరిటేజ్ వీక్ ఉత్సవాల్లో భాగంగా ప్రారంభించిన కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్

విశాఖపట్నం, నవంబర్ 25, మేజర్‌న్యూస్





హెరిటేజ్ వీక్ ఉత్సవాల్లో భాగంగా 111 ఏళ్ల చరిత్ర కలిగిన విశాఖపట్టణం కలెక్టరేట్ విశిష్టతలను, విశేషాలను భావితరాలకు తెలియజేయాలనే ఉద్దేశంతో అదే ప్రాంగణంలో ఏర్పాటు చేసిన ఫోటో గ్యాలరీని జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ సంబంధిత అధికారులతో కలిసి సోమవారం సాయంత్రం ప్రారంభించారు. భారత ఆర్కియోలాజికల్ సర్వే ఆఫ్ ఇండియా ప్రకటించిన ప్రకారం నవంబర్ 19 నుండి నవంబర్ 25 వరకు "వైవిధ్యాన్ని కనుగొనండి %ఒ% అనుభవించండి" అనే థీమ్‌తో నిర్వహించిన సాంస్కృతిక వారసత్వ వారోత్సవాలను పురస్కరించుకొని ఈ విశేష కార్యక్రమాన్ని నిర్వహించారు. జిల్లాలోని అన్ని చారిత్రక ప్రదేశాలకు సంబంధించిన విశేషాలను తెలుపుతూ అతిపెద్ద గ్యాలరీ త్వరలోనే అందుబాటులోకి తీసుకు రానున్నట్లు ఈ సందర్భంగా కలెక్టర్ చెప్పారు. హిస్టరీ ఆఫ్ హెరిటేజ్ బిల్డింగ్ గా కలెక్టరేట్ గుర్తింపు పొందిందని గుర్తు చేశారు. గ్యాలరీ ఆవిష్కరణ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి బీహెచ్. భవానీ శంకర్, ఇంటాక్ ప్రతినిధులు అడ్వార్డ్ పాల్, డా. రాజశేఖర్, టూరిజం అధికారి జ్ఞానవేణి తదితరులు పాల్గొన్నారు. హిస్టరీ ఆఫ్ హెరిటేజ్ బిల్డింగ్ గా కలెక్టరేట్ జిల్లా కలెక్టర్ భవనం ఆగస్టు 15, 1913న ప్రారంభమైంది. యాదృచ్ఛికంగా అదే రోజు మనం బ్రిటిష్ పాలన నుంచి స్వాతంత్ర్యం పొందామ. ఇది 111 సంవత్సరాలు పూర్తి చేసుకున్న గొప్ప చరిత్ర కలిగిన భవనం. పాత జిల్లా కలెక్టర్ కార్యాలయం 1803లో క్వీన్ మార్స్ పాఠశాలలో స్థాపించబడి, 1913లో ఈ భవనానికి మార్చబడింది. 1974లో వైజాగ్‌పట్నం 3 డివిజన్‌లుగా విభజించబడి 3 కలెక్టర్లను నియమించారు. 1803లో మాత్రమే వైజాగపట్నం జిల్లా లేదా జిల్లాకు అధికారికంగా పేరు పెట్టారు. %ూ+ఖ% ముర్రే మొదటి కలెక్టర్‌గా నియమితులయ్యారు. హెరిటేజ్ నిర్మాణం దాని ఆర్కిటెక్చరల్ డిజైన్‌కు అత్యంత ప్రసిద్ధి చెందింది. '%జు%' ఆకారపు నిర్మాణాన్ని మద్రాస్ పబ్లిక్ వర్క్స్ డిపార్ట్‌మెంట్ రూపొందించింది. రాజ్యాంగాన్ని అప్పటి ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, వైజాగ్ %ూూ% లారీ పర్యవేక్షించారు. మొత్తం నిర్మాణ వ్యయం రూ.3,36,646/-. ఇ-ఆకారంలో ఉన్న నిర్మాణం ఇంగ్లండ్‌ను సూచించడం గమనార్హం. కారిడార్ చుట్టూ అద్భుతమైన భవనం, పోర్టికో సెమీ-వృత్తాకార రాతి మద్దతుపై మాత్రమే చెప్పుకోదగిన పెడిమెంట్‌లతో ఉంటుంది. '%జు%' ఆకారపు నిర్మాణం, విశాలమైన గోతిక్-శైలి కోట, బట్రెస్డ్ వాకిలి, టర్రెట్‌లు, క్రెనిలేటెడ్ పారాపెట్ వృత్తాకార-టరట్‌తో కూడా ఉంటుంది. ఇది ఇంజనీరింగ్ టెక్నాలజీ యొక్క లాజిక్. ఇది అద్భుతమైన మధ్యయుగ గోతిక్ ఆర్కిటెక్చర్ యొక్క ప్రతిరూపం, హెరిటేజ్ ఔత్సాహికులకు ఆకర్షణగా మిగిలిపోయింది.

## మాదకద్రవ్యాల మత్తులో పడొద్దు,

## విద్యార్థుల బంగారు జీవితాన్ని నాశనం చేసుకోవద్దు






### : ఎస్ఐ ఎం రాజేష్

సీతానగరం, నవంబర్ 25, మేజర్‌న్యూస్

మాదకద్రవ్యాల మత్తులో పడొద్దు విద్యార్థుల బంగారు జీవితాన్ని నాశనం చేసుకోవద్దు ఎస్ఐ ఎం రాజేష్ అన్నారు ఈ మేరకు " సంకల్పం" కార్యక్రమంలో భాగంగా గాదిలవలస గ్రామంలో ఈ కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా ఎస్సై స్టానిక గ్రామస్తులతో మాట్లాడుతూ మాదక ద్రవ్యాలకు బానిస కావద్దని పేర్కొంటూ అవగాహన కల్పించారు. యువత మత్తు పదార్థాలకు బానిసలు కావద్దని హితవు పలికారు. సైబర్ నేరాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అదేవిధంగా ప్రస్తుతం పెరిగిపోతున్న సైబర్ నేరాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. అదేవిధంగా రహదారి ప్రమాదాలపై అవగాహన కల్పించ డంతోపాటు ద్విచక్ర వాహన చోధ కులు విధిగా హెల్మట్ ధరించాలని పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో గ్రామ స్తులు, పోలీస్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## తుఫాను పొంచి ఉన్నందున వరి కోతలు మానుకోవాలి

### - వ్యవసాయ శాఖ అధికారిణి రూప



రావికమతం, నవంబర్ 25, మేజర్‌న్యూస్

తుఫాన్ పొంచి ఉన్నందున వరి కోతలు మానుకోవాలని మండల వ్యవసాయ శాఖ అధికారిణి డి.రూప సోమవారం తెలిపారు. ఈనెల 26, 27 తేదీల్లో తుఫాన్ ప్రభావం వలన వర్షాలు పడే అవకాశం ఉందన్నారు ఈ కారణంగా రైతులు వరి కోతలు మానుకోవాలని చెప్పారు, మండలంలో 6154 హేక్టర్లలో వరి సాగు చేయగా ఇప్పటికే 40 శాతం కోతలు పూర్తయ్యయన్నారు. పక్వానికి వచ్చిన వరి ని రైతులు తుఫాను ప్రభావం నుంచి రక్షించుకోనుటకు వరి మళ్ల లో నీరును బయటకు తీసివేయాలని తెలియజేశారు. ఇప్పటికే కోతలు పూర్తి చేసిన వారు పనలను మడిలో నే చిన్నచిన్న కుప్పలుగా పెట్టాలన్నారు. ఈ కుప్పలు ఎగిరిపోకుండ టార్పలీన్ తో కప్పాలని చెప్పారు. ఏ కారణం చేత అయినా కోసిన వరి పనలు తడిసిన యెడల వీటిపై ఒక లీడర్ నీటికి 50 గ్రాములు కళ్ళు ఉప్పు కలిపిన ద్రావణం పిచికారి చేయాలన్నారు.

## అక్రమ మైనింగ్‌పై చర్యలు తీసుకోండి

### - మామిడిపాలెం గ్రామంలో అంజనీ ఆగడాలను అరికట్టండి

అనకాపల్లి, నవంబర్ 25, మేజర్‌న్యూస్



జిల్లాలోని అనకాపల్లి మండలం మామిడిపాలెం గ్రామం పంచాయతీ శివారు సర్వే నెం.120, 121 లలో వున్న అంజనీ స్టోన్ క్రషర్ యజమాని ప్రభుత్వ ఆదాయానికి గండి కొట్టి అక్రమ క్వారియింగ్ చేసి మెటల్ తరలింపు జరుపుతున్నారని, అక్రమ మైనింగ్ పై చర్యలు తీసుకోవాలని మామిడిపాలెం గ్రామ సర్పంచ్ పూడి పరదేశి నాయుడు సోమవారం జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమానికి ఫిర్యాదు చేసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎంఎస్ రెడ్డి అను వ్యక్తి మామిడిపాలెం గ్రామంలో స్టోన్ క్రషర్ ఏర్పాటు చేసి, రాత్రులు మామిడిపాలెం సర్వే నెం. 109, మార్టూరు సర్వే నెం.1లలో రాయల్టీ బిల్లులు లేకుండా మెటల్ తరలిస్తున్నారన్నారు. లక్షల టన్నులు తరలించి " దొంగ వ్యాపారం" చేస్తున్నారని, రాత్రి వేళల్లో "మైన్సు డిపార్టుమెంటు" వారి పర్యవేక్షణ ఉండనందున అనువుగా చేసుకొని ఇష్టారాజ్యంగా తవ్వేసుకొని క్రషింగ్ చేసి, రాత్రికి రాత్రే బయటకు తరలించేస్తున్నారు. గత 5 సంవత్సరాల నుండి ప్రభుత్వ పెద్దలు పేర్లు చెప్పి గత ప్రభుత్వంలో అధికారులను, ప్రజలకు బెదిరించి, అటు వైపు రాకుండా ఇదేతంతు నిర్వహించారని అన్నారు. ఎన్నిసార్లు ఫిర్యాదు చేసినా అధికారులు చర్యలు తీసుకోలేదని, సర్వే నెం. 109 నుండి గత 5 ఏడేళ్లలో కొన్ని లక్షల టన్నులు కొండ రాయిని తరలించేసారని, పూర్తి స్థాయిలో రాయల్టీ చెల్లించకుండా కోట్ల రూపాయల వ్యాపారం చేసారని ఆరోపించారు. ప్రతిరోజు కొద్ది మొత్తంలో రాయల్టీ చూపించి, మిగతాది దొంగతనంగా తరలిస్తున్నారని ఇదే విషయం మీద ఈ నెల 20వ తేదిన విశాఖపట్నం విజిలెన్సు, ఎన్ఫోర్సుమెంట్, జోనల్ ఆఫీసుకి నేను స్వయంగా ఫిర్యాదు చేస్తూ క్రషరులో ఉన్న అతి భారీ నిల్వల లెక్కలు తేల్చాలని అయినప్పటికీ నేటి వరకు ఎటువంటి చర్యలు తీసుకోలేదని అక్రమ మైనింగ్ లకు విజిలెన్స్ అధికారులు కొమ్ము కాస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వరుసగా ఫిర్యాదులు చేస్తున్నందున నా మీద కేసులు పెడతానని బెదిరిస్తున్నారని, నేను డబ్బులు అడిగానని కూడా ఆరోపణలు చేయుచున్నారని, వాట్సప్ గ్రూప్ (క్రషర్స్ ఓనర్లు) దాంట్లో నా మీద తప్పుడు మెసేజ్ లు చేయుచున్నారని, గత ప్రభుత్వ అండదండలతో ప్రభుత్వ ఆదాయానికి కొట్లాది రూపాయిలు గండి కొట్టారని వాపోయారు. అంతేకాకుండా ఇప్పటికి కూడా క్రషరులో అక్రమ నిల్వలు ఉన్నాయని, వీటిపై విచారణ జరిపి రాత్రులలో తరలిస్తున్న మెటల్/ పిక్క, పెద్ద పెద్ద బండ రాళ్ల తదితర వాటిపై పర్యవేక్షణ ఉండేలా చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా ఆయన కోరారు.

## కామ్రేడ్ మేకసూరిబాబు వర్ధంతి సందర్భంగా రక్తదాన శిబిరం

### - పాత కృష్ణ దేవి పేట ఉప సర్పంచ్ సహదేవుడు



గొలుగొండ, నవంబర్ 25, మేజర్‌న్యూస్

భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) నాయకుడు కామ్రేడ్ మేక సూరిబాబు వర్ధంతి సందర్భంగా పాత కృష్ణా దేవి పేటలో జనసేన పార్టీ ఆధ్వర్యంలో భారీ ఎత్తున రక్తదాన శిబిరం నిర్వహించడం జరుగుతుందని జనసేన పార్టీ సీనియర్ నాయకులు ఉపసర్పంచ్ సహదేవుడు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. మేక సూరిబాబు బడుగు, బలహీన , అణగారినవర్గాల వర్గాల అభ్యున్నతికి ఎనలేని కృషి చేశారని వాటిని స్మరించుకునేందుకే ఈ రక్తదాన శిబిరం ఏర్పాటు చేయడం జరిగిందని సహదేవుడు అన్నారు ఈ రక్త దాన శిబిరాన్ని విజయవంతం చేయాలని ఆయన కోరారు

## రాష్ట్రస్థాయి జూడో పోటీలలో సిల్వర్ మెడల్ సాధించిన ఇన్వెంటివ్ ప్రైమ్ అకాడమీ విద్యార్థులు ప్రతిభ

ఆనందపురం, నవంబర్ 25, మేజర్‌న్యూస్



రాష్ట్రస్థాయి జూడో పోటీలలో శొంఠ్యాం ఇన్వెంటివ్ ప్రైమ్ అకాడమీ విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనపర్చినట్లు అకాడమీ నిర్వాహకులు రొంగల వెంకటేశ్వరరావు తెలిపారు. స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ వారి అధ్వర్యంలో ఈ నెల 23,24 వ తేదీలలో చిత్తూరు జిల్లాలో నిర్వహించబడిన రాష్ట్రస్థాయి జూడో పోటీలలో ఇన్వెంటివ్ ప్రైమ్ అకాడమీ వారి శిక్షణలో అండర్ 19 విభాగంలో ప్రణయ్ కుమార్ సిల్వర్ మెడల్ కె.పవన్ కుమార్ బ్రాంజ్ మెడల్ సాధించారు. మెడల్స్ సాధించిన విద్యార్థులనుఇన్వెంటివ్ ప్రైమ్ అకాడమీ జూడో చీఫ్ కోచ్ లెంక అప్పల రాము గారు,శ్రీ వెంకట్ విద్యాపీఠ్ డైరెక్టర్ రొంగలి వెంకటేశ్వరరావు విద్యార్థులను అభినందించారు

## పలు పాఠశాలల్లో జిల్లా అకడమిక్ మానిటరింగ్ బృందం పరిశీలన

చీపురుపల్లి, నవంబర్ 25, మేజర్‌న్యూస్



మండలంలోని పలు ప్రభుత్వ పాఠశాలల్లో సోమవారం జిల్లా అకడమిక్ మానిటరింగ్ బృందం పర్యటించి పలు అంశాలను పరిశీలించింది. జిల్లా విద్యా శాఖ అధికారి ఆదేశాలు మేరకు జిల్లా అకడమిక్ మానిటరింగ్ బృందం మండలంలోని అలజంగి ప్రాథమిక పాఠశాల, కర్లం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, కె.జి.బి.వి పాఠశాల లను సందర్శించారు. ఈసందర్భంగా పాఠశాల ల లో చదువుతున్న 1 నుంచి 5 తరగతులు, 6 నుంచి 10 వ తరగతి విద్యార్థుల విద్యా సామర్థ్యాలను, విద్యా ప్రమాణాల స్థాయిని, ఉపాధ్యాయుల భోధనా నైపుణ్యాలను పరిశీలించారు. ఉపాధ్యాయులు భోదనా నైపుణ్యాల అభివృద్ధి కి తీసుకోవల్సిన విషయాలను కమిటీ సభ్యులు సూచించారు. పరిశీలనలో జిల్లా ఉప విద్యా శాఖాధికారి కేవి రమణ మాట్లాడుతూ డిసెంబర్ 4న జాతీయ ఇచ్చిమెంట్ సర్వే, ప్రహ్ రాష్ట్రీయ సర్వేక్షన్ ఎంపిక చేయబడిన పాఠాశాల లో నిర్వహించడం జరుగుతుందన్నారు. డిసెంబర్ 7 న మెగా పేరెంట్స్ డే అన్ని పాఠాశాల లో నిర్వహించాలని తెలిపారు. డైట్ కళాశాలలో ఈ నెల నవంబర్ 27, 28 లో కళా ఉత్సవాలు జరుగుతాయని, ఈ ఉత్సవాలలో 8, 9, 10, తరగతుల విద్యార్థులు, ఇంటర్మీడియట్ చదువుతున్న విద్యార్థులు పాల్గొన వచ్చని తెలియజేసారు. ఈ కార్యక్రమంలో సమగ్ర శిక్ష సహాయ అధికారులు రామారావు, జగన్ డైట్ అధ్యాపకులు లుక్కు రామకృష్ణ, మండల విద్యా శాఖ అధికారి ఎం బూసి నాయుడు, సీఆర్ ఎంటిలు కంది రామకృష్ణ, పి వినోద్ కుమార్ లు పాల్గొన్నారు.

## తుఫాను పొంచి ఉన్నందున వరి కోతలు మానుకోవాలి

### - వ్యవసాయ శాఖ అధికారి ఎస్ అవినాష్



సీతానగరం, నవంబర్ 25, మేజర్‌న్యూస్

తుఫాన్ పొంచి ఉన్నందున వరి కోతలు మానుకోవాలని మండల వ్యవసాయ శాఖ అధికారి ఎస్ అవినాష్ సోమవారం తెలిపారు. ఈనెల 26, 27 తేదీల్లో తుఫాన్ ప్రభావం వలన వర్షాలు పడే అవకాశం ఉందన్నారు ఈ కారణంగా రైతులు వరి కోతలు మానుకోవాలని చెప్పారు, మండలంలో ఇప్పటికే 40 శాతం కోతలు పూర్తయ్యయన్నారు. పక్వానికి వచ్చిన వరి ని రైతులు తుఫాను ప్రభావం నుంచి రక్షించుకోనుటకు వరి మళ్ల లో నీరును బయటకు తీసివేయాలని తెలియజేశారు. ఇప్పటికే కోతలు పూర్తి చేసిన వారు పనలను మడిలో నే చిన్నచిన్న కుప్పలుగా పెట్టాలన్నారు. ఈ కుప్పలు ఎగిరిపోకుండ టార్పలీన్ తో కప్పాలని చెప్పారు. ఏ కారణం చేత అయినా కోసిన వరి పనలు తడిసిన యెడల వీటిపై ఒక లీడర్ నీటికి 50 గ్రాములు కళ్ళు ఉప్పు కలిపిన ద్రావణం పిచికారి చేయాలన్నారు.

## వి.ఎం.ఆర్.డి.ఏ చైర్మన్‌కు అభినందనలు తెలిపిన కంచర్ల



ఆరిలోవ, నవంబర్ 25, మేజర్‌న్యూస్

వి ఎం ఆర్ డి ఏ చైర్మన్ గా భాద్య తలు స్వీకరించిన ప్రణవ్ గోపాల్ ను ఆంధ్ర ప్రదేశ్ ఫిల్మ్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ చైర్మన్,ఉపకార చారిటబుల్ ట్రస్ట్ అధినే త డా. కంచర్ల అచ్యుతరావు కలసి జ్ఞాపిక అందజేసి, అభినందనలు తెలియజేశారు.

## రాష్ట్రస్థాయి పోటీల్లో సత్తా చాటిన విద్యార్థులు



దుంబ్రిగుడ, నవంబర్ 25, మేజర్‌న్యూస్

రాష్ట్రస్థాయి క్రీడ పోటీల్లో మండలంలోని ఏకలవ్య గురుకుల పాఠశాల విద్యార్థిని విద్యార్థులు క్రీడా పోటీల్లో సత్తా చాటారు.గెలుపొందిన విద్యార్థిని, విద్యార్థులు లాంగ్ జంప్, రన్నింగ్ పోటీలు, వివిధ పోటీల్లో గెలుపొందినవారు. రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికయ్యారు.ఎంపిక పట్ల పాఠశాల ప్రిన్సిపల్ సుమన్ కుమార్ సింగ్,వ్యాయామ ఉపాధ్యాయుడు సునీతదేశ వాల్ సోమవారం అభినందించారు.

## 10వ వార్డులో సమస్యలు పరిశీలన



ఆరిలోవ, నవంబర్ 25, మేజర్‌న్యూస్

జీవీఎంసీ, 10వ వార్డులో గల బిఎన్ఆర్‌నగర్ లో స్థానిక వార్డు కార్పొరేటర్ మద్దిల రామలక్ష్మి రాజశేఖర్ వార్డు సమస్యలో భాగంగా పారిశుద్ధ్యం ఎక్కువ ఉండడంతో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల గురించి తెలుసుకొని వాటిని త్వరి తగతిన పూర్తి చేయవలసిందిగా సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. పదో వార్డు సానిటరీ ఇన్స్పెక్టర్ సోం నాయుడు, బి ఎన్ ఆర్ నగర్ నాయకులు త్రినాథ్ వేమల పైడిరాజు, తెలుగుదేశం నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పెద్దూరులో వనభోజనాలు

### - కార్తీక మాసం సందర్భంగా వనభోజనాలు కార్యక్రమం

### - ఉప సర్పంచ్ తెర్లి ఎల్లంనాయుడు ఆధ్వర్యంలో కార్యక్రమం



గరుగుబిల్లి, నవంబర్ 25, మేజర్‌న్యూస్

కార్తీకమాసం ఆఖరి సోమవారం సందర్భంగా మండల పరిధిలోని ఆయా గ్రామాలలో వనభోజనాలు కార్యక్రమంను నిర్వహించారు. ఈమేరకు ఆయా గ్రామాల సమీపం లోని మామిడి తోటల్లో వనభోజనాలు కార్యక్రమంను నిర్వహించారు. కార్తీక మాసం సందర్భంగా నిర్వహించిన వనభోజనాలు కార్యక్రమంలో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని అన్న ప్రసాదంను స్వీకరించారు. మండల పరిధిలోని పెద్దూరు గ్రామంలో నిర్వహించిన వన భోజనాలు కార్యక్రమం ఉప సర్పంచ్ తెర్లి ఎల్లంనాయుడు ఆధ్వర్యంలో జరిగింది. అదేవిధంగా ఆయా గ్రామాల్లోని శివాలయాల్లోని ఆలయ ప్రాంగణాల్లో అన్న సమారాధన కార్యక్రమం నిర్వహించారు. ఈఅన్న సమారాధన కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో పాల్గొని ప్రసాదంను స్వీకరించారు.

## షిరిడిసాయిబాబా ఆలయంలో ఘనంగా లక్షదీపారాధన

### - అధిక సంఖ్యలో పాల్గొన్న భక్తులు

గరుగుబిల్లి, నవంబర్ 25, మేజర్‌న్యూస్



మండల కేంద్రంలోని శ్రీషిరిడి సాయిబాబా ఆలయంలో కార్తీక మాసం ఆఖరి సోమవారం సందర్భంగా లక్షదీపారా ధన కార్యక్రమంను ఘనంగా నిర్వహించారు. గడిచిన కొద్ది సంవత్సరాలనుంచి కార్తీక మాసం ఆఖరి సోమ వారం నాడు శ్రీషిరిడి సాయిబాబా ఆల యంలో లక్షదీరాధన కార్యక్రమం ను నిర్వహించడం జరుగుతుందని కమిటీ సభ్యులు తెలిపారు. లక్ష దీపారాధన సందర్భంగా శ్రీషిరిడి సాయిబాబా ఆలయంను విద్యుత్తు అలంకర ణతో సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దారు. అదేవిధంగా ఆలయ ప్రాంగణంలో మొత్తం దీపాలను ఏర్పాటు చేశారు. అనంతరం భక్తులు దీపాలను వెలిగించారు. దీపారాధన కార్య క్రమంలో గరుగుబిల్లి, పెద్దూరు, హిక్కింవలస, రావుపల్లి, తదితర గ్రామాలకు చెందిన భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. లక్షదీపా రాధన కార్యక్రమంలో పాల్గొన్న భక్తులకు ఉచిత ప్రసాదంను అందజేశారు.

## వి.ఎం.ఆర్.డి.ఏ చైర్మన్‌కు శుభాకాంక్షలు తెలిపిన తెదేపా నాయకులు

ఆరిలోవ, నవంబర్ 25, మేజర్‌న్యూస్

వి.ఎం.ఆర్.డి.ఏ చైర్మన్ గా పదవి బాధ్యతలు చేపట్టిన వి ఎం ప్రవీణ్ గోపాల్ ను ఉడా కార్యాలయం లో జీవీఎంసీ 10 వ వార్డు కార్పొరేటర్ మద్దిల రామలక్ష్మి రాజశేఖర్, వార్డు అధ్యక్షులు గాడు అప్పలనాయుడు, క్లస్టర్ ఇంచార్జ్ మద్దిల రాజేష్,యూనిట్ ఇంచార్జ్ సిహెచ్ శ్రీనివాస్, లక్ష్మణ్ మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు.



## పెండింగ్ వేతనాలు వెంటనే చెల్లించాలి సిఐటియు ఆధ్వర్యంలో ధర్నా

అనందపురం, నవంబర్ 25, మేజర్‌నూస్



స్కూల్ శానిటేషన్ వర్కర్స్ , వివో ఏలకు 5 నెలలుగా జీతాలు, మధ్యాహ్న భోజనం పథకం కార్మికులకు 2 నెలలు గా జీతాలు, బిల్లులు చెల్లించకపోవడాన్ని నిరసిస్తూ సోమవారం సిఐటియు జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఆనందపురం ఎంఈఓ కార్యాలయం ఎదుట ధర్నా కార్యక్రమం చేశారు అనంతరం ఎంఈఓ కార్యాలయం, విశాఖపట్నం జిల్లా కలెక్టర్కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ఉపాధ్యక్షురాలు మణి మాట్లాడుతూ ముఖ్యమంత్రి అసెంబ్లీ సాక్షిగా ప్రతి ఉద్యోగికి 1 తారీఖున వేతనాలు ఇస్తున్నాము అని చెప్పి ప్రకటించి. ఈ ప్రభుత్వం సాధించిన విజయాల్లో వేతనాలు చెల్లింపు అన్నది ఒక ప్రధాన అంశము అని తెలిపారు. స్కూల్ శానిటేషన్ వర్కర్స్ కు, వివో ఏ లకు, మిడ్ డే మిల్ కార్మికులకు ఎందుకు వేతనాలు రావడం లేదని ప్రశ్నిస్తున్నాం. తక్షణం వేతనాలు చెల్లించే విధంగా ప్రభుత్వం చర్యలు చేపట్టాలని డిమాండ్ చేస్తున్నామని ప్రతి నెల మొదటి వారంలోనే వేతనాలు చెల్లించాలని కోరారు అలాగే వేతనాలు పెంచాలని, పెరిగిన ధరలు కనుగుణంగా మిడ్ డే మిల్ మెనూ ఛార్జీలు పెంచాలని, ప్రభుత్వమే గ్యాస్ సరఫరా చేయాలని కలెక్టర్ స్పందింస్తూ శానిటేషన్ వర్కర్స్ వేతనాలు వారం రోజుల లోపల చెల్లించే విధంగా చర్యలు చేపడతామని హామీ ఇచ్చారు . ఈ కార్యక్రమంలో శానిటేషన్ వర్కర్స్ నాయకులు లక్ష్మి, సుజాత , మిడ్ డే మిల్ యూనియన్ నాయకులు ధనలక్ష్మి ,భవాని ,సావిత్రి, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## ప్రి.జి.ఆర్.ఎస్. అర్జీల పరిష్కారానికి మొదటి ప్రాధాన్యం

### -జిల్లా కలెక్టరు విజయ కృష్ణన్



అనకాపల్లి ప్రతినిధి, నవంబరు 25, మేజర్‌న్యూస్

ప్రజా సమస్యల పరిష్కార వేదిక(పి జి ఆర్ ఎస్) కార్యక్రమంలో వచ్చే అర్జీల పరిష్కారానికి మొదటి ప్రాధాన్యత యివ్వాలని జిల్లా కలెక్టరు విజయ కృష్ణన్ అధికారులను ఆదేశించారు. సోమవారం జిల్లా కలెక్టరు కార్యాలయంలో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో జిల్లా కలెక్టరు విజయ కృష్ణన్, జాయింటు కలెక్టరు ఎం. జాహ్నవి, జిల్లా రెవిన్యూ అధికారి బి. దయానిధి హౌసింగు ప్రోజెక్టు డైరెక్టరు శ్రీనివాసరావు ప్రజల నుండి అర్జీలు స్వీకరించారు. ప్రజలు అందజేసిన అర్జీల గూర్చి సంబంధిత జిల్లా, మండల స్థాయి అధికారులతో మాట్లాడి పరిష్కారానికి ఆదేశాలు జారీచేసారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టరు మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కార వేదిక(పి జి ఆర్ ఎస్) కార్యక్రమంలో వచ్చే అర్జీల పరిష్కారానికి మొదటి ప్రాధాన్యత యివ్వాలని జిల్లా కలెక్టరు తెలిపారు. జిల్లాతో పాటు, ముఖ్యమంత్రి వారి కార్యాలయంనుండి వచ్చే అర్జీలకు అధిక ప్రాధాన్యతనిచ్చి సత్వరమే చర్యలు తీసుకోవాలని తెలిపారు. సోమవారం నిర్వహించే ప్రజా సమస్యల పరిష్కార వేదిక(పి జి ఆర్ ఎస్) కార్యక్రమానికి జిల్లా, మండల స్థాయి అదికారులందరూ తప్పని సరిగా హాజరుకావాలని జిల్లా కలెక్టరు ఆదేశించారు. ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు ప్రజలకు అందుబాటులో ఉండాలని తెలిపారు. మండలంలో అన్నిశాఖల మండల స్థాయి అధికారులు మండల అభివృద్ధి కార్యాలయంలో హాజరు కావాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## ఫీజుల కోసం విద్యార్థులను ఇబ్బంది పెట్టిన, అధిక ఫీజులు వసూలు చేసిన కఠిన చర్యలు

### -జిల్లా కలెక్టరు విజయ క్రిష్ణన్

అనకాపల్లి ప్రతినిధి, నవంబరు 25, మేజర్‌న్యూస్



విద్యార్థులు ఫీజులు చెల్లించలేదని, ఇబ్బందులు పెడితే సంబంధిత విద్యాసంస్థలపై కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్ సోమవారం విడుదల చేసిన ఒక ప్రకటనలో హెచ్చరించారు. రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థుల ఫీజును రియంబర్స్ చేయడానికి అన్ని ఏర్పాట్లు చేసిందని వెల్లడించారు. త్వరలోనే ఫీజులు చెల్లించడం జరుగుతుందని స్పష్టం చేశారు. బకాయి ఫీజులు కూడా చెల్లించడానికి ప్రభుత్వం చర్యలు తీసుకుందన్నారు. ఫీజులు చెల్లించలేదన్న నెపంతో కళాశాలల యాజమాన్యాలు విద్యార్థులను కళాశాలలకు అనుమతించక పోవటం, హాల్ టికెట్లు జారీ చేయకపోవటం, పరీక్షలు రాయనీయకపోవటం లాంటి చర్యలకు పాల్పడితే ఉపేక్షించేది లేదని, సంబంధిత విద్యాసంస్థలపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రతి విద్యార్థి పరీక్షలు రాయడానికి విద్యాసంస్థలు అవకాశం కల్పించాలని స్పష్టం చేశారు. విద్యార్థుల విద్యా సంవత్సరం వృధా కాకుండా విద్యా సంస్థల యాజమాన్యాలు విద్యార్థులను పరీక్షలకు అనుమతించాల్సిందేనని జిల్లా కలెక్టరు స్పష్టం చేసారు. విద్యార్థులను కళాశాల నుండి ఇళ్లకు పంపించరాదని, ఫీజు కడితేనే పరీక్షలకు, ప్రాక్టికల్స్ కు అనుమతిస్తామని విద్యార్థులను ఇబ్బంది పెట్టే సంస్థలపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. ఈ అంశాన్ని ప్రభుత్వ, ప్రైవేట్, ఎయిడెడ్ కార్పొరేట్ లాంటి అన్ని కళాశాలలకు వర్తిస్తుందని, ఆయా కళాశాలల యాజమాన్యాలు గుర్తించి విద్యార్థుల భవిష్యత్తు పట్ల బాధ్యత కలిగి ఉండాలని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. అదేవిధంగా ఈ మధ్య కాలంలో పదవ తరగతి ఫీజులు అధికంగా వసూలు చేస్తున్నట్లు జిల్లా కలెక్టరు నోటీసుకు వచ్చిందని, విచారణలో నిజమని తేలితే సంబంధిత పాఠశాలపై చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ప్రభుత్వ నిబంధనలకు వ్యతిరేకంగా సెలవు రోజులలో క్లాసులు నిర్వహించకూడదని, సెలవురోజులలో క్లాసులు నిర్వహించినట్లయిన కఠినచర్యలు తీసుకోవడం జరుగుతుందని, కళాశాల మరియు పాఠశాల గుర్తింపు రద్దు చేసే విధంగా చర్యలు ఉంటాయని జిల్లా కలెక్టరు హెచ్చరించారు.

## ఆధ్యాత్మికత తోనే మెరుగైన సమాజం

### - బ్రహ్మకుమారిస్ ప్రతినిధి సత్యవతి



రావికమతం, నవంబర్ 25, మేజర్‌న్యూస్

కక్షలు, కార్పన్యాలు, హింసకు తావులేని సమాజం ఆధ్యాత్మికతతోనే సాధ్యమని బ్రహ్మకుమారీస్ విశాఖపట్నం జోన్ ప్రతినిధి బి కే సత్యవతి తెలిపారు. మండల కేంద్రంలో బ్రహ్మకుమారీస్ టీచర్ కంఠంరెడ్డి శ్రీను ఆధ్వర్యంలో సోమవారం కార్తీక వనభోజన సమారాధన నిర్వహించారు. దీనిలో పాల్గొన్న ఆమె మాట్లాడుతూ మెరుగైన సమాజం కోసం బ్రహ్మకుమారిస్ సంస్థ గల్లీ గల్లీలోను పల్లెలోను ఆధ్యాత్మికత ను పెంపొందించేందుకు నిరంతరం కృషిస్తుందన్నారు. ఓం శాంతి పేరుతో సమూహాన్ని ఏర్పాటుచేసి వారికి ఆధ్యాత్మిక జ్ఞానం, రాజయోగం, మెడిటేషన్, దినచర్య, సేవ రంగాలపై శిక్షణ ఇస్తున్నామన్నారు. వీటి ద్వారా కుల, మత రాగా ద్వేష లు లేని సమాజం సాధ్యమన్నారు.

## సమగ్ర కుల గణనకై జిల్లా కలెక్టర్‌కు వినతి పత్రం అందించిన బీసీ నాయకులు

### - ఎన్ని శ్రీనివాసరావు

ఆనందపురం నవంబర్ 25 మేజర్ న్యూస్



కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా జాతీయస్థాయిలో తలపెట్టిన జనగణనతో పాటు సమగ్ర కులగణన జరపాలని, ఆ తరువాతే రాష్ట్రంలో స్థానిక సంస్థలకు ఎన్నికలు నిర్వహించేలా రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేయాలని ఆంధ్రప్రదేశ్ బీసీ సంక్షేమ సంఘం, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎన్ని శ్రీనివాసరావు జిల్లా కలెక్టర్ ను వినతి పత్రం ఇచ్చారు ఈ కార్యక్రమంలో జిల్లాలోని అన్ని నియోజకవర్గాల బీసీ నాయకులు కార్యకర్తలు వందలాదిమంది ప్రదర్శనగా వెళ్ళి కలెక్టర్ ఆఫీసు వద్ద జనగణనతో పాటీ సమగ్ర కుల గణన జరపాలంటూ ,ఆపై జిల్లా అధ్యక్షునితో పాటు ముఖ్య బీసీ నేతలు కలెక్టర్‌ను కలిసి మెమోరాండం సమర్పించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు విలేకరులతో మాట్లాడుతూ బ్రిటిష్ ఇండియా 1931 వరకు జరిపించిన జనగణనలో సమగ్ర కుల గణన తప్ప, ఇప్పటివరకు స్వతంత్ర భారతంలో ఏ ప్రభుత్వాలు సమగ్ర కుల గణన జరిపించలేదన్నారు. అనాదిగా ఆధిపత్యకుల పెత్తందారి శక్తులు, అణగారిన వర్గాల ముఖ్యంగా వెనుకబడిన తరగతులకు చెందిన ఓబీసీలను అణచివేత, పీడన, దోపిడీలకు గురి చేస్తూ. సమాజంలో అట్టడుగుకు నెట్టివేశాయన్నారు. పలు రాజ్యాంగ ప్రకరణల ద్వారా ఎస్సీ, ఎస్టీలకు విద్యా విషయకంగా, సాంఘికంగా వెనుకబడి ఉండటంతో, వారి జనాభా దామాషాలో అన్ని రంగాలలో రిజర్వేషన్లు - రాయితీలు అమలవుతున్నాయని, అదే విధంగా వెనుకబడిన తరగతులకు చెందిన ఓబీసీలకు రాజ్యాంగబద్ధంగా రాయితీలు- రిజర్వేషన్ల కోసం అనేక దశాబ్దాలుగా ఉద్యమాలు చేస్తూనే ఉన్నామన్నారు. దానితో కేంద్ర-రాష్ట్ర ప్రభుత్వాలు పలు ఓబీసీ కమిషన్లు వేసి,వారి స్థితిగతులపై అధ్యయనం చేయించారని, అన్ని కమిషన్లు దేశ జనాభాలో 52 శాతంగా ఓబీసీలు ఉన్నారని, వారికి విద్య- ఉద్యోగ రంగాలతో పాటు, చట్టసభలు, స్థానిక సంస్థలలో ఎస్సీ ఎస్టీల వలెనే, వారి జనాభా దామాషా మేరకు రిజర్వేషన్లతో పాటు బడ్జెట్ లోను, వివిధ పథకాల ద్వారా అన్ని ఆర్థిక అంశాలలోనూ రాయితీలు కల్పించాలని, అందుకు తప్పనిసరిగా సమగ్ర కులగణన జరిపించాలని సిఫారసులు చేశాయన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి ఎన్ని శ్రీనువాసరావు , జిల్లా అధ్యక్షులు పల్లా రమణ, కామన వెంకట సుబ్బారావు గొర్లె శ్రీనివాసనాయుడు, నరేష్, ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ మహిళా కళాశాల అర్థశాస్త్ర విభాగం విద్యార్థుల జిల్లా సహకార బ్యాంకు క్షేత్ర పర్యటన



శ్రీకాకుళం, నవంబర్ 25, మేజర్‌న్యూస్

ప్రభుత్వ మహిళా కళాశాల అర్థశాస్త్ర విభాగం ఆధ్వర్యంలో ఈ దినం అనగా 25- 11 -2024 తేదీన,జిల్లా సహకార బ్యాంక్ కు క్షేత్ర పర్యటన చేయుట జరిగినది. ఈ కార్యక్రమంనకు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కే సూర్యచంద్రరావు క్షేత్ర పర్యటన ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో అర్థశాస్త్ర విభాగాధిపతి శ్రీమతి టీ. ఆదిలక్ష్మి మరియు అర్థ శాస్త్ర అధ్యాపకులు డాక్టర్ బి. ప్రభాకర్ రావు మరియు ఫిఫ్త్ సెమిస్టర్ , బి ఏ హెచ్ సి పి గ్రూపుకు సంబంధించిన 45 మంది విద్యార్థినిలు ఇందులో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా సహకార బ్యాంకు చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ వరప్రసాద్ మాట్లాడుతూ భారతదేశము అత్యంత శక్తివంతమైన ఐదవ పెద్ద ఆర్థిక వ్యవస్థగా మారడంలో సహకార బ్యాంకుల పాత్ర ఎంతైనా ఉన్నదని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సహకార బ్యాంక్ ఆవశ్యకత మరియు అర్థశాస్త్రం యొక్క ఉపయోగం ను విద్యార్థులకు ఉన్న అవకాశాలు గూర్చి బ్యాంకు ఉన్నతాధికారి రమేష్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో విద్యార్థినిలు ఇది అంశాలకు సంబంధించిన ప్రశ్నలు అడిగి తెలుసుకోగలిగారు క్షేత్ర పర్యటన చేయడం ద్వారా తమకు చాలా విషయాల పట్ల అవగాహన కలిగిందని విద్యార్థుల ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో అర్థశాస్త్రద్యాపకులు శ్రీమతి ఆదిలక్ష్మి మరియు డాక్టర్ బి ప్రభాకర్ రావు తమ కళాశాల విద్యార్థినిలకు సైబర్ సెక్యూరిటీ మరియు వ్యవసాయదారులకు అవసరమైన రుణసహాయ, సహకారాలను ఏ విధముగా సమకూరుస్తుందో తెలియజేసిన,జిల్లా సహకార బ్యాంకు సిబ్బందికి ధన్యవాదాలు తెలియజేశారు.

## నాటు సారా కేంద్రాలపై దాడులు

మెలియాపుట్టి, నవంబర్ 25, మేజర్‌న్యూస్



మెళియాపుట్టి మండలం సవర కొత్తూరు గ్రామంలో సోమవారం ఎక్సైజ్ అధికారులు దాడులు నిర్వహించారు. ఈమేరకు టెక్కలి ఎక్సైజ్ సీఐ మీరా సాహెబ్ వివరాలు వెల్లడించారు. ఈ దాడుల్లో 500 లీటర్ల బెల్లం ఊటతో పాటు 10 లీటర్ల నాటుసారాను స్వాధీనం చేసుకుని ధ్వంసం చేసినట్లు సీఐ చెప్పారు. నాటు సారా తయారు చేస్తే సమాచారం అందించాలని సిఐ కోరారు. నాటు సారా తయారు చేసిన విక్రయించిన కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. దాడుల్లో టెక్కలి, నరసన్నపేట ఎక్సైజ్ ఎస్ఐలు పి.సత్యనారాయణమూర్తి, గురుమూర్తి, సిబ్బంది ఉన్నారు

## ఉత్తమ ఫలితాలే లక్ష్యం

### - జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్



శ్రీకాకుళం, నవంబర్ 25, మేజర్‌న్యూస్

ప్రభుత్వ జూనియర్ కళాశాలల విద్యార్థుల్లో ఉత్తీర్ణత శాతం పెరిగేలా బోధన కొనసాగాలని జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ ఆయా కళాశాలల ప్రిన్సిపాల్ లను ఆదేశించారు. కలెక్టర్ కార్యాలయంలో సోమవారం సాయంత్రం జరిగిన ప్రభుత్వ జూనియర్ కళాశాలల ప్రిన్సిపాల్ ల సమావేశంలో ఆయన మాట్లాడారు. చదువులో వెనుకబడిన విద్యార్థులకు ప్రత్యేక తరగతులు నిర్వహించాలని, విద్యా ప్రమాణాలు పెంచేందుకు కృషి చేయాలని అన్నారు. ఈ విద్యా సంవత్సర వార్షిక ఫలితాల్లో ఉత్తమ ఫలితాల సాధనే లక్ష్యంగా ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. నిర్ణీత గడువులోగా సిలబస్ పూర్తిచేసి విద్యార్థులను పరీక్షలకు సిద్ధం చేయాలన్నారు. చదువుతో పాటు విద్యార్థుల నడవడికపై కూడా అధ్యాపకులు దృష్టి పెట్టాలని ఆదేశించారు. చెడు వ్యసనాల బారిన పడకుండా, వ్యక్తిత్వ వికాసం పెంపొందేలా శిక్షణ ఇవ్వాలన్నారు. ప్రభుత్వ కళాశాలల్లో ఉత్తీర్ణత శాతం పెరిగితే అడ్మిషన్ల సంఖ్య కూడా పెరిగే అవకాశం ఉంటుందని చెప్పారు. విద్యార్థులు కళాశాలలకు చేరుకునేందుకు ఆర్టీసీ మెరుగైన రవాణా సౌకర్యాలు కల్పించాలని సూచించారు. కళాశాలల్లో మధ్యాహ్న భోజనం, మంచినీరు, పారిశుద్ధ్యం, మరుగుదొడ్లు తదితర అంశాల గురించి అడిగి తెలుసుకున్నారు. సమీక్షకు జిల్లాలోని 38 ప్రభుత్వ జూనియర్ కళాశాలల ప్రిన్సిపల్స్, జిల్లా ఇంటర్మీడియట్ విద్యాశాఖ అధికారి(డీఐఈఓ) ఎస్. తవిటి నాయుడు, ఆర్ఐఓ పి.దుర్గారావు, ఆర్టిసి డిఎం శర్మ తదితరులు హాజరయ్యారు.

## రోగగ్రస్తులను గుర్తించి త్వరిత గతిన పరిష్కరించండి

### - కిడ్నీ వ్యాధిగ్రస్తులకు అండగా నిలవండి- జిల్లా న్యాయ సేవాధికార సంస్థ, చైర్మన్, జిల్లా ప్రధాన న్యాయమూర్తి, జూనైద్ అహ్మద్ మౌలానా

శ్రీకాకుళం, నవంబర్ 25, మేజర్‌న్యూస్



ఉద్దానం ప్రాంతంలో పెరుగుతున్న కిడ్నీ బాధితులను రోగగ్రస్తులను నిరంతరం పర్యవేక్షించి వారి యొక్క రోగాన్ని కుదుటపరిచేలా చేసే బాధ్యత మనందరికీ ఉంది అని తెలిపారు. ఉద్దానం కమిటీలో గల డాక్టర్లు, నెఫ్రాలజిస్టులు, సైకాలజిస్టులు, ఫ్యాక్టరీస్ డిపార్మెంట్, ప్రత్యేకంగా వారిపై దృష్టి పెట్టాలని కోరారు. అచట గల సమస్యలను గూర్చి అడిగి తెలుసుకుని వాటికి గాను సూచనలు ఇస్తూ అవసరమగు పరికరాలు గూర్చి అడిగి తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో 4వ అదనపు జిల్లా జడ్జి యస్ యం ఫణి కుమార్, జిల్లా కార్యదర్శి న్యాయ సేవాధికార సంస్థ ఆర్.సన్యాసి నాయుడు, మెడికల్ డిపార్మెంట్ , ఫ్యాక్టరీస్ డిపార్మెంట్, రెవిన్యూ డిపార్మెంట్ వారు పాల్గొన్నారు.

## మహిళా కళాశాల విద్యార్థులకు "గివింగ్ వింగ్స్‌టు డ్రీమ్స్ 2024" అవార్డు



శ్రీకాకుళం, నవంబర్ 25, మేజర్‌న్యూస్

ప్రభుత్వ మహిళా మహిళా కళాశాల శ్రీకాకుళం లోని ఐదు మంది విద్యార్థులు "గివింగ్ వింగ్స్ టు డ్రీమ్స్ 2024" అవార్డును కేంద్ర పౌర విమానయాన శాఖ కార్యదర్శి 'ఉమ్లున్మాంగ్ ఉల్మాంగ్ 'గారి చేతుల మీదుగా అందుకున్నారు. 'మినిస్ట్రీ ఆఫ్ సివిల్ ఏవియేషన్ గవర్నమెంట్ ఆఫ్ ఇండియా' మరియు 'ఉమెన్ ఇన్ ఏవియేషన్ ఇండియా' వారు విమానయాన రంగంలో మహిళలను ప్రోత్సహించాలనే ఉద్దేశంతో ఒక' వ్యాసరచన' పోటీ నిర్వహించారు. ఈ పోటీలో మన జిల్లా నుండి వివిధ ప్రభుత్వ ,ప్రైవేటు డిగ్రీ కళాశాలల నుండి వచ్చిన విద్యార్థులు పాల్గొన్నారు. వారిలో ప్రభుత్వ మహిళా కళాశాల నుండి, పి. అనిత (సెకండ్ బిఏ స్పెషల్ ఇంగ్లీష్)బీ పి. నాగమణి (సెకండ్ బికాం), జి. గంగోత్రి (సెకండ్ బికామ్) వై. జ్యోత్స్న సెకండ్( బిఎస్సి మ్యాథ్స్), వై .అఖిల (ఫైనల్ బీఎస్సీ. ఎంపీసీఎస్) మొదలైన విద్యార్థినులు వ్యాసరచనలో విజేతలయ్యారు. వీరు 21వ తేదీ ఢిల్లీకి వెళ్లారు అక్కడ మొదటి రోజు అవార్డు నందుకున్నారు. తర్వాత ఢిల్లీలో ఉన్న అక్షరధామ్, రాష్ట్రపతి భవన్ ,నరేంద్ర మోడీ మ్యూజియం, మార్క్ ఆఫీస్, మొదలైన పర్యాటక ప్రదేశాలను మిగిలిన రెండు రోజులు సందర్శించారు. తర్వాత 23వ తేదీన తిరిగి వచ్చారు. ఈ సందర్భంగా విజేతలైన విద్యార్థినులను కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె సూర్యచంద్ర రావు అభినందిస్తూ -విద్యార్థి దశలో సాధించిన ఈ విజయము వారి జీవితంలో మరెన్నో విజయాలకు కారణమవుతుందని, ప్రభుత్వ మహిళా కళాశాల విద్యార్థుల సర్వతో ముఖాభివృద్ధికి కృషి చేస్తుందని అనడానికి ఈ సంఘటన ఒక నిదర్శనమని ఆయన అన్నారు. . కామర్స్ శాకాధిపతి లబ్బ. కృష్ణారావు ఈ సందర్భంగా విద్యార్థినులను అభినందించారు. ఇంకా ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ పి .శంకరనారాయణ , ఆకాడమిక్ కో ఆర్డినేటర్ సిహెచ్. కృష్ణారావు , ఐక్యూఏసి కో-ఆర్డినేటర్ ఎస్ .పద్మావతి మరియు కళాశాలలోని అధ్యాపకులు ఈ సందర్భంగా విద్యార్థినులను అభినందించారు.

## ప్రతి ఒక్కరూ పుస్తకాలు చదవాలి : ఎంపీడీవో

మెలియాపుట్టి, నవంబర్ 25, మేజర్‌న్యూస్





ప్రతి ఒక్కరూ పుస్తకాలు చదివి విజ్ఞానాన్ని పెంపొందించుకోవాలని ఎంపీడీవో పి. నరసింహ ప్రసాద్, ఎంఈఓ.ఎస్. దేవేందర్ రావు, ఎస్ ఐ. రమేష్ బాబులు అన్నారు. సోమవారం మెలియాపుట్టి మండల కేంద్రంలో విశాలాంధ్ర బుక్ హౌస్ సంచార వాహ నాన్ని వారు ప్రారంభించారు. వారు మాట్లాడుతూ విశాలాంధ్ర సంస్థ గ్రామీణ ప్రాంతాల ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా అన్ని రకాల గ్రంథాలు, పోటీ పరీక్షలకు అవసరమైన పుస్తకాలతో పాటు ఇతర పుస్తకాలను విశాలాంధ్ర బుక్ హౌస్ సంచార వాహనం ద్వారా అందించడం చాలా శుభ పరిణామం అన్నారు. పుస్తక పఠనం వల్ల మనుషుల వ్యక్తిత్వాలు, సమాజం, వివిధ అంశాల పట్ల అవగా హన జ్ఞానం వస్తుందన్నారు.ఈ కార్యక్రమంలో విశ్రాంత ఉపాధ్యాయులు బైరిసింగి లక్ష్మీనారాయణ, యెచ్చిన రాజమోహన్ రావు, సత్యనారాయణ రథో, వెంకట్రావు, కిరణ్, శ్రీను, ఎంవి, దుర్యోధన, మురళి, మాడుగుల వరప్రసాదరావు,శ్రీరామ్ చాణుక్య, డోల క్రాంతి కుమార్ ,సంచార వాహనం ఇంచార్జ్ నషీర్, విద్యార్థులు ,తదితరులు పాల్గొన్నారు.

## నేడు ఎమ్మెల్యే చేతుల మీదుగా ధాన్యం కొనుగోలు కేంద్రం ఏర్పాటు

పూసపాటిరేగ, నవంబర్ 25, మేజర్‌న్యూస్

మండలంలోని రెల్లివలస గ్రామంలో ఎమ్మెల్యే లోకం నాగ మాధవి చేతుల మీదుగా ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేయనున్నట్లు మండల వ్యవసాయ అధికారిని నీలిమ తెలిపారు. ఈ కార్యక్రమానికి రైతుల హాజరై ధాన్యం కొనుగో లుకు సంబంధించిన వివరాలను తెలుసుకొని, తమకు పండిన పంట ద్వారా రైతు కొనుగోలు కేంద్రాల ద్వారా ప్రభుత్వం కల్పించిన మద్దతు ధరను సద్వినియోగం చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారిని నిలువ స్పష్టం చేశారు.

## భక్తులతో కిటకిటశివాలయాలు



రామభద్రపురం, నవంబర్ 25, మేజర్‌న్యూస్

మండలంలో ఉన్న పలు శివాలయాలు భక్తులతో కిటకిటలాడాయి ఆకర్ సోమవారం కావడంతో మండ లం ఉన్న శివాలయాలు రామభద్రపురం, నరసాపురం, కొట్టక్కి, కొత్తరేగ, ఆరికతోట శివాలయంలో తెల్లవారుజాము నుండి అభిషేకాలతో పూజలు నిర్వహి ంచారు. కొత్త రేగ గ్రామంలో ఉన్నటువంటి ఉమా మహేశ్వర దేవాలయంల ఉదయం నుండి పురోహితు లు ప్రభాకర్ శర్మ ఆధ్వర్యంలో స్వామివారికి అభిషేకాలు నిర్వహించారు. ఆలయం వద్ద భక్తులకు ప్రసాదం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## సాఫ్ట్ బాల్ పోటీల్లో విద్యార్థుల ప్రతిభ



రామభద్రపురం, నవంబర్ 25, మేజర్‌న్యూస్

స్కూల్ గేమ్స్ అండర్ 17 బాయ్స్ సాఫ్ట్.బాల్ పోటీల్లో ఆరికతోట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు ప్రథమస్థానం సాధించారు. ఈ 23,24,25తేదీల్లో అనంతపూరం జిల్లాలో జరిగిన పోటీల్లో ఎం.జ్యోతిప్రకాష్,టి.తేజ,డి.రాఘవ సాఫ్ట్బాల్ పోటీల్లోపాల్గొని ప్రథమ స్థానం నిలిచారు.వీరికి ప్రధానోపాధ్యాయులు అభినందించారు.

## కానరాని స్త్రీ హింస వ్యతిరేక దినోత్సవం

నరసన్నపేట, నవంబర్ 25, మేజర్‌న్యూస్

నరసన్నపేట మండలంలో జెండర్ ఆధారిత హింసకు వ్యతిరేకంగా అవగాహన కల్పించవలసిన అధికారులు తూతూ మంత్రపు ర్యాలీతో మమ అనిపించారు. అంతర్జాతీయ స్త్రీ హింస వ్యతిరేఖ దినోత్సవం పురస్కరించుకొని మహిళలపై జరుగుతున్న హింసకు వ్యతిరేకంగా ప్రజలను అవగాహన కల్పించవలసిన అధికారులు దృష్టి సారించలేదని స్థానికులుఆవేదన వ్యక్తం చేశారు. మహిళలపై జరుగుతున్న అకృత్యాలకు ప్రభుత్వాలు ఇటువంటి కార్యక్రమాలు నిర్వహిస్తూ ఉంటే కొన్ని మండలాల్లో పూర్తిగా వీటిపై అవగాహన లేకపోవడం విడ్డూరం.

## ఎమ్మెల్యే బేబినాయనను మర్యాదపూర్వకంగా కలిసిన జిల్లా విద్యాశాఖాధికారి నాయుడు

బొబ్బిలి, నవంబర్ 25, మేజర్‌న్యూస్



జిల్లా విద్యాశాఖాధికారి యు. మాణిక్యం నాయుడు సోమవారం బొబ్బిలి కోటలో ఎమ్మెల్యే ఆర్ ఎస్ కె కె రంగారావు (బేబినాయన) ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా డఇఓ నాయుడు మాట్లాడుతూ ఈ నెల 7 వి తేదీ న జరగనున్న తల్లి తండ్రుల మెగా సమావేశం నకు రావాలని ఎమ్మెల్యే బేబినాయన ను ఆహ్వానించినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎంఇఓ లు లక్ష్మణరావు,మధు, ప్రభాకరరావు, కొల్లి రామారావు, చైతన్య విద్యా నికేతన్ ప్రతినిధి గౌరి శంకర్రావు తదితరులు పాల్గొన్నారు.

## ఆమిటిలో కార్తీక వన భోజన కార్యక్రమం



తెర్లాం, నవంబర్ 25, మేజర్‌న్యూస్

కార్తీక మాసం నాల్గో సోమవారంలో ఆమిటి సమీపంలో గల మామిడి తోటలో కార్తీక వన భోజన కార్య క్రమం విజయ వంతంగా జరిగింది. ఈ కార్యక్రమంలో ఆబాల గోపాల సైతం వన మహోత్సవలో పలు రకాల ఆట పాటలు నిర్వహి ంచి వన భోజన కార్య క్రమం నిర్విఘ్నంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉద్యోగులు వ్యాపారస్తులు యువత మహిళలు పిల్లలు తదితరులు పాల్గొన్నారు.

## నేడు ఎమ్మెల్యే బేబీ నాయన చేతులు మీదుగా ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

బాడంగి, నవంబర్ 25, మేజర్‌న్యూస్

ఎమ్మెల్యే బేబీ నాయన చేతులు మీదుగా మంగళవారం ఉదయం 10 గంటలకి ధాన్యం కొనుగోలు కేంద్రం బాడంగి సచివాలయం పరిధిలో ప్రారంభించ బడుతుందని ఎం ఏ ఓ కే శిరీష అన్నారు.

## వైభవంగా గౌరమ్మ ఊరేగింపు అన్న సమారాధన పాలొన్న ఎమ్మెల్యే కోళ్ల

లక్కవరపుకోట, నవంబర్ 25, మేజర్‌న్యూస్

మండలములోని రంగ రాయపురం గ్రామంలో సోమవారంగౌరీ పరమేశ్వ రుల ఊరేగింపు వైభవంగా నిర్వహించారు గ్రామానికి చెందిన మాజీ జడ్పీటీసీ కరెడ్ల ఈశ్వరరావు సర్పంచ్ రామలక్ష్మి ఇతర గ్రామ పెద్దల ఆధ్వర్యములో జరిగిన గౌరమ్మ పూజలలో అన్నసమారాధనలో ఎమ్మెల్యే కోళ్ల లలిత కుమారి పాల్గొన్నారు అలాగే మాజీ ఎంపీపీ కొల్లి రమణ మూర్తి మండల టీడీపీ పార్టీ అధ్యక్షులు మళు నాయుడు ఎంపీటీసీ భర్త జగ్గన్నదొర ఇతర గ్రామ పెద్దలు నాయకులూ అధికారులు పాల్గొన్నారు గౌరమ్మ ఊరేగింపు మేళ తాళాలతో యూవత మహిళలు పాల్గొని నిమజ్జనానికి సాగనంపారు పాడి పంటలు నిండుగా కలిగి గ్రామము సమృద్ధిగా అభివృద్ధి చెందాలి అనే భావనతో గౌరమ్మను గ్రామము లో నెలకొల్పి కొన్నాళ్ళు పూజలు నిర్వహించి ఊరేగింపుగా సాగనంపడము ఆన వాయితీ.

## జెండర్ ఆధారితపై భారీ ర్యాలీ మానవ హారం

తెర్లాం, నవంబర్ 25, మేజర్‌న్యూస్

కేంద్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు సోమవారం స్థానిక వెలుగు కార్యాలయం నుంచి గ్రామంలో కి జెండర్ ఆధారిత పై భారీ ర్యాలీ మానవ హారం నిర్వహించారు. మహిళా హక్కులు సాధనకు అధికార అన దికారులతోప్రతిజ్ఞ చేయించారు. దాదాపు నెల రోజుల పాటు జరిగే ఈ జెండర్ ఆధారిత కార్యక్రమం విజయ వంతం చేసేందుకు అన్ని వర్గాల ప్రజలు సహకరించ రించాలని అధికారులు కోరారు. కార్య క్రమంలో ఎంపిడివో రేగి రాంబాబు తహసీల్దార్ హేమంత్ కుమార్ ఎస్. ఐ. సాగర్ బాబు విద్యా శాఖాధికారి జె.త్రినాథ రావు మహిళా స్త్రీ శిశు సంక్షేమ అధికారిని ఉషారాణి వెలుగు ఎ.పి.ఎం తామరాపల్లి రాము అధికార అనదికారులు తదితరులు పాల్గొన్నారు.



## భామినిలో ప్రత్తి కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేయండి

### - ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం డిమాండ్



కొత్తూరు, నవంబర్ 25, మేజర్‌న్యూస్

పార్వతీపురం మన్యం జిల్లా భామిని మండల ప్రధాన కేంద్రంలో ప్రత్తి కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేయాలని ఆంధ్ర ప్రదేశ్ రైతు సంఘం మండల అధ్యక్షులు గరుగువెల్లి వెంకట లక్ష్మీపతి నాయుడు ప్రభుత్వానికి డిమాండ్ చేశారు.ఆయన మీడియా సమావేశం లో ఆయన మాట్లాడుతూ భామిని మండలంలో సుమారు ఐదు వేల ఎకరాల విస్తీర్ణంలో ప్రత్తి సాగుచేస్తున్నారని ప్రత్తి కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేయకపోవడం వలన దళారులు సిండికేట్ గా ఏర్పడి వారు చెప్పే ధర అమ్మాల్సిన దుస్థితి ఏర్పడిందని ఆయన ఆ ప్రకటనలో ఆరోపించారు.దీనివలన ప్రభుత్వం ప్రకటించిన మద్దత్తు ధర రైతులకు దక్కడం లేదని అయనన్నారు. ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం మండల అధ్యక్ష కార్యదర్సులు వెంకట లక్ష్మీపతి నాయుడు, కొత్త కోట బాబూరవు నాయుడు, ఆధ్వర్యంలో తహసీల్దార్‌కు వినతి పత్రం అందజేశారు.ఈ సందర్బంగా జిల్లా కార్యదర్శి బుడితీ అప్పలనాయుడు మాట్లాడుతూ స్థానిక మార్కెట్ యార్డ్ ఏ డి కొనుగోలు కేంద్రానికి అవసరమైన గోడౌన్ ఇతర సదుపాయాలు సమకూర్చాలిసింది పోయి తాత్సరం చేయడం వల్ల గత్యంతరం లేని పరిస్థితుల్లో దళారుల సిండికేట్‌కు వెయ్యి రూపాయలు నుండి పదిహేను వందల రూపాయలకు తక్కువ ధరకు అమ్ముతున్నా అధికారులు మీన మీన మేషాలు లెక్కిసున్నారని ఆయన ఆరోపించారు. .కొనుగోలు కేంద్రం ఏర్పాటు కు భారత కాటన్ కార్పొరేషన్ చొరవ అవసరమని తాము ఈ విషయం లో చేసేది ఏమీ లేదని అన్నారు. కొనుగోలు కేంద్రం ఏర్పాటు విషయంలో ఇక్కడి పరిస్థితులుపై జిల్లా కలెక్టర్ కు, కమిషనర్ దృష్టి కి తీసుకు వెళ్లేందుకు నివేదిక పంపిస్తామని తెలిపారు. కొనుగోలు కేంద్రం ఏర్పాటు కు చూడాల్సిన భాధ్యత ఏ యం సి ఎడి గారిదని సమాధానం ఇచ్చారు. రెండుశాఖల మధ్య సమన్వయం లోపం వల్ల ప్రత్తి రైతులను దళారీలు పాలు చేస్తున్న నేపథ్యంలో జిల్లా కలెక్టర్, జాయింట్ కలెక్టర్‌కు సమస్య వివరించి కొనుగోలు కేంద్రం ఏర్పాటు ఆవశ్యకత వివరిస్థామన్నారు.

## నిరుద్యోగ సమస్యపై చర్యలు చేపడతా..



### - మంత్రి అచ్చెన్నాయుడు

కోటబొమ్మాళి, నవంబరు 25, మేజర్‌న్యూస్

రాష్ట్రంలో ఉద్యోగాలు లేక చాలా మంది నిరుద్యోగులు ఉన్నారని వారికి ప్రభుత్వ, ప్రైవేటు ఉద్యోగాలతోపాటు స్వయం ఉపాది అందించేందుకు చర్యలు చేపడతామని రాష్ట్ర వ్యవసాయశాఖ, మత్స్యకార, పశుసంవర్ధకశాఖామంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు అన్నారు. మండలం నిమ్మాడ తన క్యాంపు కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజా దర్బారులో నిరుద్యోగులతో పాటు టెక్కలి, సంతబొమ్మాళి, నందిగాం, కోటబొమ్మాళి మండలాలనుంచి వచ్చిన ప్రజలు నుంచి ఆయన వినతులు స్వీకరించి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైకాపా పాలనలో ఉద్యోగాలు లేక నిరుద్యోగ సమస్య పెరిగిపోయిందని దీనిపై ఇప్పటికే ప్రభుత్వం చర్యలు చేపట్టిందని నిరుద్యోగులకు త్వరలో ఆదుకుంటామన్నారు. ఈ సందర్భంగా సమస్యలకు సంబందించిన అధికారులతో మాట్లాడి సమస్యలు పరిష్కరించాలని అధికారులకు సూచించారు. గ్రామాలలో సమస్యలు ఉంటే విడతల వారీగా పరిష్కరిస్తానని కార్యకర్తలకు సూచించారు. ఇక నుంచి నేను ఉదయం పూట కార్యకర్తలు, ప్రజలు సమస్యలు వినతలు తీసుకుంటానని, రెండవ పూట గ్రామాల్లో పర్యటించి గ్రామ పరిస్థితులను తెలుసుకొని పరిష్కరిస్తానని నాయకులకు సూచించారు.

## షణ్ముఖ మాస్టర్‌కు బహుమతులు



కోటబొమ్మాళి, నవంబరు 25, మేజర్‌న్యూస్

యుటీఎఫ్ స్వర్ణోత్సవాల సందర్భంగా ఉపాధ్యాయులకు నిర్వహించిన జిల్లా సాంస్కృతిక పోటీలల్లో మండలం కొత్తపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన ఆంగ్ల ఉపాధ్యాయులు షణ్ముఖ మాస్టర్‌కు మూడు బహుమతులను యుటీఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు ఎన్. వెంటేశ్వరరావు సోమవారం అందజేశారు. హరిపురం జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో రెండు రోజులగా జరిగిన యుటీఎఫ్ స్వర్ణోత్సవ వేడుకలలో ఉపాధ్యాయులకు నిర్వహించిన నాటికలు, అభ్యుదయ గీతాలు, మిమిక్రీ పోటీలలో షణ్ముఖ మాస్టర్ గెలిపొందారు. ఒకే వ్యక్తి మూడు విభాగాలలో గెలవటం, అతనికి కళల పట్ల వున్న ఆసక్తిని తెలపడమే కాక ఆ కళాభిరుచిని బోధనాభ్యసన ప్రక్రియలలో వాడటం అనేది హర్షణీయం ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లాస్థాయి, మండల స్థాయి యుటీఎఫ్ నాయకులు మరియు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



## శివనామస్మరణతో మార్మోగిన శివాలయాలు

కోటబొమ్మాళి, నవంబరు 25, మేజర్‌న్యూస్

కార్తీక మాసం అఖరి సోమవారం సందర్భంగా కోటబొమ్మాళి మండలంలోని శివాలయాల్లో భక్తులు శివనామస్మరణతో మార్మోగాయి. స్థానిక ఉమా మల్లేశ్వరస్వామి ఆలయంలో వేకువజామున 3 గంటలనుంచే భక్తులు క్యూ కట్టారు. భక్తులు రద్దీని చూసి ఆలయకార్య నిర్వహాధికారి వాకచర్ల రాధాక్రిష్ణ, సిబ్బంది భక్తులకు ఎలాంటి ఇబ్బంది కలగకు ండా తగు జాగ్రత్తలు తీసుకున్నారు. రొక్కం అచ్యుత్ రావు దొర అద్వర్యం లో మల్లికార్జున స్వామి దేవాలయ ప్రాంగ ణంలో కార్తీక మాసం 4 వ సోమవారం సందర్భంగా సుమారు 4వేలు మందికి మహాన్నదానం ఏర్పాటు చేశారు. కురు డు పంచా యతీ మరియు చుట్టుపక్కల పంచాయతీ నుండి వచ్చారు. అలాగే నాళ్ల ఆదినారాయణ (చిన్ని ) ఆధ్వర్యంలో భక్తి గీతాలు భజన గీతాలు కడు రమ్యంగా ప్రదర్శించారు. అలాగే సుబ్బరావుపేట, చవితిపేట, చిట్టేవలస, దంత, లఖందిడ్డి, కురుడు, లఖందిడ్డి, హరిశ్చంద్రపురం తదితర గ్రామాల్లో గల శివాలయాల్లో భక్తులు అభిషేక పూజలతో శివనామస్మరణ చేశారు.

## నేడు కళ్యాణ వేంకటేశ్వరస్వామి ఆలయంలో లక్ష తులసి పూజ

బొబ్బిలి, నవంబర్ 25, మేజర్‌న్యూస్

బొబ్బిలి కంచర వీధిలో వేంచేసి ఉన్న శ్రీ భూ నీలా సమేత శ్రీ కల్యాణ వెంకటేశ్వర స్వామి వారి దేవాలయంలో తేది 26 మంగళవారం బహుళ ఏకాదశి సందర్భముగా ఉదయం 9.30గంటలకు లక్ష తులసి పూజ జరుగును.కావున భక్తులందరూ పాల్గొని స్వామివారి మంగళా శాసనములు పొందవలసిందిగా ఆలయ ధర్మకర్తలు కోరుతున్నారు.



## మహిళలను గౌరవించాలి

మెలియాపుట్టి, నవంబర్ 25, మేజర్‌న్యూస్

మహిళలపై వివక్షత చూపరాదని, మహిళలను గౌరవించాలని మెలియాపుట్టి ఎంపీడీవో పి నరసింహ ప్రసాద్, వెలుగు ఏపిఎం త్రినాధమ్మ అన్నారు. సోమవారం అంతర్జాతీయ స్త్రీ హింస నిరోధక దినోత్సవం సందర్భంగా మెలియాపుట్టి మండల కేంద్రంలో మహిళా సమైక్య ఆధ్వర్యంలో పలు నినాదాలు చేస్తూ ర్యాలీ చేపట్టి, ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా మహిళలను గౌరవించాలని అన్నారు. ఈ కార్యక్ర మంలో ఎంఈఓ లు ఎస్ దేవేంద్రరావు ,ఎం పద్మనాభరావు, ఐసిడిఎస్ సూపర్వైజర్ రేణుక ,అమరావతి ,ఎంఎంఎస్ అధ్యక్షురాలు శాంతి కుమారి, పార్వతి, మహిళా పోలీస్ భారతి, తదితరులు పాల్గొన్నారు.

## జిందాల్ ఇండియా ఆధ్వర్యంలో రిటైలర్ మీట్ 'మిలాప్' నిర్వహణ

విశాఖపట్నం, నవంబర్ 25, మేజర్‌న్యూస్

డౌన్ స్ట్రీమ్ ఉక్కు ఉత్పత్తుల తయారీదారులలో ఒకటైన , జిందాల్ (ఇండియా) లిమిటెడ్ నగరంలోని ఓ హెూటల్ లో కంపెనీ రిటైలర్ మీట్ "మిలాప్" కార్యక్రమంను సోమవారం నిర్వహించింది. ఈ సందర్భంగా జిందాల్ ఉత్తరాంధ్ర ప్రతినిధి మాట్లాడుతూ ఈ ప్రాంతంలోని ప్రముఖ రిటైలర్‌లను కలవటం తో పాటుగా వారితో తగు చర్చలు చేసే అవకాశం కూడా కలిగిందన్నారు. జిందాల్ (ఇండియా) లిమిటెడ్ నిర్వహించే ఈ కార్యక్రమాలు , ఈ ప్రాంతంలో తన కార్యకలాపాలను మరింత పటిష్టం చేసుకోవడానికి, భారతదేశం అంతటా దాని భౌగోళిక ఉనికిని విస్తరించడానికి కంపెనీ చేస్తున్న ప్రయత్నానికి అనుగుణంగా ఉన్నాయన్నారు. కంపెనీ రిటైలర్‌లకు జిందాల్ న్యూకలర్ ప్లస్ గురించి వివరించారు. ఇది అధునాతన సాంకేతికత, సౌందర్య వైవిధ్యత దీర్ఘకాలిక మన్నిక కలయికను అందించే ప్రీమియం కోటెడ్ స్టీల్ ఉత్పత్తుల యొక్క శ్రేష్టతను సూచిస్తుందన్నారు. జిందాల్ (ఇండియా) లిమిటెడ్ నుండి అందించబడిన ఉత్పత్తి, ప్రత్యేక పూత ప్రక్రియతో రూపొందించబడిందనీ, ఇది ఉక్కు షీట్ తుప్పు రంగు క్షీణతకు అనూహ్యంగా నిరోధకతను కలిగిస్తుందనీ తెలిపారు. మిలాప్రిటైలర్ మీట్ అనేది జిందాల్ (ఇండియా) లిమిటెడ్ ప్రీమియం ఆఫర్‌లు తమ కొత్త ఆవిష్కరణల గురించి ఈ ప్రాంతంలోని రిటైలర్‌లకు అవగాహన కల్పించడానికి ఒక ముందడుగు అని, , మా ఉనికిని మరింత బలోపేతం చేసుకోవాలని మేము లక్ష్యంగా పెట్టుకున్నామనీ చెప్పారు. ఇటీవలే కంపెనీ 0.6 మిలియన్ మెట్రిక్ టన్నుల (ఎం. టి) వ్యూహాత్మక సామర్థ్య విస్తరణను ప్రకటించిందన్నారు. దీని ప్రస్తుత సామర్థ్యం సంవత్సరానికి 1 మిలియన్ ఎం. టి నుండి 60 శాతం పెరుగుదలతో రూ. 1,500 కోట్లకు పైగా కాపెక్స్ ఖర్చుతో ఉందన్నారు. ఈ కార్యక్రమంలో జోనల్ సేల్స్ హెడ్ స్టేట్ సేల్స్ హెడ్‌లతో కూడిన కంపెనీ సీనియర్ అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా డౌన్ స్ట్రీమ్ ఉక్కు ఉత్పత్తుల తయారీదారు దాని అధునాతన పూతతో కూడిన ఉక్కు ఉత్పత్తుల శ్రేణిని ప్రదర్శించారు. జై కపీస్ అసోసియేట్స్ సహకారంతో నిర్వహించిన ఈ కార్యక్రమానికి రిటైలర్లు హాజరయ్యారు.



## ఘనంగా శేష వాహనంపై తెప్పోత్సవం..

నరసన్నపేట, నవంబర్ 25, మేజర్‌న్యూస్

పవిత్ర కార్తీక మాసం నాలుగవ సోమవారం పురస్కరించుకొని నరసన్నపేట పట్టణంలోని భవానిపురం భవాని యువజన సంఘం ఆధ్వర్యంలో భ్రమరాంబిక సహిత మల్లికార్జున స్వామి తెప్పోత్సవాన్ని గోరువాని చెరువులో అంగరంగ వైభవముగా నిర్వహించారు. ఈ తెప్పోత్సవంలో భ్రమరాంబికా సహిత మల్లికార్జున స్వామికి శేష వాహనంపై తెప్పోత్సవాన్ని నిర్వహించారు.